అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 264 | 05-11-2025 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00


## తెలంగాణ సీఎంను కలిసిన అమెజాన్


# వెబ్ సర్వీసెస్ బృందం..

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధి బృందం మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసింది. తెలంగాణలో అమెజాన్ వెబ్ సర్వీస్‌కు సంబంధించి ఆన్ గోయింగ్ డేటా సెంటర్స్ ప్రాజెక్టులు, విస్తరణ తదితర అంశాలపై సీఎంతో బృంద సభ్యులు చర్చలు జరిపారు పెట్టుబడుల విషయంలో ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని అమెజాన్ బృందానికి సీఎం రేవంత్ హామీ ఇచ్చారు.**

సీఎంను కలిసిన వారిలో అమెజాన్ వెబ్ సర్వీసెస్ డేటా సెంటర్ గ్లోబల్ హెడ్ కెర్రీ పర్సన్, ఇన్ఫ్రా పబ్లిక్ పాలసీ డైరెక్టర్ విక్రమ్ శ్రీధరన్, అనురాగ్ కిల్నాని తదితరులు ఉన్నారు. అంతకు ముందు సీఎంను జర్మనీ కాన్సుల్ జనరల్ మైకేల్ హాస్పర్ బృందం కలిసింది. డ్యుయిష్ బోర్స్ కంపెనీ విస్తరణలో భాగంగా తమ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ను ఈ రోజు నగరంలో ప్రారంభిస్తున్నట్లు ముఖ్యమంత్రికి జర్మనీ బృందం వివరించింది. జీసీ సీ ఏర్పాటుకు హైదరాబాద్‌ను ఎంచుకున్నందుకు జర్మనీ బృందానికి సీఎం ధన్య వాదాలు తెలిపారు. హైదరాబాద్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని, ఇందుకు ప్రజాప్రభుత్వం పూర్తి మద్దతుగా నిలిచి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు.





## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై విచారణ

మరోమారు షెడ్యూల్ ప్రకటించిన స్పీకర్

ఈ నెల 6నుంచి వరుసగా విచారణలకు సిద్ధం

వార్త 2లో




## చేవెళ్ల బస్సు ప్రమాద ఘటన

సుమోటోగా కేసు నమోదు చేసిన మానవ హక్కుల సంఘం

వార్త 2లో

## తెలంగాణలో క్రీడా ప్రోత్సాహక

# విధానాలు

### బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభించిన మంత్రి వాకిటి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి




తెలంగాణ ప్రభుత్వ క్రీడా ప్రోత్సాహక విధానాల వల్లనే పలు జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు హైదరాబాద్ వేదికగా మారుతోందని రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన 'తెలంగాణ ఇండియా ఇంటర్నేషనల్ చాలెంజ్ 2025' బ్యాడ్మింటన్ పోటీలను మంత్రి శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం క్రీడల ప్రోత్సాహక విధానాన్ని అమలు చేస్తోంది. దాని ఫలితంగా హైదరాబాద్ మాత్రమే కాకుండా తెలంగాణలోని పలు జిల్లాల్లో కూడా భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ క్రీడా టోర్నమెంట్లు నిర్వహించే ప్రణాళిక ఉందని తెలిపారు.



2 లో..

## గచ్చిబౌలి కో లివంగ్ హాస్టల్‌లో దాడి

భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకున్న పోలీసులు

## చిన్నారిపై డ్యాన్స్ మాస్టార్

# అసభ్య ప్రవర్తన

### పోలీసులకు ఫిర్యాదుతో పోక్సో చట్టం కింద కేసు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

:నగరంలోని బోయిన్‌పల్లి పీఎస్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. ఓల్డ్ బోయిన్‌పల్లిలో సుబ్బు డాన్స్ స్టూడియో నిర్వాహకుడు జ్ఞానేశ్వర్ నాలుగేళ్ల చిన్నారితో అసభ్యంగా ప్రవర్తించాడు. గత రెండు నెలలుగా తన వద్ద డ్యాన్స్ నేర్చుకునేందుకు వస్తున్న బాలిక పట్ల స్టూడియోలో ఎవరూ లేని సమయంలో అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ నేపథ్యంలో కొన్నాళ్లుగా డ్యాన్స్ స్కూల్‌కు వెళ్లనని మారాం చేస్తుండటంతో.. చిన్నారిని తల్లిదండ్రులు ప్రశ్నించగా అసలు విషయం బయటకువచ్చింది. జ్ఞానేశ్వర్.. స్టూడియోలో చిన్నారిపై లైంగిక వేధింపులకు గురి చేయడంతో పాటు అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు తల్లిదండ్రులకు చెప్పడంతో వెంటనే బోయిన్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి.. నిందితుడిని అరెస్టు చేసినట్లు ఉత్తర మండల డీసీపీ రష్మీ పెరుమాళ్ తెలిపారు. జ్ఞానేశ్వర్‌ను రిమాండ్‌కు తరలించడంతోపాటు స్టూడియోను సీజ్ చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. పాఠశాలలోనే చిన్నారుల కు మంచి, చెడు స్పర్శలపై అవగాహన కల్పించాలన్నారు. ఇలాంటి డ్యాన్స్ స్టూడియోలకు పంపే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు.



## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఓటమి ఖాయం

2 లో..

రెండేళ్లలో కాంగ్రెస్ పాలనలో తెలంగాణ విధ్వంసం

రేవంత్ నోటి దురుసుతో కెసిఆర్‌పై అభాండాలు

మండిపడ్డ మాజీమంత్రి నిరంజన్ రెడ్డి

2 లో..



ఫీజు రియంబర్స్‌మెంట్‌పై

## ప్రభుత్వం కీలక నిర్ణయం

సంస్కరణలపై అధ్యయానికి కమిటీ ఏర్పాటు

కమిటీలో ప్రొఫెసర్లు కంచ ఐలయ్య, కోదండరాంలకు చోటు

## వ్యవసాయం మనజీవన

# విధానంలో భాగం

- 54 శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవనం
- దేశ జీడీపీలో 18 శాతం భాగస్వామ్యం కలిగి ఉంది
- 149 మిలియన్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో ప్రపంచంలోనే తొలిస్థానం
- అగ్రి బిజినెస్ అవార్డుల ప్రదానంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

2 లో..



దేశంలో ఎన్ని మార్పులు వచ్చినా.. వ్యవసాయం ఇప్పటికీ మన జీవన విధానంలో భాగమేనని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. దేశంలోని 54 శాతం జనాభా ఇప్పటికీ వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని చెప్పుకొచ్చారు. వ్యవసాయ రంగం దేశ జీడీపీలో 18 శాతం భాగస్వామ్యం కలిగి ఉందని వివరించారు. అగ్రి బిజినెస్ అవార్డులు ఇవ్వడం ద్వారా భారతదేశ వ్యవసాయరంగానికి ఎనలేని సేవలు అందిస్తున్న రైతులకు, ఇన్నొవేటర్స్, అగ్రిప్రెన్యూర్స్‌ని గౌరవించు కోవడమేనని పేర్కొన్నారు.

2 లో..



## చేవెళ్ల రోడ్డు ప్రమాదస్థలిని సందర్శించిన డిజిపి

టిప్పర్ వేగంతోనే బస్సుకు ప్రమాదం

టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాద కారణం

దర్యాప్తులో పూర్తి వివరాలు తెలుస్తాయని వెల్లడి

# పార్టీ మారిన ఎమ్మెల్యేలపై విచారణ

## మరోమారు షెడ్యూల్ ప్రకటించిన స్పీకర్

## ఈ నెల 6నుంచి వరుసగా విచారణలకు సిద్ధం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారిన పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణలో మరో అడుగు పడింది. ఎల్లుండి నుండి ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణ జరుగనుంది. ఈనెల 6 నుంచి ఈ కేసును స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారించనున్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై విచారణకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ షెడ్యూల్ ఇచ్చారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ గుర్తుపై గెలిచిన పదిమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసింది. దీంతో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ బీఆర్ఎస్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీంతో మూడు నెలల్లోగా విచారించి నిర్ణయం వెల్లడించాలని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం జూలై 31న తీర్పునిచ్చింది. ఈ నేపథ్యంలో నలుగురు ఎమ్మెల్యే విచారణను పూర్తిచేసిన స్పీకర్.. తాజాగా ఈ నెల 6 నుంచి మరో నలుగురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, అరికెపూడి గాంధీ, తెల్లం వెంకట్రావు, డాక్టర్ సంజయ్ అనర్హతపై విచారణ చేపట్టనున్నారు. నవంబర్ 6న తెల్లం వెంకట్రావ్, సంజయ్ పిటిషన్లను విచారిస్తారు. ఈ నెల 7న పోచారం శ్రీనివాస్ రెడ్డి, అరికెపూడి గాంధీని విచారించనున్నారు. 12న తెల్లం వెంకట్రావ్, సంజయ్ పిటిషన్లపై రెండోసారి విచారణ కొనసాగనుంది.. 13న పోచారం, ఆరికెపూడి గాంధీల పిటిషన్లపై మరోసారి విచారణ నిర్వహిస్తారు. కాగా.. సుప్రీంకోర్టు ఇచ్చిన గడువు గత నెల 31న ముగిసిన విషయం తెలిసిందే. దీంతో నాలుగు రోజుల క్రితం ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై విచారణకు మరో రెండు నెలల గడువు ఇవ్వాలని శాసనసభ స్పీకర్ కార్యాలయం సుప్రీంకోర్టును కోరింది. నలుగురు ఎమ్మెల్యేల విచారణ మాత్రమే పూర్తయిందని.. అంతర్జాతీయ సదస్సులు ఉండటంతో గడువు సరిపోలేదని దేశ అత్యున్నత న్యాయస్థానానికి తెలిపింది. 6వ తేదీన భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ లను విచారించనున్నారు. 13న కామారెడ్డి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కేసు విచారించనున్నారు. ఇప్పటికే నలుగురు ఎమ్మెల్యేలను స్పీకర్ విచారించిన విషయం తెలిసిందే.అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ నేతలు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. స్పీకర్ నుంచి సరైన స్పందన రాకపోవడంతో హైకోర్టును ఆశ్రయించారు. అత్యున్నత న్యాయస్థానం నుంచి బీఆర్ఎస్‌కు సానుకూల తీర్పు రాకపోవడంతో సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఈ మేరకు విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం.. ఈ వ్యవహారంపై మూడు నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని జూలై 31న ఆదేశాలు జారీ చేసింది. కాగా, ఆ గడువు అక్టోబర్ 31తో ముగిసింది. దీంతో పార్టీ మారిన ఎమ్మెల్యేలను స్పీకర్ విచారించనున్నారు.

# చేవెళ్ల బస్సు ప్రమాద ఘటన

## సుమోటోగా కేసు నమోదు చేసిన మానవహక్కుల సంఘం

హైదరాబాద్,", అక్షరకలం ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో జరిగిన బస్సు ప్రమాద ఘటన ఎన్నో కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. తమ వారిని కోల్పోయి కుటుంబసభ్యులు గుండెలవిసేలా రోదించారు. చేవెళ్ల బస్సు ప్రమాద ఘటనను రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సుమోటోగా కేసు నమోదు చేసింది. మీడియా ఛానల్స్, పలు పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా కమిషన్ చర్యలు తీసుకుంది. ఈ సంఘటనపై డిసెంబర్ 15లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని రోడ్లు రవాణా, భవనాల శాఖ, హోంశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీలకు కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఆర్టీసీ ఎండీ, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ రీజినల్ ఆఫీసర్ కు కూడా నివేదిక సమర్పించాలని హెచ్ఆర్సీ ఆదేశించింది. మరోవైపు చేవెళ్ల బస్సు ప్రమాదంపై పోలీసుల విచారణ కొనసాగుతోంది. ప్రమాదం జరిగిన స్థలాన్ని డీజీపీ శశిధర్ రెడ్డి, సీపీ అవినాష్ మహంతి, ఇతర పోలీస్ ఉన్నతాధికారులు పరిశీలించారు. ꠰కాగా... నిన్న(సోమవారం) తెల్లవారుజామున తాండూరు నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన ఆర్టీసీ బస్సు చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదానికి గురైంది. బస్సును కంకర లోడ్‌తో వెళ్తున్న లారీ బలంగా ఢీకొట్టింది. దీంతో లారీలో ఉన్న కంకర మొత్తం బస్సులో కుప్పగా పడిపోయింది. ఈ ప్రమాదంలో 19 మంది అక్కడికక్కడే మృతి చెందారు. మరో 34 మంది గాయపడటంతో వారిని స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. టిప్పర్ అతివేగం కారణంగానే ప్రమాదం జరిగిందని పోలీసులు నిర్ధారించారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఓటమి ఖాయం

## రెండేళ్లలో కాంగ్రెస్ పానలో తెలంగాణ విధ్వంసం

## రేవంత్ నోటి దురుసుతో కెసిఆర్‌పై అభాండాలు

## మండిపడ్డ మాజీమంత్రి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమి ఖాయమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత నిరంజన్ రెడ్డి జోస్యం చెప్పారు. సమైక్య పాలనలో తెలంగాణ రెండు తరాలు నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వంపై రెండేళ్లకే ఆశలన్నీ పటాపంచలయ్యా యన్నారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి.. నీటి విలువ, నోటి విలువ తెలియదన్నారు. ఆయనకు జూబ్లీహిల్స్ ఓటమి భయం పట్టుకుందని విమర్శించారు. జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నికల కోసం ప్రచారం చేస్తోన్నది సీఎం రేవంత్ రెడ్డి మాత్రమేనని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌పై ఇష్టమొచ్చినట్లు మాట్లాడటమే సీఎం రేవంత్ రెడ్డికి తెలుసునని మండిపడ్డారు. తమ పార్టీ అధినేత కేసీఆర్‌పై కోపంతో మొత్తం వ్యవస్థను నాశనం చేస్తున్నా రంటూ రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నీళ్ల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి నల్గొండ తప్ప ఏమీ తెలియదని ఎద్దేవా చేశారు. పాలమూరు అల్లుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఆ జిల్లాలోని ప్రాజెక్టును పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. 2014 ముందు వరకు ఎస్ఎల్బీసీని కాంగ్రెస్, టీడీపీలు ఎందుకు పూర్తి చేయ లేదని ఆ యా పార్టీల నేతలను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. ఎస్ఎల్బీసీ విషయంలో అవాస్తవాలు చెప్తుందంటూ కాంగ్రెస్ సర్కార్‌పై మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మరణంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ ఉప ఎన్నిక నవంబర్ 11వ తేదీన జరగనుంది. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య ప్రధాన పోరు జరగనుంది. ఈ మూడు పార్టీలు తమ తమ అభ్యర్థులను బరిలోకి దింపాయి. ఈ ఎన్నికల్లో ప్రచార జోరు ఉపందుకొంది. ఆ పార్టీల అగ్రనేతలు సైతం రంగంలోకి దిగి.. తమ అభ్యర్థిని గెలిపించాలంటూ ఓటర్లకు సూచిస్తున్నారు. ఈ సందర్భంగా కీలక హామీలు గుప్పిస్తున్నారు. ఈ ఉప ఎన్నిక ఫలితం నవంబర్ 14వ తేదీన వెలువడనుంది.

# గచ్చిబౌలి కో లివంగ్ హాస్టల్‌లో దాడి

## నైజీరియన్ల నుంచి తేజ కృష్ణ డ్రగ్స్ కొనుగోలు

## భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకున్న పోలీసులు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

నగరంలోని గచ్చిబౌలి టీఎన్జీవో కాలనీలో ఎస్ఎం లగ్జరి గెస్ట్ రూమ్, కో లివింగ్ గెస్ట్ రూమ్‌లో జరుగుతున్న డ్రగ్స్ పార్టీని ఎస్వోటీ పోలీసులు భగ్నం చేశారు. భారీగా డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీనిపై మాదాపూర్ అదనపు డీసీపీ ఉదయ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. బెంగళూరులో ఉంటున్న ఇద్దరు నైజీరియన్ల నుంచి తేజ కృష్ణ డ్రగ్స్ కొనుగోలు చేశారని వెల్లడించారు. ప్రస్తుతం ఇద్దరు నైజీరియన్లు పరారీలో ఉన్నారని... వారిని త్వరలో అదుపులోకి తీసుకుంటామని తెలిపారు. బెంగళూరు నుంచి డ్రగ్స్ తీసుకు వచ్చి తేజ లోకల్‌గా ఉన్న యువత, స్టూడెంట్‌లకు అమ్ముతారన్నారు. ఇప్పటివరకు అన్ని లావాదేవీలు కలెక్ట్ చేశామని.. నిందితులు రిమాండ్ చేసినట్లు చెప్పారు. పట్టుబడ్డ తేజ కృష్ణ ఆర్కిటెక్ట్ అని.. కడపకు చెందిన వ్యక్తిగా తెలిపారు. మొత్తం ఈ కేసులో 19 మంది ఉన్నారు..వారి 9 మంది ఫెడ్లర్లు ఉన్నారన్నారు. పరారీలో ఉన్నవారిలో నలుగురు ఫెడ్లర్లు ఉన్నారని చెప్పారు. తేజ కృష్ణపై గతంలో మూడు ఎన్డీపీఎస్ కేసులు ఉన్నాయని డీసీపీ ఉదయ్ రెడ్డి వెల్లడించారు. మాదాపూర్ ఎస్ఓటీ గచ్చిబౌలి పోలీసులు ఎస్ఎం కో లివింగ్ హాస్టల్లో రైడ్ నిర్వహించారని తెలిపారు. కో లివింగ్ హాస్టల్‌లో తేజ కృష్ణ, లోకేష్ రెడ్డి వద్ద డ్రగ్స్ లభించాయని చెప్పారు. వారు ఇచ్చిన సమాచారం మేరకు మరో నలుగురు.. హోటల్ నైట్ ఐలో దొరికారన్నారు. వారిని అదుపులోకి తీసుకున్నామని.. వారి వద్ద కూడా డ్రగ్స్ లభించినట్లు తెలిపారు. మొత్తం ఈ కేసులో 13 మందిని అరెస్ట్ చేశామని.. మరో ఆరుగురు పరారీలో ఉన్నట్లు చెప్పారు. అరెస్ట్ అయిన వారిలో ఆరుగురు ఫెడ్లర్లు, ఐదు మంది కన్స్యూమర్లు ఉన్నారన్నారు.

# వ్యవసాయం మనజీవన విధానంలో భాగం

## 54 శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవనం

## దేశ జీడీపీలో 18 శాతం భాగస్వామ్యం కలిగి ఉంది

## 149 మిలియన్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో ప్రపంచంలోనే తొలిస్థానం

## అగ్రి బిజినెస్ అవార్డుల ప్రదానంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

దేశంలో ఎన్ని మార్పులు వచ్చినా.. వ్యవసాయం ఇప్పటికీ మన జీవన విధానంలో భాగమేనని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. దేశంలోని 54 శాతం జనాభా ఇప్పటికీ వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని చెప్పుకొచ్చారు. వ్యవసాయ రంగం దేశ జీడీపీలో 18 శాతం భాగస్వామ్యం కలిగి ఉందని వివరించారు. అగ్రి బిజినెస్ అవార్డులు ఇవ్వడం ద్వారా భారతదేశ వ్యవసాయరంగానికి ఎనలేని సేవలు అందిస్తున్న రైతులకు, ఇన్నోవేటర్స్, అగ్రిప్రెన్యూర్స్‌ని గౌరవించు కోవడమేనని పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ పార్క్ హయత్ హోటల్‌లో అగ్రి బిజినెస్ అవార్డుల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. రైతులు సుభిక్షంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ బలంగా నమ్ముతారని నొక్కిచెప్పారు. అందుకే అనేక పథకాలు రైతులకు మేలు చేసేలా రూపొందించారని తెలిపారు. ఈ ఏడాది చైనాను దాటేసి 149 మిలియన్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో భారతదేశం ప్రపంచంలోనే తొలిస్థానంలో నిలిచిందని ఉద్ఘాటించారు. 2014 నుంచి 2015 మధ్యలో పాల ఉత్పత్తి 63 శాతం పెరిగిందని చెప్పు కొచ్చారు. ఇప్పటికీ ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ పాలు ఉత్పత్తి చేసే దేశంగా మనం నిలిచామని పేర్కొన్నారు. ఆత్మ నిర్భర భారత్ దిశగా దూసుకెళ్లేందుకు వ్యవసాయ రంగం కీలక పాత్ర పోషిస్తోందని ఉద్ఘాటించారు. పప్పు ధాన్యాల ఉత్పత్తిలో ప్రపంచలోనే తొలిస్థానంలో నిలిచామని వివరించారు. దేశంలో 26 మిలియన్ టన్నుల పప్పు ధాన్యాల ఉత్పత్తి జరుగుతోందని వెల్లడించారు. తీసుకున్నామని తెలిపారు. వేరే దేశాలకు కూడా భారతదేశం నుంచి ఎగుమతి చేశామని వివరించారు.

# ఫీజు రియంబర్స్‌మెంట్‌పై ప్రభుత్వం కీలక నిర్ణయం

## సంస్కరణలపై అధ్యయానికి కమిటీ ఏర్పాటు

## కమిటీలో ప్రొఫెసర్లు కంచ ఐలయ్య, కోదండరాంలకు చోటు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

: రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానంలో మార్పులకు ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో చాలా అవతకవకలతో పాటు, అక్రమాలు చోటుచేసుకుంటున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఫీజుల చెల్లింపుల్లో తీవ్ర జాప్యం చోటు చేసుకొంటున్న నేపథ్యంలో కాలేజీ యాజమాన్యాలు ఆందోళనకు దిగాయి. కాలేజీల బంద్ కొనసాగి స్తున్నాయి. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి సంస్కరణలపై కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం మంగళవారం ప్రకటించింది. అందుకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసింది. స్పెషల్ చీఫ్ సెక్రటరీతో పాటు 15 మందితో ఈ కమిటీని నియమించింది. ఇక కాలేజీల నుంచి ఈ కమిటీలో ముగ్గురికి చోటు కల్పిస్తున్నట్లు జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. అలాగే ఈ కమిటీలో ప్రొఫెసర్లు కంచ ఐలయ్య, కోదండరాంలకు చోటు కల్పించినట్లు స్పష్టం చేసింది. ఈ కమిటీ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ పాలసీపై ప్రభుత్వానికి సూచనలు ఇవ్వనుంది. అలాగే ప్రత్యేక ట్రస్ట్ ద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్ సాధ్యాసాధ్యాలను ఈ కమిటీ పరిశీలిస్తుంది. మూడు నెలల్లో ఈ కమిటీ నివేదిక అందజేయాలని ప్రభుత్వం జారీ చేసిన జీవోలో స్పష్టంగా సూచించింది. అలాగే విద్యా సంస్థలు స్పష్టం చేసిన సూచనలపై సైతం అధ్యయనం చేయాలని ఈ సందర్భంగా కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యం, ప్రభుత్వానికి మధ్య దూరం బాగా పెరుగుతోంది. సమయానికి ప్రభుత్వం ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో.. కాలేజీ యాజమాన్యం తమ కళాశాలల బంద్‌కు పిలుపునిస్తుంది. ఆ క్రమంలో కాలేజీ యాజమాన్యంతో ప్రభుత్వం చర్చలు జరుపుతోంది. దీంతో వాయిదాల రూపంలో నగదు చెల్లిస్తామంటూ కాలేజీల యాజమాన్యానికి ప్రభుత్వం తెలుపుతోంది. అందుకు ఆ కాలేజీల యాజమాన్యం సానుకూలంగా స్పందించకుండా ఆందోళనలకు దిగింది.

# చేవెళ్ల రోడ్డు ప్రమాదస్థలిని సందర్శించిన డిజిపి

## టిప్పర్ వేగంతోనే బస్సుకు ప్రమాదం

## టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాద కారణం

## దర్యాప్తులో పూర్తి వివరాలు తెలుస్తాయని వెల్లడి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జా గూడ వద్ద జరిగిన బస్సు ప్రమాదంపై పోలీసుల దర్యాప్తులో అన్ని విషయాలు వెల్లడవుతాయని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ బస్సు ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం డీజీపీ శివధర్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. టిప్పర్ అతివేగంగా వచ్చి ఆర్టీసీ బస్సును ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు. ప్రమాదం జరిగిన తీరు చూస్తే టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు. ఇక రోడ్డు ప్రమాదానికి గురైన టిప్పర్ కండిషన్‌ను మెకానిక్ ద్వారా పరిశీలిస్తున్నా మన్నారు. దాదాపు 40 మీటర్లు టిప్పర్ లాక్కెళ్లడంతో ఈ ప్రమాద తీవ్రత పెరిగిందని వివరించారు. ఈ ప్రమాద సమయంలో ఆర్టీసీ బస్సులో రైట్ సైడ్ కూర్చున్న వారు చాలా మంది తమ ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. అయితే రోడ్డు మలుపు ఉంది కానీ.. అది యాక్సిడెంట్ అయ్యేంత తీవ్రంగా లేదన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన టిప్పర్ లారీ ఓనర్ లక్ష్మణ్ నాయక్ ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలను ప్రభుత్వ పరంగా చూడకూడదని.. ఇది అందరి బాధ్యతగా చూడాల్సి ఉందని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. రోడ్డు ప్రమాదాలు పెద్ద సమస్యగా మారిందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. చాలా మంది ప్రయాణికులు రోడ్డు ప్రమాదాల కారణంగానే మరణిస్తున్నారని గుర్తు చేశారు. రోడ్డు మీద డ్రైవ్ చేసే వారు డిఫెన్స్ కండిషన్‌ను అంచనా వేసుకొని డ్రైవ్ చేయాల్సి ఉందన్నారు. రోడ్డు ప్రమాదాలపై వచ్చే నెల నుంచి అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రకటించారు. ఈ ప్రమాదాన్ని చేవెళ్ల ఏసీపీ విచారణ అధికారగా దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. ఈ ప్రమాదానికి సంబంధించిన అన్ని వివరాలు త్వరలో వెల్లడిస్తామని డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడించారు.

# మొంథా తుఫాన్ తో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

## ఈనెల 17 నుంచి జిల్లాలో సాగె బహిరంగ సభ

## ప్రచార జాతను జయప్రదం చేయాలి

## బీసీ బిల్లును 9వ షెడ్యూల్ లో చేర్చే వరకు పోరాటం

## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

మొంథా తుఫాన్ ప్రభావంతో పత్తి, వరి పంటలు తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. సిపిఐ జిల్లా కార్యాలయం మగ్దూమ్ భవన్ లో మంగళవారం జరిగిన నల్లగొండ నియోజకవర్గ మండల కార్యవర్గ సభ్యుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.




తడిసినటువంటి వరి ధాన్యం,పత్తిని ఎలాంటి షరతులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతోనే యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయాలని అధికారులను కోరారు. రైతన్నలు వ్యవసాయ సాగు కోసం వడ్డీలకు అప్పులు తెచ్చి ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు చేతికొచ్చే సమయంలో తుఫాన్ తో పూర్తిగా నీటిలో మునిగిపోయి తీవ్ర నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. వేంటనే వ్యవసాయ అధికారులు దెబ్బతిన్న పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వారికి ఎకరానికి రూ.40వేలు పత్తికి ఎకరానికి రూ. 60చొప్పున పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. డిసెంబర్ 26న ఖమ్మం పట్టణంలో నిర్వహించే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)శాతాబ్ది ఉత్సవ ముగింపు బహిరంగ సభకు వేలాదిగా తరలాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈనెల 17న బహిరంగ సభ ప్రచార జాత నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలో చేరుకొని జిల్లాలో దేవరకొండ మునుగోడు నకిరేకల్ నల్లగొండ మిర్యాలగూడ నియోజకవర్గాల మీదుగా సాగుతుందని ఈ జాతాను జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రక్రియను ముందుకు తీసుకుపోయే క్రమంలో బిజెపి గవర్నర్ కనుసన్నాల్లో బిల్లును అడ్డుకుంటుందని విమర్శించారు. కేంద్రంలో బీసీ బిల్లును 9వ షెడ్యూల్ లో చేర్చే వరకు సిపిఐ పోరాడుతుందని అన్నారు. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొలుగూరి నరసింహ అధ్యక్షత వహించగా జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి నల్లగొండ పట్టణ కార్యదర్శి కె ఎస్ రెడ్డి, కనగల్ మండల కార్యదర్శి గంట సత్యనారాయణ, దొటి పందరి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి రామ్ కోటి, నాయకులు జిల్లా యాదగిరి, జోగు సురేందర్, కట్ట వెంకన్న కట్ట యాదయ్య పట్టణ సహాయ కార్యదర్శి లెనిన్, తదితరులు పాల్గొన్నారు.

# బెంగాల్లో సర్‌కు వ్యతిరేకంగా మమత గళం

## కోల్‌కతా వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహణ

## ఎన్నికల సంఘం తీరుపై ఆగ్రహం

కోల్‌కతా,

బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వంపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మంగళవారంనాడు విరుచుకుపడ్డారు. ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ బెంగాలీ మాట్లాడే పౌరులను లక్ష్యంగా చేసుకుని చేపట్టిన 'నిశ్శబ్ద రిగ్గింగ్' అని ఆరోపించారు. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా మంగళవారనాడు కోల్‌కతా వీధుల్లో భారీ ర్యాలీని మమత ముందుండి నడిపించారు. ఆమె మేనల్లుడు, టీఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్లమెంటు సభ్యుడు అభిషేక్ బెనర్జీ కూడా ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఎలక్షన్ కమిషన్ టైమ్‌లైన్ పెట్టుకుని మరీ ఇంత హడావిడిగా ఎస్ఐఆర్ నిర్వహించడాన్ని మమతా బెనర్జీ తప్పుపట్టారు. బెంగాల్‌లో 2022లో ఓటర్ రివిజన్ జరిగిందని, అందుకు రెండేళ్లు పట్టిందని అన్నారు. ఇప్పుడు ఎస్ఐఆర్ పక్రియ నెలరోజుల్లోనే పూర్తిచేయాలనుకుంటున్నారని అన్నారు. ఈసీ పారదర్శకత్వను ప్రశ్నిస్తూ... బిహార్ ఎస్ఐఆర్‌లో ఎంతమంది రోహింగ్యాలు, బంగ్లాదేశీయులను గుర్తించారో చెప్పాలన్నారు. పశ్చిమబెంగాల్ ఎన్నికల జాబితా నుంచి అర్హులైన ఒక్క ఓటరును తొలగించినా బీజేపీ ప్రభుత్వ పతనాన్ని తమ పార్టీ చూస్తుందని మమత హెచ్చరించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఎన్నికల కమిషన్‌తో కేంద్రం కుమ్మక్కై ఎస్ఐఆర్ పక్రియను ఒక ఉపకరణంగా వాడుకుంటోందని విమర్శించారు. హిందీ, పంజాబీ మాట్లాడే వాళ్లు ఎలా పాకిస్థానీయులు కాదో బంగ్లా మాట్లాడే వాళ్లు బంగ్లాదేశీయులు కాదని మమత అన్నారు. ఎస్ఐఆర్ పేరుతో ఓటర్లను బీజేపీ భయపెట్టే ప్రయత్నం చేస్తోందని, ఈ భయాలతోనే ఇప్పటికే ఏడుగురు ప్రాణాలు తీసుకున్నారని టీఎంసీ ఎంపీ అభిషేక్ బెనర్జీ అన్నారు. లీగల్ ఓటర్లను ఎన్నికల జాబితా నుంచి తొలగిస్తే ఢిల్లీలో మెగా నిరసనకు మద్దతుదారులంతా సిద్ధంతా ఉండాలని కోరారు. కాగా, టీఎంసీ నిరసనలపై బీజేపీ మండిపడింది. రాజ్యాంగానికి వ్యతిరేకంగా చేపట్టిన ర్యాలీ ఇదని ఆక్షేపణ తెలిపింది. అక్రమ వలసదారులను తమ ఓటు బ్యాంకుగా చేసుకున్న మమతా బెనర్జీ ఇప్పుడు వారికి రక్షణ కల్పిస్తున్నారని బీజేపీ ప్రతినిధి అమిత్ మాలవీయ ఆరోపించారు.

# ట్రంప్ సుంకాలపై న్యాయవిచారణ

## సుప్రీంలో సవాల్ చేసిన వ్యాపారులు

## నేడు విచారణ జరుగున్నట్లు వార్తలు

వాషింగ్టన్,

అమెరికా చరిత్రలోనే అత్యంత కీలకమైన న్యాయవిచారణకు అగ్రరాజ్య సుప్రీంకోర్టు సిద్ధమవుతోంది. టారిఫ్‌ల పేరుతో ప్రపంచ దేశాలపై వాణిజ్య యుద్ధం సాగిస్తోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారాలను నిర్ణయించే అంశంపై న్యాయస్థానం అమెరికా కాలమానం ప్రకారం బుధవారం విచారణ జరపనుంది. తాజాగా ట్రంప్ టారిఫ్‌లను వ్యతిరేకిస్తూ పిటిషన్లు దాఖలు చేసిన చిన్న వ్యాపారులు, డెమోక్రాట్ పాలిత రాష్ట్రాల కూటమి తరపున సుప్రీంకోర్టులో వాదనలు వినిపించేందుకు సిద్ధమవుతున్నారు. రెండోసారి అధికారంలోకి రాగానే ట్రంప్ మిత్ర, శత్రు భేదం లేకుండా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలపై సుంకాలతో విరుచుకుపడిన విషయం తెలిసిందే. అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికార చట్టాన్ని ఉపయోగించి ట్రంప్ ఈ సుంకాలు విధించారని అమెరికా సర్కారు తెలిపింది. అయితే, ఈ చట్టాన్ని వినియోగించే క్రమంలో అధ్యక్షుడు ఫెడరల్ చట్టాలను ఉల్లంఘించారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో ట్రంప్ నిర్ణయాన్ని కొన్ని న్యాయస్థానాలు అడ్డుకున్నాయి. ఈ క్రమంలోనే అమెరికా ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై బుధవారం విచారణ జరగనుంది. ఈ కేసులో ట్రంప్‌నకు వ్యతిరేకంగా భారత సంతతి అటార్నీ నీల్ కత్యాల్ వాదనలు



వినిపించనున్నారు. దీంతో ఆయన పేరు ప్రస్తుతం అంతర్జాతీయ మీడియాలో మార్మోగుతోంది. 54 ఏళ్ల నీల్ కత్యాల్ షికాగోలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు భారత్ నుంచి వచ్చిన వలసదారులు. యేల్ లా స్కూల్ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన నీల్.. మాజీ అధ్యక్షుడు ఒబామా హయాంలో యూఎస్ సొలిసిటర్ జనరల్‌గా వ్యవహరించారు. ఇప్పటివరకు అమెరికా సుప్రీంకోర్టులో 50కి పైగా కేసులను వాదించారు. గతంలో పలుమార్లు ట్రంప్ విధానాలకు వ్యతిరేకంగా నీల్ న్యాయస్థానాల్లో వాదించిన సందర్భాలున్నాయి. 2017లో ట్రంప్ తొలిసారి అధికారంలో కొన్ని దేశాలపై విధించిన ప్రయాణ ఆంక్షలకు వ్యతిరేకంగా నమోదైన కేసులను నీల్ వాదించారు. 'ఇంపీచ్: ది కేస్ అగైనెస్ట్ డొనాల్డ్ ట్రంప్' అనే పుస్తకాన్ని కూడా రచించారు. ఈ కేసు విచారణకు ట్రంప్ ప్రత్యక్షంగా హాజరుకావాలని తొలుత భావించారు. అయితే, కొన్ని కారణాల వల్ల ఆ ఆలోచనను విరమించుకున్నారు. ప్రభుత్వం తరఫున ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ హాజరుకానున్నారు. ఈ కేసు విచారణపై ట్రంప్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. ఇందులో మేం గెలిస్తే.. ప్రపంచంలోనే అత్యంత సంపన్న, సురక్షితమైన దేశంగా అమెరికా నిలుస్తుంది. ఒకవేళ ఓడిపోతే పేద దేశంగా మారుతుంది. అలా జరగొద్దని భగవంతున్ని కోరుకుంటున్నా అని రాసుకొచ్చారు.

# అమెరికా బాటలో కెనడా

## భారీగా విద్యార్థి వీసాలు తిరస్కరణ

టోరంటో,

: అమెరికా దారిలోనే కెనడా నిర్ణయాలు కూడా ఉంటున్నాయి. కెనడాలో భారతీయ విద్యార్థి వీసాలు భారీగా తిరస్కరణకు గురయ్యాయి. ఉన్నతవిద్య చదివేందుకు దరఖాస్తు చేసుకున్న ప్రతి నలుగురిలో ముగ్గురు విద్యార్థి వీసాలను కెనడా అధికారులు తిరస్కరించారు. దీంతో భారతీయ విద్యార్థుల విషయంలో తీవ్రంగా వ్యవహరిస్తున్నట్లు అర్థం అవుతోంది. కెనడా ఇమిగ్రేషన్ డిపార్ట్‌మెంట్ గణాంకాల ప్రకారం.. 2025 ఆగస్టులో భారతీయ విద్యార్థులు చేసుకున్న దరఖాస్తుల్లో 74 శాతం తిరస్కరణకు గురయ్యాయి. 2023లో ఆ మొత్తం 32 శాతంగా ఉంది. ఇదే సమయంలో చైనా విద్యార్థి వీసాల తిరస్కరణ రేటు 24 శాతంగా ఉండగా.. మిగతా దేశాల సగటు రేటు 40 శాతం మాత్రమే ఉండటం గమనార్హం. అంతర్జాతీయ విద్యార్థి వీసా కార్యక్రమాన్ని కఠినతరం చేసేందుకు కెనడా ప్రయత్నాలు కొనసాగిస్తోన్న తరుణంలో ఈ భారీ తిరస్కరణలు పెరిగాయి. మరోవైపు భారత్ నుంచి దరఖాస్తు చేసుకుంటున్న విద్యార్థుల సంఖ్య కూడా తగ్గిపోతోంది. విదేశీ విద్యకు అమెరికా తర్వాతి స్థానంలో ఉన్న కెనడా.. గతేడాది దాదాపు 10లక్షల మంది విదేశీ విద్యార్థులకు అవకాశం కల్పించింది. వీరిలో 41శాతం భారత్ నుంచే ఉండగా.. ఆ తర్వాతి స్థానాల్లో చైనా, వియత్నాం దేశాలు ఉన్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇక భారీ స్థాయిలో విద్యార్థి వీసాల దరఖాస్తులను కెనడా తిరస్కరించడానికి అక్కడి స్థానిక పరిస్థితులే కారణమని ఇమిగ్రేషన్ నిపుణులు అంచనా వేస్తున్నారు. నివాస కొరత, మౌలిక సదుపాయాల కల్పన ఇబ్బందిగా మారడం, స్థానిక ఖర్చులు విద్యార్థులు భరించగలరా? అన్న విషయాలపై ఆందోళనల నేపథ్యంలోనే కెనడా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు చెబుతున్నారు. మరోవైపు అమెరికా, కెనడాలకు ప్రత్యామ్నాయం చూస్తున్న భారతీయ విద్యార్థులు జర్మనీ వైపు మొగ్గు చూపుతున్నట్లు మరో నివేదిక వెల్లడించింది.

# ట్రాకర్ట్రను ఢీకొన్న ట్రావెల్ బస్సు

## రోడ్డుకు అడ్డంగా పడ్డ ట్రాక్టర్..నలుగురికి గాయాలు

నల్లగొండ,

చేవెళ్లలో ఘోర బస్సు ప్రమాద ఘటన మరవక ముందే మరో యాక్సిడెంట్ జరిగింది. నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం బుగ్గబావిగూడెం వద్ద అద్దంకి–నార్కట్‌పల్లి హైవేపై వేగంగా వచ్చిన ప్రైవేట్ ట్రావెల్ బస్సు అదుపుతప్పి ముందువెళ్తున్న ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీ కొట్టింది. దీంతో ట్రాక్టర్ రోడ్డుపై బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న నలుగురు కూలీలు గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను మిర్యాలగూడ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ట్రావెల్స్ బస్సు ఆంధ్రప్రదేశ్ లోని కావలి నుంచి హైదరాబాద్‌కు వెళ్తుండగా ప్రమాదం జరిగిందని తెలిపారు. తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఈ ఘటన జరిగిందన్నారు. ప్రమాద సమయంలో బస్సులో 45 మంది ప్రయాణికులు ఉన్నారని చెప్పారు. ఎవరికీ ప్రాణాపాయం లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# యథావిధిగా జెఎన్‌టియూ ఫార్మసీ పరీక్షలు

హైదరాబాద్,

ఫీజు రియింబర్స్‌మెంట్ నిధుల కోసం ప్రయివేటు కాలేజీల యాజమాన్యాలు చేపట్టిన బంద్ నేపథ్యంలో హైదరాబాద్‌లోని జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీకల్ యూనివర్సిటీ కీలక ప్రకటన చేసింది. మంగళవారం నుంచి ప్రారంభం కావాల్సిన బీ ఫార్మసీ ఫస్టియర్ పరీక్షలు షెడ్యూల్ ప్రకారం జరుగుతాయని వీసీ కే వెంకటేశ్వర్ రావు ప్రకటించారు. ఉదయం ప్రారంభం కావాల్సిన ఎగ్జామ్స్ కొనసాగుతున్నాయని తెలిపారు. తదుపరి ఎగ్జామ్స్ కూడా నిర్వహిస్తామ న్నారు. రూ. 10 వేల కోట్ల ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలు ఉండగా, ప్రస్తుతం రూ 5 వేల కోట్ల బకాయిలు విడుదల చేయాలని ప్రయివేటు కాలేజీల యాజమాన్యాలు డిమాండ్ చేస్తున్నాయి.

### ఓయూ హాస్టల్‌లో కల్తీ ఆహారం

హైదరాబాద్,

ఉస్మానియా యూనివర్సిటీలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కల్తీ ఆహారం పెడుతున్నారని ఓయూ విద్యార్థులు నిరసన చేపట్టారు. దీంతో ఓయూలో పోలీసులు భారీగా మోహరించారు. ఉస్మానియా యూనివర్సిటీలోని గోదావరి హాస్టల్ వద్ద విద్యార్థులు నిరసన దిగారు. ఆహారం బాగాలేదని, నాణ్యత పెంచాలని కాంట్రాక్టర్‌కు విద్యార్థులు సూచించారు. కల్తీ ఆహారం తిని అనారోగ్యానికి గురవుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్‌కు, ఓయూ అధికారులకు వ్యతిరేకంగా విద్యార్థులు ఓయూ ప్రధాన రహదారిపై భోజనంతో కూడి పాత్రలతో నిరసనకు దిగారు. ఆహారం బాగాలేదని చెప్తే.. ఏం చేసుకుంటారో చేసుకోండి అని కాంట్రాక్టర్ నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చారని విద్యార్థులు పేర్కొన్నారు. నాణ్యత లేని కల్తీ ఆహారాన్ని పెడుతున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని, నాణ్యమైన ఆహారాన్ని అందించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

# నైజీరియాలో క్రైస్తవులపై మారణహోమం

## ఇలాగే సాగితే జోక్యం చేసుకోక తప్పదు

## నైజీరియా ప్రభుత్వానికి ట్రంప్ హెచ్చరికలు

వాషింగ్టన్,

నైజీరియాలో దాడులకు అమెరికా సిద్ధపడుతుందనే అనుమానాలు బలపడుతున్నాయి. అక్కడి వనరులపై ట్రంప్ కన్నుపడిందన్న ప్రచారం సాగుతోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సోషల్ మీడియా ట్రూత్‌లో నైజీరియా ప్రభుత్వం క్రైస్తవులను చంపడానికి అనుమతిస్తూనే ఉంది. అక్కడి ఇస్లామిక్ మిలిటెంట్ గ్రూపులు క్రిస్టియన్లపై దాడులు చేస్తున్నాయి. అమెరికా వెంటనే అన్ని సహాయాలను నిలిపేస్తుంది. ఇప్పుడు అమెరికా సైన్యం ఆ దేశంలోకి వెళ్లి ఇస్లామిక్ ఉగ్రవాదులను పూర్తిగా తుడిచిపెట్టే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీంతో నైజీరియా ఉలిక్కిపడింది.



ఆఫ్రికా ఖండంలో 230 మిలియన్ల అత్యంత జనాభా కలిగిన దేశం నైజీరియా. ఈ జనాబాలో ముస్లింలు, క్రైస్తవులు దాదాపుగా సమానంగా ఉన్నారు. సాయుధ గ్రూపుల ఘర్షణలో అనేక మంది ముస్లిములు అధిక సంఖ్యలో మృతి చెందారు. బొకోహారం వంటి ఉగ్రవాద ముఠాల వల్ల అన్ని మతాలవారు మరణిస్తున్నారు. క్రైస్తవులే లక్ష్యం అనేదానికి స్పష్టమైన ఆధారాలు లేకున్నా, క్రైస్తవులు కూడా మరణిస్తున్నారు.

నైజీరియా అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు ట్రంప్ వ్యాఖ్యలను తిరస్కరించారు. తమ దేశంపై మత పరంగా అసహనం వ్యక్తం చేయడం సరికాదన్నారు. తమ ప్రభుత్వం నైజీరియన్లకు మతపరమైన స్వేచ్ఛ కోసం, వారి విశ్వాసాలను కాపాడటానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. పౌరులకు భద్రతను ప్రభుత్వం కల్పిస్తుందని, తీవ్రవాద అంతానికి అమెరికాతో సహా అంతర్జాతీయంగా కలిసి పనిచేస్తామని వెల్లడించారు. నైజీరియాలో సామూహికంగా క్రైస్తవులను హత్యలు చేస్తున్నందున మత స్వేచ్ఛను ఉల్లంఘించే దేశంగా గుర్తించాలని అమెరికా సెనేటర్ టెడ్ క్రూజ్ గత వారం కాంగ్రెస్‌లో ప్రకటించిన తరువాత ట్రంప్ ఈ బెదిరింపులకు చేయడం గమనార్హం. ట్రంప్ ఉద్దేశం వేరని, రక్షణ సాంకేతికత, పునరుత్పాదక ఇంధనం, విద్యుత్ వాహకాల తయారీకి అవసరమైన లిథియం, కోబాల్ట్, రాగి, లాందనం, నియోడైమియం, ప్రసోడైమియం వంటి కీలక ఖనిజ నిక్షేపాలు నైజీరియాలో ఉన్నాయని వాటి కోసమే ట్రంప్ బెదిరింపులని పలువురు విశ్లేషిస్తున్నారు.

# బీహార్‌లోనూ ఉచిత పథకాల వెల్లువ

## సంక్రాంతి కానుకగా మహిళల ఖాతాల్లో 30వేలు జమ

## మద్దతు ధరలకు అదనంగా 300,400 చెల్లింపులు

## సొంతూరికి 70 కి.మీ దూరంలోనే ఉద్యోగుల బదిలీలు

## మీడియా సమావేశంలో ఆర్‌జెడి నేత తేజస్వీయాదవ్

పాట్నా,

బీహార్ ఎన్నికల తరుణంలో ఆర్‌జెడి నేత, మహాగట్బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థిగా బరిలో నిలిచిన తేజస్వియాదవ్ ప్రజలకు వరాల జల్లు కురిపించారు. ముఖ్యంగా రైతులు పండించిన వరి గోధుమలకు ఎంఎస్‌పి ధర కంటే అదనపంగా క్వింటాలకు రూ. 300, 400 చొప్పున చెల్లించనున్నట్లు హామీనిచ్చారు. మహిళల బ్యాంకు ఖాతాలో 30 వేల చొప్పున జమ చేస్తామని, ప్రభుత్వ ఉద్యోగులైన పోలీసులు, టీచర్లు, ఆరోగ్య కార్యకర్తల బదిలీలు వారి సొంత ఇంటికి 70 కిలోమీటర్లలోపే బదిలీలు ఉంటాయని ప్రకటించారు. ఇప్పటికే ఇంటికో ఉద్యోగం ప్రకటించిన తేజస్వీ ఎన్‌డిఎ కూటమిని దెబ్బతీసేందుకు అలవికాని హామీలు ఇస్తున్నారు. తాజాగా బిహార్ ఎన్నికల్లో మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ కీలక హామీ ప్రకటించారు. మంగళవారం తేజస్వియాదవ్ పాట్నాలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఇండియా కూటమి బిహార్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన వెంటనే 'మై–బహిన్ మాన్ యోజన'ను ప్రారంభిస్తామన్నారు. ఇందులోభాగంగా జనవరి



14న సంక్రాంతి రోజున రాష్ట్రంలోని మహిళలకు ఏడాదికి రూ.30వేలు కానుకగా అందచేస్తామని వెల్లడించారు. ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో బిహార్ ప్రభుత్వం ఇటీవల అక్కడి మహిళలకు నవరాత్రి కానుకగా ఒక్కొక్కరికీ రూ.10వేలు చొప్పున 75 లక్షల మంది మహిళల ఖాతాల్లో డబ్బు జమ చేసిన నేపథ్యంలో తేజస్వీ ఈ ప్రకటన చేశారు. గత వారం ప్రతిపక్షాలు విడుదల చేసిన మ్యానిఫెస్టో ప్రకారం.. డిసెంబర్ 1 నుంచి మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయంగా రాబోయే ఐదేళ్లు ఒక్కో సంవత్సరానికి మొత్తం రూ.30,000 ఇస్తామని తేజస్వీ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇందులోభాగంగానే అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి ఏడాదికి గాను మహిళలకు రూ.30వేలు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. బిహార్ మహిళల కోరిక మేరకు ఏడాదికి చెల్లించే మొత్తం రూ.30 వేలను జనవరి 14న వారి ఖాతాలకు బదిలీ చేస్తామని తేజస్వీ తెలిపారు. కనీస మద్దతు ధర (ఓ÷ూఖ)తో పాటు బోనస్‌గా రైతులకు క్వింటాలు వరికి రూ.300, గోధుమలకు రూ.400 చెల్లిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా పోలీసు సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఉపాధ్యాయులు వంటి అన్నిరకాల ప్రభుత్వ సిబ్బందికి వారి సొంత జిల్లాల నుంచి 70 కిలోమీటర్ల పరిధిలో నియామకాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. కాగా బిహార్ ఎన్నికల నేపథ్యంలో విపక్ష కూటమి మహాగఠ్‌బంధన్ ఇటీవల 'తేజస్వీ ప్రతిజ్ఞా ప్రణ్' పేరుతో తమ మ్యానిఫెస్టోను విడుదల చేసింది. అందులో తాము అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ తదితర హామీలను అమలు చేస్తామని పేర్కొంది.. రైతులకు నీటి పారుదల కోసం ఉచిత విద్యుత్ అందిస్తాము. మై బహీన్ మాన్ యోజన పథకం కింద మహిళల బ్యాంకు ఖాతాల్లో జనవరి 14వ తేదీకల్లా రూ. 30,000లు జమ చేస్తాం. ఇది సంవత్సరం మొత్తానికి వర్తిస్తుంది. నూతన సంవత్సరం, మకర సంక్రాంతి పండుగల సందర్భంగా ముందుగానే నగదును జమ చేస్తాం. నిత్యవసర ధరలు పెరిగిన ఈ సమయంలో.. ఈ డబ్బుతో వారికి కొంత ఆర్థిక ఉపశమనం లభిస్తుంది. రాష్ట్రంలోని మా తల్లులు, సోదరీమణుల డిమాండ్ల మేరకే మా ప్రభుత్వం ఏర్పడుతుంది' అని ఆయన అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి మహాగట్బంధన్ కట్టుబడి ఉందని తేజస్వి తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే.. పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తల బదిలీలు వారి ఇంటి నుండి 70 కిలోమీటర్ల లోపే వారి బదిలీలు చేస్తాము. బదిలీల పోస్టింగ్‌లో కచ్చితంగా ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటాము. దీన్నే మ్యానిఫెస్టోలో కూడా ప్రస్తావించాము అని తేజస్వి అన్నారు.

# ఆందోళన కలిగిస్తున్న వరుస ప్రమాదాలు

## పలు కుటుంబాల్లో తీరని విషాదాలు

హైదరాబాద్,

ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు ప్రమాదాలకు కేరాఫ్‌గా మారుతున్నాయి. గత వారం కర్నూలు జిల్లాలో వేమురి కావేరి బస్సు ప్రమాదంలో 19 మంది సజీవ దహనమైన విషయం తెలిసిందే. తాజాగా మంగళవారం తెల్లవారుజామున మూడు ట్రావెల్స్ బస్సులు ప్రమాదాలకు గురయ్యాయి. నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం బుగ్గబావిగూడెం వద్ద అద్దంకి–నార్కట్‌పల్లి హైవేపై వేగంగా వచ్చిన ప్రైవేట్ ట్రావెల్ బస్సు అదుపుతప్పి ముందువెళ్తున్న ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీ కొట్టింది. దీంతో ట్రాక్టర్ రోడ్డుపై బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న నలుగురికి గాయాల య్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను మిర్యాలగూడ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఆంధ్రప్రదేశ్‌లోని సత్యసాయి జిల్లా చెన్నే కొత్తపల్లి మండలం దామరాజు పల్లి దగ్గర జబ్బార్ ట్రావెల్స్ బస్సు ఓ ట్రక్కును ఢీ కొట్టింది. ఈ ఘటనలో బెంగుళూరుకు చెందిన ఓ మహిళ మరణించగా మరో 8 మంది గాయపడ్డారు. ఈ బస్సు బెంగళూరు నుంచి హైదరాబాద్ వస్తోంది. మృతురాలు బెంగళూరుకు చెందిన వారిగా గుర్తించారు. మరోవైపు.. ఏలూరు జిల్లా లింగపాలెం మండలం జూబ్లీనగర్‌లో భారతి ట్రావెల్స్‌కి చెందిన బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదం లో ఒకరు మృతి చెందారు. పది మందికి గాయాలయ్యాయి. ఆయా ఘటనలపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇకపోతే సోమవారం తెల్లవారు జామున చేవెళ్లలో జరిగిన ప్రమాదంలో 19మంది దుర్మరణం చెందారు. చేవెళ్లలో తెల్లవారక ముందే బస్సెక్కిన 19 మంది ప్ర యాణికుల బతుకులు తెల్లారేలోగా కానరానిలోకాలకు మరలిపోయాయి. గమ్యస్థానాలకు చేరుకోక ముందే తమ వారికి దూరమయ్యా రు. క్షేమంగా వెళ్లొచ్చని ఆర్టీసీ బస్సు ఎక్కిన వారికి కంకర టిప్పర్ రూపంలో మృత్యుశకటం ఎదురొచ్చి ప్రాణాలనే బలి తీసుకున్నది. నిద్రలో ఉన్నవారు కొందరు శాశ్వత నిద్రలోకి జారిపోయారు. కర్నూలు జిల్లా చిన్నటేకూరు సమీపంలో ట్రావెల్స్ బస్సు అగ్నిప్రమాదానికి గురై 19 మంది సజీవ దహన మైన ఘటనను మరువకముందే రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలోని మిర్జాగూడ గేట్ వద్ద సోమవారం తెల్లవారుజామున మరో ఘోర రోడ్డు ప్రమా దం జరిగింది. ఈ దుర్ఘటనలో టిప్పర్, బస్సు డ్రైవర్లు ఇద్దరు సహా 19 మంది దుర్మరణం పాలయ్యారు. తాండూరు నుంచి హైదరాబాద్ వైపు వస్తున్న ఆర్టీసీ బస్సును అతివేగంగా వచ్చిన కంకర టిప్పర్ బలంగా ఢీకొనడంతో ఈ ఘటన చోటుచేసుకున్నది. హైదరాబాద్– బీజాపూర్ హైవేపై చేవెళ్ల నుంచి వికారాబాద్‌కు కంకర లోడ్‌తో వెళ్తున్న టిప్పర్ (టీజీ 06టీ3879) వాహనం ఎదురుగా అతి వేగంగా వచ్చి ఆర్టీసీ బస్సును ఢీకొట్టి, దానిపై పూర్తిగా ఒరిగిపోయింది. దానిలో ఉన్న కంకరమొత్తం బస్సులోకి జారింది. దీంతో ఆర్టీసీ బస్సు కుడివైపున 8 వరుసల సీట్లు పూర్తిగా నుజ్జునుజ్జయ్యాయి.

# ఉమ్మడి వరంగల్ జిల్లాలో మరోమారు వర్షం

## అకాల వర్షంతో తడిసిపోయిన పత్తి, వరిధాన్యం

## హైదరాబాద్‌లో పలుచోట్ల కురిసిన వర్షం

హైదరాబాద్/వరంగల్,

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉరుములతో వర్షాలు దంచికొట్టాయి. మంగళవారం ఉదయం నుంచి కుండపోత వానలు కురిశాయి. వరంగల్ నగరంలో ఒక్కసారిగా వాతావరణం మారింది. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. సుమారు అరగంట పాటు కురిసిన కుండపోత వర్షానికి నగర రహదారులు చెరువులను తలపించాయి. దీంతో పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయింది. వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. వర్షానికి ఎనుమాముల మార్కెట్‌లో పత్తి, మొక్కజొన్న తడిసిపోయింది. దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఏర్పడ్డ 'మొంథా' తుపాను ముంపు నుంచి ఇంకా వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంతాలు పూర్తిగా తేరుకోలేదు. మరోసారి వర్షాలు కురవడంతో లోతట్టుప్రాంత ప్రజల్లో ముంపు భయం నెలకొంది. వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, రంగారెడ్డి, మహబూబ్ నగర్, వనపర్తి, నాగర్ కర్నూల్, నారాయణపేట, గద్వాల్, మేడ్చల్ – మల్కాజిగిరి, యాదాద్రి – భోంగీర్ వంటి పశ్చిమ, మధ్య, దక్షిణ తెలంగాణలో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడుతాయని తెలంగాణ వెదర్ మ్యాన్ అంచనా వేశారు. రాజన్న సిరిసిల్ల, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, మహబూబాబాద్, హన్మకొండ, వరంగల్, జనగాం జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మేయర్ గుండు సుధారాణి, స్థానిక కార్పొరేటర్, సంబంధిత అధికారులతో కలిసి జీడబ్ల్యూఎంసీ పరిధిలోని 11వ డివిజన్ పోతన నగర్‌లో క్షేత్ర స్థాయి పర్యటన నిర్వహించారు. నాళాల భౌతిక స్థితి పరిశీలించి, వరద నీరు నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాల సూచించారు. ఇదిలావుంటే హైదరాబాద్‌లో మధ్యాహ్నం ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. పలుచోట్ల జల్లులు కురిసాయి. రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కుస్తాయనివాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మెదక్, నిజామాబాద్, నిర్మల్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వెల్లిడించింది. ఇప్పటికే ఉమ్మడి వరంగల్, నల్లగొండతోపాటు పలు జిల్లాల్లో భారీ వాన కురుస్తున్నది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉదయం భారీ వర్షం పడింది. సుమారు అరగంటపాటు ఈదురు గాలులతో కూడిన వాన కుండపోతగా కురిసింది. దీంతో రహదారులు జలమయమయ్యాయి. ఇక నల్లగొండ జిల్లాలో భారీ వర్షం కురుస్తున్నది. అరేబియా సముద్రం నుంచి తెలంగాణ వైపు తేమ గాలులు వీస్తున్నాయి.


అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# జూబ్లీహిల్స్ గెలుపోటములతో ఒరిగేదేమిటి

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఇప్పుడు డూడు పార్టీలకు సవాల్‌గా మారింది. ఈ రాష్ట్రంలో రెండు పార్టీల పాలన ముచ్చటను ప్రజలు చూశారు. ఇక బిజెపి పాలన ఎలా ఉంటుందో పెద్దగా చెప్పనక్కరలేదు. అయినా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఎవరు గెలిచినా పెద్దగా పొడిచేదేమీ లేదు. కాకపోతే రాజకీయ పార్టీలు ఈ ఎన్నికను సవాల్‌గా తీసుకుంటున్నాయి. దీంతో ఇక్కడ పోటీ ప్రతిష్టాతకంగా మారింది. గెలవాలని కాంగ్రెస్, మళ్లీ గెలవాలని బిఆర్ఎస్, గెలిస్తే సత్తా చాటొచ్చని బిజెపిలు తహతహలాడుతున్నాయి. ఈ ఉప ఎన్నిక ఫలితం తో ప్రజల జీవితాల్లో పెద్దగా మార్పు ఉండదు. అలాగే రాజకీయంగా కూడా పెద్దగా వచ్చే మార్పుల ఏవీ ఉండకపోవచ్చు. ఈ ఉపఎన్నికలో ఇచ్చే తీర్పు మీద యావత్ తెలంగాణ రకరకాలుగా విశ్లేషణలు చేయడానికి ఉపయోగపడుతుంది. ఫలితం తరవాత ఎవరి విశ్లేషణలు వారికి ఉంటాయి. ముఖ్యంగా బిఆర్ఎస్ పదేండ్ల పాలనకు, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న రెండేండ్ల కాంగ్రెస్ పాలనకు మధ్య తేడాను విశ్లేషించే అవకాశం వస్తుంది. అలాగే జూబ్లీహిల్స్ ఓటర్లు విజ్ఞత ప్రదర్శించినా ఈ ముగ్గురిలో ఎవరో ఒకరికి ఓటేయక తప్పదు. తెలంగాణ సమాజం కూడా ఈ ఉప ఎన్ని ఫలితంలో ఏదో జుగుతుందని ఆశించడం లేదు. ఇది కేవలం రాజకీయ పార్టీలు తమ బలాబలాలను విశ్లేషించుకోవడానికి, పరస్పరం దుమ్మెత్తి పోసుకోవడానికి పనికివస్తుంది.

ఈ ఉప ఎన్నిక కేవలం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి మాత్రమే పరిమితమైన ఎన్నికగా గుర్తించాలి.. మొత్తం తెలంగాణ రాజకీయాలను మలుపుతిప్పే ఎన్నిక అస్సలు కాదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వ రెండేండ్ల పాలన మీద జూబ్లీహిల్స్ ప్రజల తీర్పు ఉండబోతుందన్న వాదనల్లో నిజం కడా లేదు. ఎందుకంటే అక్కడున్న మూడు పార్టీల్లో ఒకరిని గెలపించక తప్పదు. ప్రభుత్వ విధానాన్ని తెలియజెప్పే ఎన్నికగా అస్సలు చూడడానికి లేదు. పేద, ధనిక, మధ్య తరగతి ప్రజలు ప్రభుత్వం మీద ఆగ్రహం ఉంటేగింటే రోడ్ల మీదికి వచ్చి నిరసన తెలియజేయడం చూస్తున్నాం. అలా నిరసనలు




తెలియ చేస్తున్న వారికి ఈ ఎన్నికల్లో ఓటేసే వారికి మధ్య సారూప్యం ఉండదు. ఉపఎన్నికలు లేదా ఇతర ఎన్నికల్లో తమ ఓటు ద్వారా ఒక బలమైన సందేశం ఇచ్చే అవకాశం అన్నది గతం. ఇప్పుడు ప్రజలు కూడా మారారు. ఎవరు డబ్బులు ఇస్తే వారికి ఓటేస్తున్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనకు, రెండేండ్ల కాంగ్రెస్ పాలనకు మధ్య ఉన్న తేడా ఏమిటనే దానిమీద ఈ ఉప ఎన్నిక ఫలితాన్ని చూపి నిర్ణయించలేదం. తెలంగాణ రాజకీయాలపై ఇప్పటికే ప్రజల్లో ఆసక్తికరమైన చర్చ కొనసాగుతున్నది. కాంగ్రెస్ అయినా, బిజెపి అయినా ప్రజల్ల గణనీయమైన మార్పులు తెచ్చే అవకాశాలు కనిపించడం లేదు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది. దుబరా ఖర్చులతో రాష్ట్రాన్ని దివాలా తీయించారు. అనేక పథకాలతో డబ్బుల పందేరం చేశారు. సంక్షేమం, వ్యవసాయం, విద్యుత్తు సహా అన్ని రంగాల్లో పంపకాల మీద కేసీఆర్ ప్రత్యేక దృష్టిసారించారు. తన పాలన కాలంలో తెలంగాణను పూర్తిగా దోపిడీ చేసయడంపైనే ఫోకస్ చేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను గుదిబండగా మార్చారు. డబ్బుల సకాలంలో చెల్లించకపోవడంతో ఇప్పుడు వారు ఆందోళనకు దిగారు. కాళేశ్వరం, పాలమూరు, సీతారామ వంటి అనేక సాగునీటి ప్రాజెక్టులను నిర్మించి కంట్రాక్టర్లకు దోఇపెట్టారు. తద్వారా సొంత లాభం చూసుకున్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, గురుకుల విద్యాలయాలు, కేసీఆర్ కిట్, బతుకమ్మ చీరలు, గొర్రెలు, చేప పిల్లల పంపిణీ వంటి పథకాలు దుబరాఆ పథకాలుగా, దోపిడీ పథకాలుగా నిలిచాయి. ఇక ఇవన్నీ గమనించే ప్రజలు బిఆర్ఎస్‌ను దూరం పెట్టారు. కాంగ్రెస్ వచ్చి కూడా పెద్దగా ఒరగబెట్టిందేమీ లేదు. ఆరు గ్యారెంటీల పేరుతో అలవికాని హామీలివ్వడంతో గత ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు కూడా పెద్దగా ప్రజల జీవితాలను మార్చలేకపోతున్నాయి. అప్పనంగా దోచిపెట్టే నడదు బదిలీ పథకాలతో ఓట్ల వేటలో పడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ పేరుతో కాలయాపన చేస్తోంది. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఇద్దిర పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, పేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన గురుకుల విద్యాలయాల నిర్వహణలో ఘోర వైఫల్యాలను చూస్తున్నాం. కాంగ్రెస్ హయాంలో ఆర్థిక శాఖలో బిల్లుల మంజూరు విషయంలో పర్సంటేజీల గురించి కథలు కథలుగా చెప్పుకునే పరిస్థితి వచ్చింది. ఇక కాంగ్రెస్ అభ్యర్థి నేపథ్యం గురించి పలు విమర్శలు ప్రచారంలో ఉన్నయి. బీజేపీ అభ్యర్థి పోటీలో ఉన్నా వారు గెలిచి చేసేదేమీ లేదు. ప్రధానంగా ఈ రెండేండ్ల కాంగ్రెస్ పాలన చూసిన తర్వాత, అద్భుతంగా నడుస్తున్న కేసీఆర్ పాలనను దూరం చేసుకున్నామనే భావన తెలంగాణ ప్రజల్లో కలుగుతున్నదని, అందువల్ల తమకే మళ్లీ ఓటాయని బిఆర్ఎస్ నేతలు ప్రచారం చేసుకుంటున్నారు. అయితే జూబ్లీహిల్స్ ఓటర్లు ఇంకా చైతన్యాన్ని ప్రదర్శించి ఓటేయాల్సి ఉంది. ఎవరికి వేసినా ముగ్గురు మాత్రమే కనిపిస్తున్నారు. ఈ మూడు పార్టీలు చెల్లని పార్టీలని తేలిపోయింది. అందువల్ల ఇక్కడ ఎవరు గెలిచినా, ఆయా పార్టీలకు తప్ప ప్రజలకు లాభం లేదు.

## రైతులకు ఇబ్బంది కలుగకుండా పత్తి కొనుగోలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 04:**

రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పత్తి కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులతో పత్తి కొనుగోలు ప్రక్రియ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియ రైతులకు ఇబ్బందులు కలగకుండా పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వం సిసిఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. 2025- 26 సంవత్సరంలో మద్దతు ధర క్రింద సిసిఐ కు పత్తి విక్రయించేందుకు ప్రభుత్వం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్ లో రైతులు తమ వివరాలు నమోదు చేసుకుని, పత్తి విక్రయానికి స్లాట్ బుక్ చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈసారి ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 స్థాయిలలో స్లాట్ బుకింగ్ జరుగుతుందని, ఎల్ 1 లో 75 శాతం స్లాట్ బుకింగ్ తర్వాత ఎల్ 2 ఓపెన్ అవుతుందని, ఎల్ 2 లో 75 శాతం స్లాట్ బుకింగ్ తర్వాత ఎల్ 3 ఓపెన్ అవుతుందని, రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. నిబంధనల ప్రకారం పత్తిలో తేమ శాతం, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుని రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయాలని సూచించారు. లక్షెట్టిపేట, బెల్లంపల్లి, తాండూరు ప్రాంతాలలో కొనుగోలు కేంద్రాలు త్వరగా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. దళారులు కొనుగోలు చేసిన పత్తిని కొనుగోలు కేంద్రాల లోనికి అనుమతించకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా మార్కెటింగ్ అధికారి షహబుద్దీన్, విద్యుత్ శాఖ అధికారి ఉత్తమ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ అధికారుల ఆకస్మిక దాడులు

**12 మెడికల్ షాపులకు షోకాజ్ నోటీసులు జారీ**



**అక్షర కలం, ఆమనగలు :**

రంగారెడ్డి జోన్ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో రంగారెడ్డి లో 4 మండలాల్లోని మెడికల్ షాపులపై 6 డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ల బృందం ఆకస్మిక దాడులు నిర్వహించింది. దాడుల్లో నిబంధనలు ఉల్లంఘించిన 12 మెడికల్ షాపులను అధికారులు గుర్తించారు. ఈ ఉల్లంఘనలకు గాను సదరు 12 దుకాణాల నిర్వాహకులకు తక్షణమే షోకాజ్ నోటీసులు జారీ చేశారు. లైసెన్సు, నిబంధనలు ఔషధాల నిల్వ, విక్రయాల విషయంలో కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.దాడుల్లో మహేశ్వరం జోన్ డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ శ్రావంతి రెడ్డి, సహాయ డ్రగ్స్ అన్వేష్, శ్వేతా బిందు, శైలజ, రష్మీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని జ్ఞాపకార్థంగా ఉచిత వైద్య శిబిరం

**చిట్యాల: (నవంబర్ 4) అక్షర కలం,**

నల్గొండ జిల్లా చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలో గత నెల 23 తేదీ నా క్రీ "శే" రుద్రరపు చందు జ్ఞాపకార్థంగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రగ్మ హాస్పిటల్ మరియు లాలిత్యం



హాస్పిటల్ వారి ఆధ్వర్యం లో చిన్నకపర్తి గ్రామంలో నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని మాజీ సర్పంచ్ బోయపల్లి వాణి శ్రీనివాస్ ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్నేహితుడు చందు జ్ఞాపకార్థంగా మిత్రులు చేసిన ఈ వైద్య శిబిరంలో ఉచితంగా వైద్యం చేసి మందులు గ్రామ ప్రజలకు అందజేశామని, ముమ్ముందు ఇలాంటి కార్యక్రమంలో కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బోయపల్లి ప్రణయ్ కుమార్, కొండ శేఖర్, సిలివేరు పరమేశ్,రుద్రరపు వెంకన్న , ప్రవీణ్,పెద్దలు, సుధాకర్, గ్రామ పెద్దలు, యువజన సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మకు అక్షరమాల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి అజ్మీర పురుషోత్తం నాయక్**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతిని ధి, నవంబర్ 04:**




ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా అమ్మకు అక్షరం మాల కార్యక్రమం 2025 - 26 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి అజ్మీర పురుషోత్తం నాయక్ తెలిపారు. ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా అమ్మకు అక్షరమాల కార్యక్రమం 2025 -26 అమలుకు సంబంధించి మంగళవారం జిల్లాలోని కోటపల్లి మండలంలోని ప్రతి గ్రామంలోని ఇద్దరు ఓబీ లు, ఒక విఓఏ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పురుషోత్తం నాయక్ మాట్లాడుతూ, ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా కోటపల్లి మండలంలో 2559 నిరక్షరాస్యులను గుర్తించి, వారికి చదువు నేర్పించుటకు 219 వాలంటీర్ టీచర్స్ ను గుర్తించి, ఉల్లాస్ ఆప్ లో నమోదు చేయడం జరిగిందని తెలిపారు. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేసే ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి, ప్రతి గ్రామ సంఘం నుండి ఇద్దరు ఓబి లకు, విఓఏ లకు రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన సిఆర్పి లచే శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని గ్రామస్థాయిలో ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. శిక్షణ కార్యక్రమానికి హాజరైన ఓబి లు, విఓఏ లు తమ గ్రామాలలో వాలంటీర్లను, నిరక్షరాస్యులను సమన్వయపరిచి, అక్షర కేంద్రాలతో వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని అంకితభావంతో అందరూ కలిసి విజయవంతం చేసి, జిల్లాను ప్రథమ స్థానంలో నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి మండల ఎంఈఓ మొగిలి, ఏపీఎం ఉమారాణి, ఎస్ఈఆర్పి సిఆర్పి లు తిరువల, అమీనా, వయోజన విద్యాశాఖ డిఆర్పి సుమన్, కోటపల్లి మండలంలోని గ్రామాల ఓపీ లు, విఓఏ లు పాల్గొన్నారు.

## ఆర్ఎంఓ గా పదోన్నతి పొందిన డాక్టర్ బాలాజీకి ఘన సన్మానం

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 04:**

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని గౌతమి ఆసుపత్రిలో, ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక సంవత్సరాలుగా వైద్యునిగా, ఎంబిబిఎస్ ఎమ్మెస్ సర్జన్ గా విధులు నిర్వహిస్తూ, ఇటీవల ప్రభుత్వ జిజిహెచ్ ఆర్ఎంఓ గా పదోన్నతి పొందిన డాక్టర్ బాలాజీ ని మంగళవారం బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ బాలాజీ ని ప్రభుత్వ ఆర్ఎంఓ గా పదోన్నతి కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. డాక్టర్






బాలాజీ రాబోయే రోజుల్లో సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు గడించి, తాను ఎన్నుకున్న రంగంలో రాణించాలని ఆకాంక్షించారు. బీసీలు అన్నిరంగంలో రాణించాలని, సమాజంలో మంచి గుర్తింపుతో పేరు ప్రఖ్యాతలు గడించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, బీసీ నాయకులు పంపరి వేణుగోపాల్, మంచర్ల సదానందం, ఏదునూరి రమేష్, సూరన్న, కీర్తి బిక్షపతి, చలిమెల అంజయ్య,చంద్రగిరి చంద్రమౌళి,రాసమల్ల రాజేశ్వరి, ఇన్నారం కిరణ్ లు పాల్గొన్నారు.

## రాజ్యాధికారానికి బలం "బీసీలే"

**బీసీల ఐక్యత తోనే తెలంగాణలో కొత్త రాజకీయ దిశ**

**మహనీయుల ఆశయాల కోసం పుట్టిందే టిఆర్పి**

**అధికారంలోకి రాగానే విద్య, వైద్యం ప్రభుత్వ హస్తాల్లోకి**

**40 శాతం బడ్జెట్ కేటాయింపు**

**జనాభా నిష్పత్తి మేరకు టికెట్లు.. ప్రత్యేక సబ్‌ప్లాన్**

**ఎమ్మెల్సీ, టిఆర్పి వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న**

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

బీసీలే రాజ్యాధికారానికి బలం.బీసీల ఐక్యత తోనే తెలంగాణలో కొత్త రాజకీయ దశ దిశ ఏర్పడుతుంది. మహనీయుల ఆశయాల కోసం పుట్టిందే టిఆర్పి అని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎస్‌బీఆర్ గార్డెన్ లో బీసీ జేఏసీ, ఇంటెలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో ఓపెన్ టాక్ విత్ మల్లన్న కార్యక్రమని మంగళవారం నిర్వహించారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కన్వీనర్ వట్టే జానయ్య నేతృత్వంలో ఈ కార్యక్రమం కొనసాగింది.ఉమ్మడి జిల్లాల ఇంటెలెక్చువల్ ఫోరం సభ్యులు, మేధావులు, విద్యార్థి నాయకులు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నేతలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను నేరుగా ప్రశ్నలు అడగగా, మల్లన్న అన్ని ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ బీసీల ఐక్యత తోనే తెలంగాణలో కొత్త రాజకీయ దిశ ఏర్పడుతుంది. టిఆర్పి పార్టీ వ్యక్తుల కోసం కాదు, మహనీయుల ఆశయాల సాధన కోసం పుట్టిందన్నారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం 20శాతం బడ్జెట్ కేటాయిస్తామని, ప్రభుత్వ పాఠశాలల స్థితిని పూర్తిగా మార్చే విధంగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు.పేదల పిల్లల భవిష్యత్తు ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉంది.కానీ ప్రస్తుత ప్రభుత్వం వాటిపై శ్రద్ధ చూపడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్య, వైద్యం ప్రభుత్వ హస్తాల్లోనే 40 శాతం బడ్జెట్ హామీ..

టిఆర్పి ప్రభుత్వం వస్తే విద్యా, వైద్య రంగాలపై 40 శాతంబడ్జెట్ కేటాయిస్తామన్నారు.నారాయణ, శ్రీ చైతన్య వంటి కార్పొరేట్ సంస్థలు విద్యను వ్యాపారంగా మార్చేశాయి. టిఆర్పి ప్రభుత్వం ఈ రంగాలను పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకువస్తుందన్నారు. తెలంగాణ చరిత్ర,






సాయుధ పోరాట గాథలను పాఠ్యాంశాల్లో తప్పనిసరిగా చేర్చుతామని, 6,7, 8,10వ తరగతుల్లో తెలంగాణ పోరాట చరిత్ర బోధన ప్రత్యేకంగా ఉంటుందని వెల్లడించారు. జనాభా నిష్పత్తి మేరకు టికెట్లు బీసీ సబ్‌ప్లాన్ రూపకల్పన..టిఆర్పి ప్రభుత్వం వస్తే జనాభా దామాషా ప్రకారం టికెట్ ఇస్తాము. బీసీలకు 42శాతం రిజర్వేషన్ చట్టసభల్లో, ఉద్యోగాల్లో తప్పని సరి చేస్తామని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ అంశాన్ని నిర్లక్ష్యం చేసిందని, జానారెడ్డి వంటి అగ్రవర్ణ నాయకులు బీసీ రాజ్యాధికారానికి అడ్డుపడుతున్నారని విమర్శించారు. ప్రతి ఏడాది బీసీల అభివృద్ధికి లక్ష కోట్ల బడ్జెట్ కేటాయించి, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ల మాదిరిగా బీసీ సబ్‌ప్లాన్ రూపొందిస్తామని తెలిపారు.మహనీయుల ఆశయాల దిశగా టిఆర్పి అడుగులు.. మా పార్టీ జెండాపై మహనీయుల ఫోటోలు ఉండవు, మా గుండెల్లో ఉంటాయి.అంబేద్కర్, ఫూలే, పీరాల ఆశయాల దిశగా టిఆర్పి పార్టీ నడుస్తుందని తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 5 గంటలకు జూమ్ మీటింగ్ ద్వారా విద్య, వైద్యం, వ్యవసాయం, ఆర్థిక స్వేచ్ఛలపై కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు.కుటుంబ పాలనకు తావు లేకుండా, ఇద్దరికి పైగా పిల్లలున్న వారికి టికెట్లు ఇవ్వబోమని తెలిపారు.బీసీల సొమ్ము అగ్రవర్ణం ఖర్చు చేస్తున్నారు.ఈసారి బీసీలు ఏకమయ్యారు.మార్పు తప్పదు. ఈ కార్యక్రమంలో టిఆర్పి పార్టీ ఉమ్మడి నల్లగొండ అధ్యక్షుడు వట్టే జానయ్య, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, చక్రహరి రామ రాజు, దుడుకు లక్ష్మీనారాయణ, గుంటోజు వెంకట చారి, నేల పట్ల సత్యనారాయణ, వంటెపాక యాదగిరి, సోమ మల్లయ్య, సిహెచ్.మల్లికార్జున, నజీర్ ఉద్దీన్, ఎండి మసియుద్దీన్ అద్వకేట్, అయితగొని జనార్దన్ గౌడ్ పాల్గొన్నారు.

## రైతు ప్రయోజనాల పరిరక్షనే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

**నల్గొండ జిల్లాలో రైతులకు సత్వర చెల్లింపులు**

**హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు**

**నేటికీ 102.13 కోట్ల లు రైతు ఖాతాలో జమ**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

నల్లగొండ జిల్లాలో ఖరీఫ్ 2025 -26 పంట సీజన్ కు సంబంధించిన ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర కు రైతుల నుండి ధాన్యం కొనుగోలు కార్యక్రమం వేగవంతంగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు ఇబ్బంది కలగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. నేటి వరకు జిల్లావ్యాప్తంగా మొత్తం 72,475 మెట్రిక్ టన్నుల ధాన్యం రైతుల నుండి కొనుగోలు చేయడం జరిగిందని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన మిల్లులకు తరలించే ప్రక్రియ యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటివరకు 46,568 మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించి ఓపిఎమ్మెస్ లో ఎంట్రీలు పూర్తయ్యాయి.ఈ ధాన్యం సరఫరా చేసిన 5,657 మంది రైతులకు మొత్తం రూ.102.13 కోట్లు నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ చేయబడ్డాయి. ఎంట్రీ పూర్తి అయిన రైతులలో 99 శాతానికి పైగా రైతులకు 48 గంటల్లోనే చెల్లింపులు జరగడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్

## చరిత్ర సృష్టించిన న్యూజిలాండ్..

### ఆఖరి వన్డేలో ఇంగ్లాండ్ పై విజయం

### మూడు వన్డేల సిరీస్‌ను 3–0తో క్లీన్ స్వీప్

న్యూజిలాండ్ వన్డే టీమ్ చరిత్ర సృష్టించింది. సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను 3–0తో క్లీన్ స్వీప్ చేసింది. గత 42 ఏళ్లలో ఇంగ్లండ్‌ను క్లీన్ స్వీప్ చేయడం న్యూజిలాండ్‌కు ఇదే తొలిసారి. ఈ ఘనత సాధించిన కెప్టెన్‌గా మిచెల్ సాంట్నర్ చరిత్రకెక్కాడు. ఇంగ్లండ్‌తో శనివారం జరిగిన ఆఖరి వన్డేలో 2 వికెట్ల తేడాతో విజయం సాధించడం ద్వారా న్యూజిలాండ్ ఈ ఫీట్ సాధించింది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 40.2 ఓవర్లలో 222 పరుగులు చేసింది. జెమీ ఓవర్టన్(62 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 68) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా.. జోస్ బట్లర్(56 బంతుల్లో 7 ఫోర్లతో 38), బ్రైడన్ కార్స్(30 బంతుల్లో ఫోర్, 4 సిక్స్‌లతో 36) విలువైన పరుగులు చేశారు.న్యూజిలాండ్ బౌలర్లలో బ్లయర్ టిక్‌నర్(4/64) నాలుగు వికెట్లు తీయగా.. జాకోబ్ డఫ్ఫీ(3/56) మూడు వికెట్లు పడగొట్టాడు. జాక్ ఫోల్కర్స్ రెండు వికెట్లు తీయగా.. మిచెల్ సాంట్నర్ ఒక వికెట్ పడగొట్టాడు.అనంతరం న్యూజిలాండ్ 44.4 ఓవర్లలో 8 వికెట్లకు 226 పరుగులు చేసి గెలుపొందింది. రచిన్ రవీంద్ర(37 బంతుల్లో 7 ఫోర్లతో 46), డారిల్ మిచెల్(68 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 44) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఇంగ్లండ్ బౌలర్లలో జెమీ ఓవర్టన్, సామ్ కరన్ రెండేసి వికెట్లు తీయగా.. బ్రైడన్ కార్స్, ఆదిల్ రషీద్ తలో వికెట్ తీసారు. ఈ సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌లను గెలిచిన న్యూజిలాండ్ 3–0తో సిరీస్ కైవసం చేసుకుంది. న్యూజిలాండ్ చివరిసారిగా 1983లో జియోఫ్ హెూవర్త్ సారథ్యంలో ఇంగ్లండ్ వైట్ వాష్ చేసింది. మళ్లీ ఇన్నాళ్లకు మిచెల్ సాంట్నర్ సారథ్యంలో ఈ ఘనతను అందుకుంది.

## మూడో టీ20లో విజయంపై భారత్ కసరత్తు

### టీమిండియా కాంబినేషన్‌లో మార్పులు?

### వాషింగ్టన్ సుందర్‌ను ఆడించే ఛాన్స్

### అర్ష్‌దీప్ సింగ్‌ను ఆడించే అవకాశం

### హర్షిత్ రాణా, కుల్దీప్ పై వేటు పడే చాన్స్

ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌లోనూ వెనుకంజలో నిలిచిన టీమిండియా మరో ఆసక్తికరపోరుకు సిద్దమైంది. హెూబర్ట్ వేదికగా ఆదివారం జరిగే మూడో టీ20లో ఆతిథ్య ఆసీస్‌తో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. ఇరు జట్ల మధ్య తొలి టీ20 వర్షార్పణం కాగా.. రెండో టీ20లో ఆసీస్ 4 వికెట్ల తేడాతో భారత్‌ను చిత్తు చేసింది. చెత్త బ్యాటింగ్ భారత్ 125 పరుగులే చేయగా.. ఆసీస్ మరో 40 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. ఈ గెలుపుతో ఐదు టీ20ల సిరీస్‌లో 1–0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.పరిస్థితులు అంచనా వేయకుండా దూకుడుగా ఆడటం టీమిండియాకు నష్టం చేసింది. పవర్ ప్లేలోనే నాలుగు వికెట్లు కోల్పోవడంతో కోలుకోలేకపోయింది. ఈ క్రమంలోనే మూడో టీ20లో విజయం సాధించి సిరీస్ రేసులో నిలవాలనే పట్టుదలతో టీమిండియా ఉంది. మరోవైపు ఆస్ట్రేలియా మాత్రం మూడో టీ20 కూడా గెలిచి సిరీస్‌పై పట్టు సాధించాలనుకుంటుంది. ఈ క్రమంలోనే ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.రెండో టీ20 ఓటమి నేపథ్యంలో టీమిండియా కాంబినేషన్‌లో మార్పులు చేసే అవకాశం ఉంది. ముఖ్యంగా టాప్ టీ20 బౌలర్ అర్ష్‌దీప్ సింగ్‌ను కాదని హర్షిత్ రాణాను తొలి రెండు టీ20లు ఆడించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. బ్యాటింగ్ డెప్త్ కోసం హర్షిత్ రాణాను ఆడించిన టీమిండియా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. రెండో టీ20లో హర్షిత్ రాణా బ్యాట్‌తో రాణించినా బౌలింగ్‌లో తేలిపోయాడు. ఈ క్రమంలో హర్షిత్ రాణాను తప్పించి అతని స్థానంలో స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌ను ఆడించే ఛాన్స్ ఉంది.రెండో టీ20లో ధారళంగా పరుగులిచ్చిన కుల్దీప్ యాదవ్‌ను తప్పించి అర్ష్‌దీప్ సింగ్‌ను ఆడించవచ్చు. పిచ్‌లు పేస్, బౌన్స్‌కు అనుకూలంగా ఉండటంతో ఇద్దరు స్పెషలిస్ట్ స్పిన్నర్లు అవసరం లేదనే అభిప్రాయం కలుగుతోంది. మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తీ సత్తా చాటుతుండటంతో కుల్దీప్ యాదవ్‌ను బెంచ్‌కు పరిమితం చేయడమే ఉత్తమమనిపిస్తుంది. ఒకవేళ కుల్దీప్ యాదవ్‌ను కొనసాగించాలనుకుంటే హర్షిత్ రాణా స్థానంలో అర్ష్‌దీప్ సింగ్ బరిలోకి దిగుతాడు.బ్యాటింగ్‌లో విఫలమైనా పెద్దగా మార్పులు చేసే అవకాశం లేదు. ఓపెనర్లుగా శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ బరిలోకి దిగనున్నారు. రెండో టీ20లో బ్యాటర్లంతా విఫలమైన వేళ అభిషేక్ శర్మ ఒంటరి పోరాటం చేశాడు. శుభ్‌మన్ గిల్ కూడా చెలరేగాల్సి ఉంది. ఈ ఇద్దరూ పవర్ ప్లే పూర్తయ్యే వరకు క్రీజులో ఉంటే టీమిండియాకు తిరుగుండదు.మూడో స్థానంలో బరిలోకి దిగిన సంజూ శాంసన్ తీవ్రంగా నిరాశపర్చాడు. అతను తన సత్తా చాటాల్సిన అవసరం ఉంది. తొలి టీ20లో చెలరేగిన సూర్యకుమార్ యాదవ్.. రెండో టీ20లో మాత్రం రాణించలేకపోయాడు. అతను కూడా సత్తా చాటాల్సి ఉంది. తిలక్ వర్మ, శివమ్ దూబే, అక్షర్ పటేల్ కూడా చెలరేగాల్సి ఉంది. స్పెషలిస్ట్ పేసర్‌గా బుమ్రా సత్తా చాటగా అతనికి అర్ష్‌దీప్ సింగ్ అండగా నిలవనున్నాడు.

ఆస్ట్రేలియాతో మూడో టీ20 ఆడే భారత తుది జట్టు(అంచనా)

శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, సంజూ శాంసన్, శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్/హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్/అర్ష్‌దీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా

## సిక్సర్ల క్వీన్ రిచా ఘోష్..

మహిళల వన్డే ప్రపంచ కప్ 2025 ఫైనల్లో అరుదైన ఘట్టం ఆవిష్కృతమైంది. నవీ ముంబైలోని డివై పాటిల్ స్పోర్ట్స్ అకాడమీలో జరిగిన ఫైనల్లో దక్షిణాఫ్రికాపై భారత్ ఘన విజయం సాధించింది. ఈ ఫైనల్ మ్యాచ్‌లో రెండు సిక్సర్లు బాదడంతో భారత వికెట్ కీపర్ బ్యాటర్ రిచా ఘోష్ అరుదైన ఘనత సాధించారు. ప్రపంచ కప్‌లో ఒక ఎడిషన్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాటర్‌గా రిచా ఘోష్ నిలిచింది. ఈ మ్యాచులో రిచా ఘోష్ 24 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్ల సహాయంతో 34 పరుగులు చేసింది. ఆమె 2025 ప్రపంచ కప్‌లో 12 సిక్సర్లు కొట్టి చరిత్ర సృష్టించింది. వెస్టిండీస్ కు చెందిన డియాండ్రా డాటిన్, దక్షిణాఫ్రికాకు చెందిన లిజెల్ లీ లు కూడా ఒక వరల్డ్ కప్ ఎడిషన్‌లో 12 సిక్సర్లు కొట్టారు.టీమిండియా వికెట్ కీపర్ రిచా ఘోష్ మహిళల ప్రపంచ కప్ ఒక ఎడిషన్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాటర్. రిచా 2025 మహిళల వన్డే ప్రపంచ కప్‌లో 12 సిక్సర్లు కొట్టి చరిత్ర సృష్టించింది.మహిళల ప్రపంచ కప్ ఒక ఎడిషన్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన రెండవ బ్యాటర్ వెస్టిండీస్‌కు చెందిన డియాండ్రా డాటిన్. డాటిన్ 2013 మహిళల వన్డే ప్రపంచ కప్‌లో 12 సిక్సర్లు కొట్టింది.దక్షిణాఫ్రికాకు చెందిన లిజెల్ లీ మహిళల ప్రపంచ కప్ ఒక ఎడిషన్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాటర్. లిజెల్ కూడా 2017 మహిళల వన్డే ప్రపంచ కప్‌లో 12 సిక్సర్లు కొట్టింది.మహిళల ప్రపంచ కప్ ఒక ఎడిషన్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన 4వ బ్యాటర్ భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్. హర్మన్‌ప్రీత్ 2017 మహిళల వన్డే ప్రపంచ కప్‌లో 11 సిక్సర్లు బాదింది.దక్షిణాఫ్రికా ఆల్ రౌండర్ నాడిన్ డి క్లార్క్ మహిళల ప్రపంచ కప్ ఒక ఎడిషన్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన 5వ బ్యాటర్. నాడిన్ 2025 మహిళల వన్డే ప్రపంచ కప్‌లో 10 సిక్సర్లు కొట్టింది.వన్డే వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాపై 2 సిక్సర్లు కొట్టడం ద్వారా రిచా ఘోష్ మొత్తం 12 సిక్సర్లతో భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ రికార్డును బద్దలు కొట్టింది. రిచా ఇప్పుడు ప్రపంచ కప్‌లో ఒక ఎడిషన్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన భారత బ్యాటర్ మాత్రమే కాదు, ప్రపంచంలోనే నెంబర్ వన్ గా డాటిన్, లిజెన్ లీలతో కలిసి సంయుక్తంగా అగ్రస్థానంలో నిలిచింది. హర్మన్‌ప్రీత్ 2017 ప్రపంచ కప్‌లో ఈ రికార్డును నెలకొల్పింది. ఆ ప్రపంచ కప్‌లో హర్మన్ ప్రీత్ 11 సిక్సర్లు కొట్టింది. తాజా ఎడిషన్లో 12 సిక్సర్లతో వికెట్ కీపర్ రిచా ఘోష్ ఈ రికార్డు తిరగరాసింది.

## కన్నీళ్లు పెట్టుకున్న రోహిత్ శర్మ

భారత్ మహిళల జట్టు విశ్వవిజేతలుగా నిలిచిన వేళ యావత్ భారతావని భావోద్వేగానికి గురైంది. మైదానంలో ప్లేయర్లు, స్టేడియంలో అభిమానులతోపాటు టీవీలకు అతుక్కుపోయిన ప్రతీ ఒక్కరూ ఎమోషనల్ అయ్యారు. దశాబ్దాల నిరీక్షణకు తెరపడిందన్న ఆనందంలో అందరి కళ్లలో నీళ్లు తిరిగాయి. ఈ క్రమంలో మైదానంలో భారత ప్లేయర్లు సంబరాలు చేసుకుంటుండగా కెమెరాలు ఒక్కసారిగా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ వైపునకు తిరిగాయి. భారత్ విశ్వవిజేతగా నిలవడంతో హిట్?మ్యాన్? కూడా తన ఎమోషన్స్? కంట్రోల్ చేసుకోలేకపోయాడు.నవీ ముంబయి వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్? మ్యాచ్?ను లైవ్ చూసేందుకు రోహిత్ శర్మ హాజరయ్యాడు. మ్యాచ్ ఆసాంతం టీమ్‌ఇండియాను ప్రోత్సహిస్తూ మ్యాచ్?ను ఉత్కంఠగా తిలకించాడు. ఇక మ్యాచ్?ను భారత్ నెగ్గగానే రోహిత్ సంతోషంలో చప్పట్లు కొడుతూ విన్నింగ్ మూమెంట్?కు ఎంజాయ్ చేశాడు. ఈ క్రమంలోనే రోహిత్ భావోద్వేగానికి గురయ్యాడు. ఎమోషన్స్ కంట్రోల్ చేసుకోలేక కళ్లలో నీళ్లు తిరిగాయి. దేవుడి థాంక్స్ చెబుతున్నట్లుగా పైకి





చూస్తూ చప్పట్లు కొట్టాడు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్?గా మారాయి.2023 పురుషుల వన్డే వరల్డ్? కప్?లో టీమ్‌ఇండియా ఫైనల్ చేరింది. టోర్నీ ఆసాంతం రాణించిన భారత్ ఫైనల్?లో దెబ్బతింది. ఆస్ట్రేలియాతో టైటిల్ ఫైట్?లో ఓటమి పాలైంది. దీంతో రోహిత్, విరాట్ హార్ట్ బ్రేక్ అయ్యింది. దీన్ని త్రుటిలో తన లైఫ్? టైమ్? అచీవ్?మెంట్ వన్డే వరల్డ్?కప్ చేజారడంతో రోహిత్ మైదానంలోనే కన్నీళ్లు పెట్టుకున్నాడు. కాస్త అటుఇటుగా రెండేళ్ల తర్వాత ఇప్పుడు మహిళల జట్టు వన్డే వరల్డ్?కప్ ఫైనల్?కు చేరుకుంది. ఈసారి మహిళల జట్టు నెగ్గడంతో రోహిత్ ఎమోషనల్ అయ్యాడు. దీంతో ఫ్యాన్స్? 'రెండేళ్ల కిందట చేజారిన కప్పు, ఇప్పుడు మహిళలకు దక్కడంతో భావోద్వేగానికి గురవుతున్నాడు', 'భారత్ విజయాన్ని రోహిత్ సెలబ్రేట్ చేసుకుంటున్నాడు', 'రోహిత్ శర్మ కూడా వన్డే వరల్డ్ కప్ నెగ్గాలి', 'రోహిత్ నిజమైన జెంటిల్?మెన్' అంటూ కామెంట్లు చేస్తున్నారు.

## గేమ్‌ఛేంజర్ దీప్తి శర్మ

భారత మహిళా క్రికెట్ జట్టు చిరకాల స్వప్నం సాకారమైంది. ఆల్‌రౌండర్ దీప్తి శర్మ అద్భుత ప్రదర్శనతో భారత్ తొలిసారిగా మహిళల ప్రపంచకప్ కిరీటాన్ని కైవసం చేసుకుంది. ఆదివారం నవీ ముంబయిలో జరిగిన ఫైనల్లో భారత్, దక్షిణాఫ్రికాను ఓడించి సరికొత్త చరిత్ర లిఖించింది.? ఫైనల్‌లో ఆల్?రౌండర్ ఆటతీరుతో రాణించిన దీప్తి శర్మ ఆటను ఎంత మెచ్చుకున్నా తక్కువే అవుతుంది. టోర్నీ మొత్తంలో అద్భుతమైన ప్రదర్శన కనబర్చి గేమ్ ఛేంజర్‌గా నిలిచింది. దీప్తి టోర్నమెంట్ మొత్తంలో 215 పరుగులు చేసి, 22 వికెట్లు పడగొట్టింది. ఈ అసాధారణ ప్రదర్శనకు గాను ఆమెకు 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' పురస్కారం లభించింది. ఈ క్రమంలోనే ఆల్ రౌండర్ ప్రదర్శనతో దీప్తి కొన్ని అరుదైన రికార్డులను సొంతం చేసుకుంది. పురుషుల వరల్డ్ కప్‌లోనూ సాధ్యం కాని రికార్డును దీప్తి శర్మ సాధించి ప్రపంచ క్రికెట్ యవనికపై కొత్త చరిత్రను లిఖించింది.దీప్తి శర్మ పురుషులు, మహిళల ప్రపంచ కప్‌ల చరిత్రలో ఒకే ఎడిషన్‌లో 200కు పైగా పరుగులు, 20కిపైగా వికెట్లు సాధించిన మొట్టమొదటి క్రీడాకారిణిగా నిలిచింది. దీంతో ప్రపంచ క్రికెట్‌లో సరికొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేసింది. బౌలింగ్‌లో దీప్తి ప్రత్యర్థులను ఓ ఆటాడేసింది. కీలకమైన ఫైనల్?లో దక్షిణాఫ్రికా బ్యాటింగ్ ఆర్డర్‌ను కూల్చింది. ఏకంగా 5/39 గణాంకాలతో అదరగొట్టింది.దీంతో ప్రపంచ కప్ ఫైనల్లో ఐదు వికెట్లు తీసిన భారత తొలి మహిళగా రికార్డు సృష్టించింది. ఈ టోర్నమెంట్‌లో దీప్తి 22 వికెట్లు తీసి, ప్రపంచకప్ సింగిల్ ఎడిషన్?లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్?గా రికార్డు కొట్టింది. ఈ క్రమంలోనే శుభాంగి కులకర్ణి, నీతూ డేవిడ్ (20 వికెట్లు) రికార్డును బద్దలు కొట్టింది. అలాగే, ఓవరాల్‌గా భారత తరఫున ప్రపంచ కప్‌లో అత్యధిక వికెట్లు తీసిన వారిలో జులన్ గోస్వామి (43) తర్వాత 36 వికెట్లతో రెండో స్థానంలో నిలిచింది.ఫైనల్‌లో భారత జట్టు విశ్వవిజేత కావడంలో దీప్తి శర్మ కీలక పాత్ర పోషించింది. ఫైనల్ మ్యాచ్‌లో ఎలాంటి ఒత్తిడి లేకుండా ఒకవైపు స్కోర్‌బోర్డ్‌ను పరిగెట్టిస్తూ మరోవైపు భాగస్వామ్యాలను నిర్మిస్తూ తమ మైండ్‌తో గేమ్ ఆడింది. బ్యాటింగ్‌లో జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు జట్టుకు అండగా నిలిచి, 58 పరుగులు చేసి స్కోరు బోర్డును పటిష్టం



చేసింది. టోర్నీ మొత్తంలో 215 పరుగులు చేసింది. అందులో మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ముఖ్యంగా ఫైనల్లో ఒత్తిడిని తట్టుకొని ఆమె చేసిన 58 పరుగులు ఎంతో అమూల్యమైనవి.టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టులో స్మృతి మంధాన (45), షఫాలీ వర్మ (87) శుభారంభం ఇచ్చారు. ఆ తర్వాత, దీప్తి శర్మ (58), రిచా ఘోష్ (34) మెరుపు ఇన్నింగ్స్‌లతో భారత్ 298/7 భారీ స్కోరు సాధించింది. అనంతరం 299 పరుగుల లక్ష్య ఛేదనలో దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్ (101) అద్భుత సెంచరీతో పోరాడింది. సెమీఫైనల్లో 169 పరుగులు చేసిన వోల్వార్ట్, ఇక్కడ కూడా అదే ఫామ్‌ను కొనసాగించింది. అయితే, ఆమె సెంచరీ సాధించిన వెంటనే దీప్తి శర్మ తన 'గేమ్ ఛేంజింగ్' స్పెల్‌తో వోల్వార్ట్‌ను, ఆనర్ డెర్క్‌సెన్ (37)ను అవుట్ చేసింది. ఈ దెబ్బతో దక్షిణాఫ్రికా 246 పరుగులకే ఆలౌట్ అయింది. ఫలితంగా, భారత జట్టు తమ క్రీడా చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించి, తొలి మహిళల ప్రపంచ కప్ ట్రోఫీని గెలుచుకుంది. ఈ విజయంలో దీప్తి శర్మ ప్రదర్శన చిరస్మరణీయంగా నిలిచింది.



## ఉమెన్ ఇండియా క్రికెటర్స్ కు బీసీసీఐ భారీ నజరానా

మహిళ క్రికెట్ లో విశ్వ విజేతగా నిలిచిన క్రికెట్ టీమ్ కు రూ. 51 కోట్ల రూపాయలు ప్రైజ్ మనీ ఇవ్వబోతోంది. ఇంతటి మొత్తాన్ని పురుషుల జట్లకు కూడా ఇప్పటివరకూ బీసీసీఐ ఇవ్వలేదు. అటు, గత ఎడిషన్‌తో పోలిస్తే ఈసారి ఐసీసీ కూడా ప్రైజ్ మనీనీ దాదాపు మూడు రెట్లు పెంచింది. దీంతో మన మహిళా క్రికెటర్లు పండుగ చేసుకోబోతున్నారు. ఇదే కాదు, భారత మహిళల విజయానికి ఇంకా ఎన్నో సంస్థలు భారీగా క్యాష్ రివార్డులు అందించేందుకు ముందుకు వస్తున్నాయి.ఈ టోర్నీలో విజేత, రన్నరప్, ఇతర జట్ల కోసం మొత్తంగా ఐసీసీ 13.88 మిలియన్ డాలర్లు (రూ.123 కోట్లు) ప్రైజ్ మనీ పూల్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అంతకుముందు, వరల్డ్ కప్ టోర్నీతో పోలిస్తే ఇది 297 శాతం ఎక్కువ. ఇక విజేతకు ఇచ్చే ప్రైజ్ మనీ కూడా గతంతో పోలిస్తే 239 శాతం మేర పెరిగింది. 2023 వరల్డ్ కప్




విజేతగా నిలిచిన పురుష జట్టుకు ఇచ్చిన ప్రైజ్ మనీ కంటే ఇది అధికం. ఇక ఐసీసీ మహిళల ప్రపంచకప్ ఫైనల్‌లో భారత జట్టు చరిత్ర సృష్టించింది. శఫాలీ వర్మ అద్భుత ఆల్‌రౌండ్ ప్రదర్శనతో భారత్‌కు తొలి వరల్డ్‌కప్ టైటిల్ అందించింది. నాకౌట్ దశకు ముందు జట్టులోకి



చివరి వేళ చేర్చబడిన శఫాలీ, ఫైనల్‌లో 87 పరుగులు సాధించి, తర్వాత కీలక వికెట్లు తీసి మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పింది. ఆమెతో పాటు దీప్తి శర్మ కూడా అద్భుత ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబర్చింది.ఫలితంగా భారత్ దీర్ఘ కాలంగా ఎదురుచూస్తున్న తొలి ప్రపంచకప్ ట్రోఫీని గెలుచుకుంది. లారా వోల్వార్డ్ శతకంతో పోరాడిన దక్షిణాఫ్రికా మరోసారి రన్నరప్‌గా ముగిసింది. భారత్ తొలి బ్యాటింగ్‌లో 7 వికెట్ల నష్టానికి 298 పరుగులు చేసింది. శతకం



లేకుండా జట్టు సాధించిన మూడవ అతిపెద్ద స్కోరు ఇది. ఓపెనర్ స్మృతి మంధాన హిస్టరీ క్రియేట్ చేసింది. ఫైనల్‌లో చేసిన 45 పరుగులతో మరో అరుదైన మైలురాయిని చేరుకుంది. ఒక వరల్డ్ కప్ ఎడిషన్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా రికార్డు సృష్టించింది. ఆమె ఈ సీజన్‌లో 434 పరుగులు చేసింది. ఇంతకుముందు ఈ రికార్డు లెజెండరీ బ్యాటర్ మిథాలీ రాజ్ పేరిట ఉండేది. 2017 ఎడిషన్‌లో మిథాలీ 409 పరుగులు చేసింది.



## ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలి.





**అక్షర కలం/ నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్, 04.**

ప్రభుత్వ ఆసుపత్రి పై నమ్మకంతో వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి వారి మన్ననలు పొందాలని జిల్లా అదనపు కలెక్టర్ (ఎల్బి) సంచిత్ గంగ్వార్ వైద్య సిబ్బందికి ఆదేశించారు. మంగళవారం ధన్వాడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అన్ని రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం రోగులతో మాట్లాడి ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవల గురించి వాకబు చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని విభాగాలను చూశారు. ఓపి, మందుల నిల్వ తదితర వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత సీజన్ కు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బంది కి సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో పీ హెచ్ సీ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి చరిత్రలో చిరస్థాయిగా విటి అబ్రహం

### సిపిఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో అబ్రహంకు ఘన నివాళులు

**అక్షర కలం, మందమర్రి నవంబర్ 04:**

సింగరేణి కార్మికుల చరిత్రలో విటి అబ్రహం పేరు చిర స్థాయిగా నిలిచి ఉంటుందని భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ), సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) నాయకులు తెలిపారు. మంగళవారం సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దివంగత కార్మిక నేత విటి అబ్రహం 41వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమానాథుని సుదర్శన్ అధ్యక్షతన నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో యూనియన్ నేతలు సిపిఐ నాయకులు అబ్రహం చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం యూనియన్ కార్యాలయం నుండి పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో గల విటి అబ్రహం స్థూపం వరకు ప్రదర్శనగా వెళ్లి, విటి అబ్రహం స్థూపానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ, విటి అబ్రహం కేరళ రాష్ట్రంలో పుట్టి, జార?ండ్ రాష్ట్రంలో అండర్ మేనేజర్ గా



విధులు నిర్వహిస్తున్న సమయంలో యాజమాన్యం కార్మికులపై అణిచివేత ధోరణిని, కార్మికులను బానిసలుగా చూడటాన్ని నిరసిస్తూ, యాజమాన్యంతో పోరాడి, విధులకు రాజీనామా చేశారని, అనంతరం ఉద్యోగ రీత్యా పట్టణానికి వచ్చి, ఏఐటీయూసీ కార్యాలయంలో టైపిస్టుగా చేరి, కార్మికులకు చేరువై, కార్మికుల సమస్యలు పరిష్కరిస్తూ, అంచలంచెలుగా ఏఐటీయూసీ కేంద్ర కమిటీ సభ్యునిగా ఎన్నికై, పేద ప్రజల భూములను లాక్కున్న భూస్వాములకు ఎదురు తిరిగి భూములు ఇప్పించ్చిన ఘనత అబ్రహం దని కార్మిక వర్గానికి చేసిన సేవలను కొనియాడారు. అబ్రహం లాంటి నాయకులు ఉంటే తమ ఆటలు సాగవని భూస్వాముల గుండాలు, నక్సలైట్ల ముసుగులో నవంబర్ 4,1984న పట్టణంలోని రామన్ కాలనీలోని అబ్రహం ఇంట్లో భోజనం చేస్తున్న సమయంలో గొడ్డళ్ళు, కత్తులతో దాడి చేసి, హతమార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు అబ్రహం హత్యను నిరసిస్తూ, కార్మిక వర్గం కన్నెర్ర చేసి, సింగరేణిలో సమ్మెను సైతం చేసిందని గుర్తు చేశారు. కార్మికులు మంచి




కార్మిక నేతను కోల్పోయామని ఇప్పటికీ కార్మిక వర్గం బాధపడుతుందని, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, సాధించిన హక్కులను కార్మికులు గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు. సింగరేణి కార్మిక వర్గం ఉన్నంతకాలం విటి అబ్రహం ఆశయాలతో ముందుకు సాగుతూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శైలేంద్ర సత్యనారాయణ, ఎండి అక్బర్ ఆలీ, దాగం మల్లేష్, భీమనాథుని సుదర్శన్, సిపిఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గారాజ్, నాయకులు సోమిశెట్టి రాజేశం, కంది శ్రీనివాస్, ఇప్పకాయల లింగయ్య, పెద్దపల్లి బానయ్య, ఎగ్గెటి రాజేశ్వరరావు, ముల్కలపల్లి వెంకటేశ్వర్లు, జి సుదర్శన్ రెడ్డి, రాయబారపు వెంకన్న, ఎండి రసూల్, సిహెచ్పి శర్మ, కలవల శ్రీనివాస్, పారిపల్లి సంజీవ్ కుమార్, మర్రి కుమార్, ఆంటోనీ దినేష్, వీరన్న, అన్ని గనుల, విభాగాల నాయకులు, సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యార్థం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 04:**

రెండవ అన్నవరంగా పేరుగాంచిన జిల్లాలోని దండేపల్లి మండలం గూడెం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం ఆలయ ఈఓ శ్రీనివాస్ తో కలిసి సత్యనారాయణ స్వామిని దర్శించుకుని కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో చేపట్టిన ఏర్పాటులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయానికి దాదాపు 1 లక్ష మంది వరకు భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున పోలీసు బందోబస్తు, త్రాగునీరు, భారీకేడ్లు, ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా అగ్నిమాపక వాహనాన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. భక్తులకు అవసరమైన పూజా స్థలం, సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. అనంతరం మండలంలోని ద్వారక గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిధిలో చేపట్టిన షెడ్యూల్డ్ తెగల సంక్షేమ వసతి గృహ భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పాఠశాలను సందర్శించి తరగతి గదులు, మధ్యాహ్న భోజన నిర్వహణ, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యా బోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాలలో పూర్తి స్థాయిలో సౌకర్యాలు ఉన్నందున విద్యార్థుల సంఖ్య పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడుతూ, పాఠశాలలో అందిస్తున్న సౌకర్యాలు, విద్యా బోధన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

వివిధ ప్రాజెక్టుల కింద మిగిలిపోయిన భూసేకరణ పనులు, పునరావాస కాలనీల పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇంజనీరింగ్, రెవిన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె తన చాంబర్లో జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల కింద బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు, ఎత్తిపోత పథకాల కింద భూసేకరణ, పునరావస పనులపై సమీక్ష నిర్వహించారు. ఎత్తిపోతల పథకాల కింద భూసేకరణ, అవార్డుల జారీ, అటవీ భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారం, చెల్లింపులు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు, ఆయా ప్రాజెక్టుల ఇంజనీర్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## లోకదాలకును సద్వినియోగం చేసుకోండి : జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష




**నకిరేకల్ నియోజకవర్గం : (నవంబర్ 4) అక్షర కలం,**

ఈ నెల 15న నిర్వహించే ప్రత్యేక లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకునేలా, పరిష్కార మార్గం చూపాలని రామన్నపేట సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులతో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష సమక్షంలో సమన్వయ సమావేశం నిరహించారు. ఈ సమావేశంలో జడ్జీ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కేసులు వేగవంతంగా పరిష్కారం అయ్యేలా అన్ని విభాగాల అధికారులు, న్యాయవాదులు, సంబంధిత సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవడానికి కక్షిదారులకి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్. వేంకటేశ్వర్లు, రామన్నపేట, వలిగొండ, ఎస్ఐ లు డి.నాగరాజు, యుగేందర్ గౌడ్, నాగరాజు, తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అన్నం సేవా ఫౌండేషన్ లో అఖండ హరినామ సంకీర్తన



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



ఖమ్మం : కార్తీక పౌర్ణమి పర్వదినము శ్రీశ్రీశ్రీ అవధూతేంద్ర భక్తమండలి సమాజం శ్రీ మాన్ గొట్టిపర్తి శివాజీ గురువు భక్త బృందం అధ్వర్యంలో అన్నం సేవా ఫౌండేషన్ లో హరే రామ హరే రామ రామ రామ హరే హరే హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే అనే నామస్వరంతో అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ అండ్ ఫౌండర్ అన్నం శ్రీనివాసరావు , షేక్ నాగుల్ మీరా , ఎకో క్లబ్ ఎన్విరాన్మెంటల్ సొసైటీ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ డాక్టర్ కడవెండి వేణుగోపాల పాల్గొన్నారు .

## పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

### ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ



**అక్షర కలం, మందమర్రి నవంబర్ 04:**

ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని, అందులో భాగంగా ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగా కనీసం ఒక్క మొక్కైనా నాటి, పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని సింగరేణి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ తెలిపారు. మంగళవారం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయం ఆవరణంలో సింగరేణి ఉన్నత పాఠశాల విద్యార్థులు, అధికారులు, యూనియన్ ప్రతినిధులతో కలిసి వివిధ రకాల పూల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జిఎం రాధాకృష్ణ మాట్లాడుతూ, మానవాళి మనుగడ మొక్కల మీద ఆధారపడి ఉంటుందని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటడంతో పాటు వాటిని పరిరక్షించి, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి జా, ఈఅండ్ఎం డిజిఎం దూప్ సింగ్, ఎఫ్అండ్ఏ డిజిఎం ఆర్విఎస్ఆర్కె ప్రసాద్, సివిల్ ఎస్ఈ రాము, ఫారెస్ట్ అధికారి నవీన్ కుమార్, పర్యావరణాధికారి వెంకట్ రెడ్డి, సీనియర్ పర్సనల్ అధికారి సత్యనారాయణ, జూనియర్ ఫారెస్ట్ అధికారి ప్రవీణ్, సింగరేణి విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుడి ఆత్మహత్య



**అక్షర కలం, మందమర్రి నవంబర్ 04:**

పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఊరు రామకృష్ణాపూర్ కు చెందిన మెంగని శ్రీకాంత్ (31) అను సింగరేణి కార్మికుడు గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మంగళవారం పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం, ఊరు రామకృష్ణాపూర్ కు చెందిన మెంగని శ్రీకాంత్ కు దాదాపు 11 సంవత్సరాల క్రితం వివాహం కాగా, గత నాలుగు సంవత్సరాలుగా భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు చోటు చేసుకోవడంతో సుమారు నెల రోజుల క్రితం ఇరువురు పరస్పర అంగీకారంతో విడాకులు తీసుకున్నారు. అప్పటినుండి శ్రీకాంత్ తీవ్రమైన మానసిక కృంగుబాటుతో బాధపడుతూ ఉండేవాడు. నవంబర్ 1న రాత్రి చనిపోవాలని ఉద్దేశ్యంతో ఇంట్లో వ్యవసాయ పనుల కోసం తెచ్చి ఉంచుకున్న గడ్డి మందును తాగాడు. గమనించిన బంధువులు శ్రీకాంత్ ను వెంటనే మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అక్కడి నుండి మెరుగైన చికిత్స కొరకు హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి, చికిత్స అందిస్తుండగా చికిత్స పొందుతూ శ్రీకాంత్ నవంబర్ 3న మరణించాడు. ఈ మేరకు మృతుని బావ అప్పని ప్రవీణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పట్టణ ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## ధన్వాడలో మధ్యాహ్న భోజన సామాగ్రి పంపిణీ:



అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్, 04.

ధన్వాడ: మండల కేంద్రమైన ధన్వాడ ఎంఆర్సి కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు మధ్యాహ్న భోజన సామాగ్రిని అందించారు గాయత్రి మండలంలోని ఆయా పాఠశాలల ఏజెన్సీ నిర్వాహకులతో పాటు ప్రధానోపాధ్యాయులకు సామాగ్రిని పంపిణీ చేసి సామాగ్రిని సద్వినియోగం చేసుకొని మంచిగా ఉంచుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పాటు సిఆర్పి నారాయణ వెంకట రాములు రాఘవేంద్ర నాయుడు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన సదస్సు.

అక్షర కలం,/నారాయణపేట జిల్లా ప్రతినిధి,నవంబర్,04.

ఈ నెల 6న గురువారం మధ్యాహ్నం గం 1:00లకు ఎస్.ఆర్ .గార్డెస్ ఫంక్షన్ హాల్ నారాయణపేట, (పాత జిల్లా ఆసుపత్రి పక్కన) బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడుతుందనీ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని పూజారులు,పాస్టర్స్, ఖ్వాజీలు మరియు జిల్లా లోని ఫంక్షన్ హాల్ యజమానులు. టెంట్ హౌస్ యజమానులు. సౌండ్ సిస్టమ్స్ మరియు డీజే నిర్వాహకులు క్యాటరింగ్ యజమానులు. ప్రింటింగ్ ప్రెస్ యజమానులు మరియు ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లు అందరు కూడా ఈ అవగాహన కార్యక్రమంలో తప్పక పాల్గొనాలని కలెక్టర్ ఆదేశాలు ఇవ్వడం జరిగినది. కావున పైన పేర్కొన్న వారందరు ఈ అవగాహన సమావేశానికి తప్పక హాజరు అయ్యి విజయవంతం చేయాలని తెలియజేయనైనది.

## షీ టీమ్ తో మహిళలు, పిల్లలకు భద్రత, భరోసా

ఫోక్సో కేసులు బాలికల మిస్సింగ్ కేసులు తగ్గిద్దాం

షీ టీం ఎస్ఐ హైమ

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 04:

మహిళలు, పిల్లలకు భద్రత, భరోసా కల్పించడం కోసమే షీ టీం పనిచేస్తుందని మంచిర్యాల షీ టీం ఎస్ఐ హైమ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లోని బ్రిలియంట్ మోడల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఎస్ఐ హైమ మాట్లాడుతూ, ముందుగా జిల్లాలో ఉన్న షీ టీమ్, దాని ప్రాముఖ్యత, నిర్వహించే విధుల గురించి, మానవ అక్రమ రవాణా, ఫోక్సో చట్టాల గురించి, బాల్య వివాహాలు దాని పరిణామాల గురించి, ఈవ్ టిజింగ్, టి సేవ్ అప్లికేషన్ తదితర అంశాల గురించి, ఫోక్సో యాక్ట్, సోషల్ మీడియా, దాని పరిణామాల గురించి, సైబర్ క్రైమ్స్, సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజ రుగ్మతల గురించి, సమాజంలో జరుగుతున్న నేరాలు, వాటి నుండి ఎలా రక్షణ పొందాలి, మహిళల, పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి అవగాహన కల్పించారు. రాష్ట్రంలో అత్యధిక మైనర్ బాలికలు సరైన అవగాహన లేకపోవడం వల్ల ఇంటి నుండి వెళ్లిపోవడం జరుగుతుందని, 18 సంవత్సరాల లోపల ఉన్న బాలికలు తమంతట తాము వెళ్ళిపోయినా లేదా ఎవరైనా వారిని అపహరించిన, దానికి కారణమైన నేరస్తుడిపై ఫోక్సో కేసు నమోదు అవుతుందని వివరించారు. బాల్యవివాహాలు జరిగినట్లయితే వెంటనే చైన్ లైన్ నెంబర్ 1098 కి సమాచారం అందించాలని సూచించారు. ఎవరైనా డ్రగ్స్ సేవించిన, మహిళలను వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా రామగుండం షీ టీమ్ నెంబర్ 6303923700 కు ఫిర్యాదు చేయాలని, వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది తెలిపారు. అత్యాశకు పోయి సైబర్ క్రైమ్, ఆన్లైన్ మోసాలకు, లోన్ యాప్ లకు గురవుతున్నారని, వాటి జోలికి పోకుండా ఉండాలని సూచించారు. ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వగలరని తెలిపారు. అదే విధంగా మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే డయల్ 100కి ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు శ్రవణ్, జ్యోతి, దివ్య, భరోసా సిబ్బంది ప్రియాంక, నవ్య కృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కోలిండియా పోటీల్లో సింగరేణి ఖ్యాతిని చాటాలి

ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం కృషి

ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ

ఘనంగా ప్రారంభమైన సింగరేణి స్థాయి సాంస్కృతిక పోటీలు

అక్షర కలం, మందమర్రి నవంబర్ 04:

సింగరేణి కళాకారులు, క్రీడాకారులు కోలిండియా స్థాయిలో జరిగే క్రీడా పోటీల్లో, సాంస్కృత కార్యక్రమాల్లో పాల్గొని, సింగరేణి ఖ్యాతిని చాటాలని ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ తెలిపారు. పట్టణంలోని సీఈఆర్ క్లబ్ లో వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (డబ్ల్యుపిఎస్ అండ్ జిఏ)ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న సింగరేణి స్థాయి సాంస్కృతిక పోటీల ప్రారంభోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, సింగరేణి అధికారులు, యూనియన్ ప్రతినిధులతో కలిసి పోటీలను ప్రారంభించారు.





ఈ సందర్భంగా ముందుగా జ్యోతి ప్రజ్వల చేసి, అనంతరం నటరాజ స్వామికి పూజా కార్యక్రమం నిర్వహించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం రాధాకృష్ణ మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం కార్మికుల, ఉద్యోగుల సంక్షేమ కొరకు నిరంతరం కృషి చేస్తూ, ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుందని వివరించారు. ఉద్యోగుల ఆరోగ్య విషయంలో, శారీరక, మానసిక ఉల్లాసం కొరకు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. సింగరేణి ఏరియాలైన మణుగూరు నుండి గోలేటి ఏరియాల వరకు కంపెనీ లెవెల్ సాంస్కృతిక పోటీలు ఏరియాలో నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. కళాకారులందరూ తమ ప్రతిభ ప్రావీణ్యాలను కనబరిచి, బహుమతులు సాధించి, వారి ఏరియాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. గెలుపొందిన కళాకారులు కోల్ ఇండియా పోటీల్లో పాల్గొని, సింగరేణికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏరియా క్రీడల గౌరవ కార్యదర్శి, సీనియర్ పిఓ ఎం కార్తీక్, ఏరియాల క్రీడా సూపర్వైజర్లు డి జాన్ వెస్లీ, సిహెచ్ అశోక్, ఎం నరేందర్ రెడ్డి, పరస శ్రీనివాస్, హెచ్ రమేష్, ఏరియా క్రీడల సంయుక్త కార్యదర్శి శివకృష్ణ, అన్ని ఏరియాల కల్చరల్ కోఆర్డినేటర్లు, కళాకారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# పరమ పవిత్రం "కార్తీకం"

శివలింగాలకు అభిషేకాలు

దీపారాధనలకు ప్రత్యేకతలు

దానధర్మాలకు విశేష పుణ్యం

నేడు కార్తీక పౌర్ణమి

నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ముస్తాబైన ఆలయాలు

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

కార్తిక మాసంలో వచ్చే పున్నమి పరమ పవిత్రం. అచంచల, స్థిర భక్తి విలువను ప్రబోధిస్తుంది. ఈ పర్వదినాన్ని త్రిపుర పూర్ణిమ, దేవ దీపావళి అని కూడా అంటారు. పురాణ కథనాలను అనుసరించి కార్తికేయ తారకాసురుని సంహరించిన రోజే కార్తిక పౌర్ణమి. కార్తిక పౌర్ణమి అటు శివుడికి, ఇటు విష్ణుమూర్తికి కూడా ప్రీతిపాత్రమైన రోజు. ఈ రోజున దీపం



వెలిగిస్తే తెలిసో తెలియకో చేసిన పాపాలన్నీ హరిస్తాయంటారు. దీపావళి మొదలుకొని కార్తికం పూర్తయ్యేవరకూ భక్తి శ్రద్ధలతో చేసే దీపారాధనలు, ఉపవాస దీక్షలు, లక్ష్మీదేవి పూజలు, హరిహరుల నామస్మరణలు.. ఇలా ఎక్కడ చూసినా పండుగ వాతావరణం కనిపిస్తుంది. వెలుగులు విరజిమ్ముతూ కనిపించే దీపకాంతులు ఓ వైపు... సిరిసంపదలు ప్రసాదించమంటూ లక్ష్మీదేవికి శక్తికొలదీ చేసే పూజలు మరోవైపు... ఇలా దీపావళి అంటేనే ఓ సంబరం. నిజానికి ధనత్రయోదశి, నరకచతుర్దశి, దీపావళి అమావాస్యకు కొనసాగింపుగా కార్తికంలో వచ్చే తొలి రెండు రోజులు బలిపాడ్యమి, యమద్వితీయతో కలిపి దీపావళిని అయిదురోజుల పండుగగా చేస్తారు. క్షీరసాగరమథనం నుంచి జన్మించిన లక్ష్మీదేవిని దీపం రూపంలో పూజించడం వెనుకా ఓ కథ ప్రాచుర్యంలో ఉంది. ఒకప్పుడు దుర్వాస మహర్షి దేవేంద్రుడికి ఓ అరుదైన హారాన్ని కానుకగా ఇస్తే ఇంద్రుడు దాన్ని ఐరావతం మెడలో వేశాడట. ఐరావ ఆ హారాన్ని తొక్కడంతో ఆగ్రహించిన దుర్వాసుడు ఇంద్రుడిని శపించాడు. దాంతో దేవేంద్రుడు తన



సర్వసంపదల్నీ కోల్పోయి శ్రీహరిని ప్రార్థించాడట. అప్పుడు మహావిష్ణువు ఓ జ్యోతిని వెలిగించి మహాలక్ష్మి స్వరూపంగా భావించి పూజించమన్నాడట. ఆ పూజలకు సంతృప్తి చెందిన లక్ష్మీదేవి అనుగ్రహించడంతో ఇంద్రుడు తన సర్వసంపదలనూ తిరిగి పొందాడనేది కథ. అందుకే దీపావళి రోజున దీపాలను వెలిగించే వాటినే లక్ష్మీదేవి స్వరూపంగా పూజించే సంప్రదాయం వచ్చింది. అలాగే రాముడు సీతాదేవితో కలిసి అయోధ్యా నగరానికి తిరిగొచ్చిన రోజు కూడా ఇదే కాబట్టి.. అయోధ్యవాసులు సీతారాములను స్వాగతించేందుకు దీపాలను వెలిగించారని అంటారు. నరకాసుర సంహారం అనంతరం ఆనందపరవశులైన భూలోకవాసులు నరకచతుర్దశి, అమావాస్యను కలిపి దీపావళి పండుగగా చేసుకోవడమూ విన్నదే. నేడు కార్తీక పౌర్ణమి సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఛాయా సోమేశ్వరాలయం, పచ్చలసమేశ్వరా లయం ఇలా జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆలయాలు ముస్తాబయ్యా యి. భక్తులు నేడు ప్రత్యేక పూజలను చేయనున్నారు.

### ప్రతిరోజూ పర్వదినమే...

దీపావళి అమావాస్య తరువాతి నుంచి మొదలయ్యే కార్తికాన్ని శివకేశవులకూ కార్తికేయుడికీ ప్రీతికరమైన మాసంగా పరిగణిస్తారు. ఈ నెలలో చేసే స్నానాలూ దీపారాధనలూ ఉపవాస దీక్షలకూ విశేషమైన ఫలితం ఉంటుంది. కార్తికంలో సూర్యోదయానికి ముందు, సూర్యాస్తమయం తరువాతా తులసికోట వద్ద దీపాలను వెలిగిస్తూనే పరమేశ్వరుడిని పూజిస్తారు విష్ణుసహస్రనామాలనూ పఠిస్తారు భక్తులు. ముఖ్యంగా కార్తిక సోమవారాల్లో పరమేశ్వరుడికి చేసే అర్చనలూ అభిషేకాలూ చూసి తరించాల్సిందే. వీటితోపాటు వంశాభివృద్ధి కోసం నాగేంద్రుడిని నాగుల చవితి నాడు ఆరాధిస్తారు. ద్వాదశి నాడు తులసికీ, విష్ణుస్వరూపం భావించే ఉసిరి మొక్కకూ కలిపి తులసీ కల్యాణం చేస్తారు. దీన్నే చిలుక ద్వాదశి, క్షీరాబ్ధి ద్వాదశి అనీ పిలుస్తారు. ఆ తరువాత వచ్చే కార్తిక పూర్ణిమ నాడే పరమేశ్వరుడు త్రిపురాసురుడిని సంహరించాడట. అందుకే దీనికి త్రిపుర పూర్ణిమ అనే పేరూ ఉంది. శివరాత్రితో సమానమైన కార్తిక పూర్ణిమనాడు పరమేశ్వరుడిని ధ్యానించి, ఉపవాసం ఉండి, 365 వత్తులను వెలిగిస్తే సకల శుభాలూ కలుగుతాయని భక్తుల విశ్వాసం.

### ఉపవాసదీక్ష ఎందుకంటే...

కార్తికమాసంలో చేసే ప్రతి పని వెనుకా ఆరోగ్య రహస్యం ఉంది. ఇతర మాసాలతో పోలిస్తే కార్తికంలో రాత్రుల వ్యవధి ఎక్కువ. అతిగా తింటే అజీర్ణంతోపాటు ఇతర సమస్యలు ఎదురుకావొచ్చనే ఉద్దేశంతో మన పూర్వీకులు ఉపవాసదీక్షను ఆచరణలోకి తెచ్చారు. అయితే గర్భిణులూ, పిల్లలూ, విద్యార్థులూ అనారోగ్యంతో బాధపడేవారూ కాయకష్టం చేసేవాళ్లూ ఉపవాసం చేయకూడదని శాస్త్రాలు చెబుతున్నాయి. కాబట్టి కుదిరితే రోజంతా ఉపవాసం ఉండి సాయంత్రాలు సూర్యాస్తమయం తరువాత నక్షత్ర దర్శనం చేసుకుని దీపాలను వెలిగించి భుజించొచ్చు. దీన్నే నక్తాలని అంటారు.
అలాగే ఈ సమయంలో తెల్లవారు జామున లేచి తులసికోట వద్ద దీపాలను వెలిగించాలని చెబుతారు. చలి పెరిగే సమయం కూడా ఇదే కాబట్టి.. ప్రతిఒక్కరిలో చురుకుదనం తగ్గుతుంది. ఇలాంటప్పుడు ముడుచుకుని పడుకోవడం వల్ల మరిన్ని సమస్యలు తలెత్తవచ్చు. అందుకే తెల్లవారుజామున సూర్యోదయానికి ముందే నిద్రలేచి కుదిరితే చన్నీళ్లతో లేదా గోరువెచ్చని నీటితో స్నానమాచరించి దీపాలు వెలిగించడం వల్ల శరీరం ఉత్తేజితమవుతుంది. మానసిక ఆరోగ్యమూ సొంతమవుతుందని శాస్త్రాలు చెబుతున్నాయి.

# జిన్నింగ్ మిల్లుల యజమానులు సమ్మెకు వెళ్లొద్దు

పత్తి కొనుగోలు చేయాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిబంధనల సడలింపులు నా పరిధిలో లేవు

సమస్యలన్నింటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని వెల్లడి

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ



పత్తి రైతుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిన్నింగ్ మిల్లుల యజమానులు సమ్మెకు వెళ్లకుండా పత్తి కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. పత్తి కొనుగోలులో సిసిఐ తీసుకువచ్చిన ఎల్ 1,2 నిబంధనలు, తేమశాతం, తదితర సమస్యలతో తాము పత్తిని కొనుగోలు చేయలేమని పేర్కొంటూ జిల్లాలోని జిన్నింగ్ మిల్లుల యజమానులు ఈ నెల 6 నుండి సమ్మె దిశగా వెళ్లేందుకు జిల్లా కలెక్టర్ కు ఇదివరకే నోటీసు అందజేసిన విషయం తెలిసిందే. ఈ విషయంపై మంగళవారం జిల్లా కలెక్టర్ మార్కెటింగ్, సిసిఐ అధికారులతో పాటు, జిన్నింగ్ మిల్లుల యాజమానులతో తన ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. పత్తి కొనుగోలులో జిన్నింగ్ మిల్లులకు ఉన్న సమస్యలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఎల్ 1,2, ఎల్ 3 నిబంధన లేకుండా చూడాలని, తేమశాతంలో సడలింపు ఇవ్వాలని జిన్నింగ్ మిల్లుల యాజమాన్యం జిల్లా కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పత్తి కొనుగోలు పూర్తిగా సిసిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నందున నిబంధనల సడలింపులు తన పరిధిలో లేదని తెలిపారు.అయితే మూడు, నాలుగు రోజుల్లో ఎల్ 1, ఎల్ 2 తో పాటు, జిల్లాలోని అన్ని జిన్నింగ్ మిల్లులు ప్రారంభమవుతాయని, అప్పటివరకు సమ్మెకు వెళ్లకుండా పత్తి రైతుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని పత్తిని కొనుగోలు చేయాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఆమె సిసిఐ సీఎం డి తో ఫోన్ ద్వారా మాట్లాడారు.జిన్నింగ్ మిల్లుల యజమానుల సమస్యలన్నింటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని, సమ్మెకు వెళ్లకుండా పత్తిని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ చేసిన విజ్ఞప్తికి జిన్నింగ్ మిల్లుల యజమానులు అంగీకరించారు. పత్తి రైతులు సరైన తేమ శాతంతో జిన్నింగ్ మిల్లులకు పత్తిని తీసుకువచ్చేలా వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి మిల్లులకు పంపించే విధంగా చూడాలని ఆమె జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ ను ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్జె. శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీ రమేష్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, మార్కెటింగ్ ఏడి చాయాదేవి, సిసిఐ అధికారి నింజే, జిన్నింగ్ మిల్లుల అధ్యక్ష కార్యదర్శులు కృష్ణారెడ్డి, శ్రీధర్ రెడ్డి, జిన్నింగ్ మిల్లుల యజమానులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# చౌటుప్పల్ లోని వరద ప్రభావిత ప్రాంతాలను అధికారులు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి




**యాదాద్రి భువనగిరి, అక్షర కలం**

చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని ఊర చెరువు అలుగుబోయడంతో జాతీయ రహదారి సర్వీస్ రోడ్ పక్కన రోడ్డుపై నుంచి పారుతున్న వరద నీరు లోతట్టు ప్రాంతాలు నీట మునగకుండా వరద నీరును పరిశీలించి ,నీటిని మళ్ళించడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను అధికారులకు ఆదేశించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కామెంట్స్...**

అధిక వర్షాలతో చెరువులన్ని నిండుకుండలా మారి పడ్డ చినుకు పడ్డట్లే వరద రూపంలో కిందికి వస్తుంది చెరువులు నిండిన తర్వాత వచ్చే వరదతో గతంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ ఎడమ వైపు ఉన్న ప్రాంతమంతా వారం రోజులపాటు నీటిలోనే ఉండేది ఈ వరద ముప్పును ముందే ఊహించి వరదరాకుండా డైవర్షన్ చేసాం.. నేషనల్ హైవే అథారిటీ సర్వీస్ రోడ్ పక్కన డ్రైన్ నిర్మించడం వల్ల కాలనీలలో పడిన భారీ వర్షాల నీరు కిందికి రాకుండా డ్రైన్ అడ్డంకిగా మారింది దీంతో సర్వీస్ రోడ్డుపై వరద నీరు చేరింది విషయం తెలిసిన వెంటనే ఈ ప్రాంతాలను స్థానిక ఆర్టీవో మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించి వరద నీరు, డ్రైనేజీ నీరు ఎక్కడ కూడా నిల్వ ఉండకుండా సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని నేషనల్ హైవే అథారిటీ కేవలం రోడ్డు పైన పడిన వర్షపు నీరు వెళ్లడానికి సరిపడా మాత్రమే సైడ్ ట్రైను ఏర్పాటు చేసింది. భవిష్యత్తులో ఎంత పెద్ద వర్షం వచ్చినా కూడా ఎటువంటి వరద ఇబ్బందులు కలగకుండా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తాం అన్నారు.

## వెలిమినేడులో మహిళ అదృశ్యం:

**చిట్యాల : (నవంబర్ 4) అక్షర కలం :**



నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన మహిళ అదృశ్యం అయ్యింది .చిట్యాల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెలిమినేడు గ్రామానికి చెందిన మంకాల బుచ్చయ్య భార్య అయిన మాంకాల రేణుక (35) గత నెల 31న ఇంట్లో ఎవరికి చెప్పకుండా సాయంత్రం సమయంలో ఇంటి నుండి వెళ్లిపోయిందని, నాటినుండి మహిళను తమ బంధువుల వద్ద, తమకు తెలిసిన వారి వద్ద ఆరా తీయగా ఆచూకీ లభించకపోవడంతో మహిళ భర్త బుచ్చయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చిట్యాల. ఎస్ఐ మామిడి రవికుమార్ కుమార్ తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ..

**అక్షర కలం, నారాయణపేట, జిల్లా ప్రతినిధి, నవంబర్,04.**

తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యకార, పాడి పరిశ్రమ,క్రీడా మరియు యువజన సర్వీసుల శాఖ మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాను సారంగా చెక్కుల పంపిణీ కార్యక్రమం..



చేపట్టడం జరిగింది. నర్వ మండల కేంద్రంలోని రైతు వేదిక నందు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం చేసిన నర్వ మండల తహసిల్దార్ మల్లారెడ్డి , నర్వ మండల ఎం పి డి ఓ శ్రీనివాస్ నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ నర్వ మండలంలోని 18 గ్రామాలకు 9,911,484? తొంబై తొమ్మిది లక్షల పదకొండు వేల నాలుగు వందల ఎనభై నాలుగు రూపాయల చెక్కుల పంపిణీ. చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్వ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, చెక్కుల లబ్ధిదారులు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు..

## ప్రభుత్వ పాఠశాలలో వంట సామాగ్రి పంపిణీ:

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్, 04.**

నారాయణ పేట జిల్లా కేంద్రంలో ని నర్వ మండలంలో 20 ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన వంట సామాగ్రి రావడం అందులో భాగంగా మంగళవారం నర్వ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది.. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశానుసారంగా ఈరోజు నర్వ మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు నర్వ మండల విద్యాశాఖ అధికారి, రామ్ రెడ్డి,నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి. చెన్నయ్య సాగర్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజనం పథకం కి సంబంధించిన వంట సామాగ్రిని పాఠశాల ఉపాధ్యాయులతో కలసి పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు..




# ప్రభుత్వ ప్రోత్సాహక విధానాలతోనే అంతర్జాతీయ క్రీడా పోటీలు




తెలంగాణ ఇండియా ఇంటర్నేషనల్ చాలెంజ్ 2025




## బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభించిన క్రీడా మంత్రి వాకిటి శ్రీహరి:

**హైదరాబాద్, నవంబర్ 4:( అక్షర కలం):**

తెలంగాణ ప్రభుత్వ క్రీడా ప్రోత్సాహక విధానాల వల్లనే పలు జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు హైదరాబాద్ వేదికగా మారుతోందని రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన 'తెలంగాణ ఇండియా ఇంటర్నేషనల్ చాలెంజ్ 2025' బ్యాడ్మింటన్ పోటీలను మంత్రి శ్రీహరి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రభుత్వం క్రీడల ప్రోత్సాహక విధానాన్ని అమలు చేస్తోంది. దాని ఫలితంగా హైదరాబాద్ మాత్రమే కాకుండా తెలంగాణలోని పలు జిల్లాల్లో కూడా భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ క్రీడా టోర్నమెంట్లు నిర్వహించే ప్రణాళిక ఉంది" అని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ, "హైదరాబాద్ బ్యాడ్మింటన్ క్రీడకు హబ్ లాంటిదే. దేశానికి అనేక బ్యాడ్మింటన్ ఛాంపియన్లను అందించిన ఘనత తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీకి దక్కింది" అని అన్నారు.స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ, ఈ టోర్నమెంట్ విజయవంతంగా సాగేందుకు స్పోర్ట్స్ అథారిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని, గత రెండేళ్లలో అనేక మెగా ఈవెంట్లను విజయవంతంగా నిర్వహించిన ఘనత సంస్థకు దక్కిందని తెలిపారు.పద్మభూషణ్ పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ, "ఈ టోర్నమెంట్ నిర్వహణలో స్పోర్ట్స్ అథారిటీ అందిస్తున్న సహకారం ప్రశంసనీయం" అని అన్నారు.కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఎండీ డా. సోని బాలాదేవి, డిప్యూటీ డైరెక్టర్లు చంద్రారెడ్డి, రవీందర్, డా. రవితేజ, అనిత, సుజాత, పద్మావతి, స్పెషల్ ఆఫీసర్ భాష పి ఆర్. ఓ కాలేరు సురేష్ స్టేడియం అడ్మినిస్ట్రేటర్ కన్నం మధు, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ప్రతినిధులు యువిఎన్ బాబు, వంశీధర్, లక్ష్మణ్, కె. శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రజక వృత్తిదారులకు రక్షణ కల్పించాలి




**చిట్యాల : ( నవంబర్ 4) అక్షర కలం :**

రజక వృత్తిదారుల రక్షణ కల్పించి వారి సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావాలని రజక వృత్తిదారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పైల్ల అసత్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. మంగళవారం చిట్యాల పట్టణ కేంద్రంలో నిర్వహించిన రజక వృత్తిదారుల సంక్షేమ సంఘం మండల మహాసభ కు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో రజక వృత్తిదారుల పై నిత్యం జరుగుతున్న సామాజిక దాడులను నివారించడంలో పాలక ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని అందువల్లే నిత్యం రజక నాయి బ్రాహ్మణ వంటి వృత్తిదారులపై సామాజిక దాడులు దౌర్జన్యాలు పెరుగుతున్నాయని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అమనగంటి స్వామి, రుద్రారం పెద్దులు, అమనగట్టి నరేష్, అక్కెనపల్లి నాగయ్య, ఐతరాజు నరసింహ, అర్జున్, గోలి మహేష్, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ, దామనూరి కనకయ్య, ఐతరాజు మాధవి, సైదులు, అమరోజు రాములు, బాతరాజు జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కొరకు పూర్తి స్థాయి ఏర్పాట్లు

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 04:**

2025- 26 సంవత్సరానికి గాను వరి ధాన్యం కొనుగోలు కొరకు జిల్లాలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య ప్రకటనలో తెలిపారు. జిల్లాలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 150, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో 97, డిసిఎంఎస్ ఆధ్వర్యంలో 63, మెప్మా ఆధ్వర్యంలో 7 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో అంచనా 1 లక్ష 57 వేల 642 ఎకరాలలో వరి సాగు జరిగి 2 లక్షల 32 వేల 743 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కొరకు జిల్లాలో 58 లక్షల 18 వేల 575 గోనె సంచులు అవసరం కాగా ప్రస్తుతం 31 లక్షల 35 వేల 243 గన్ని సంచులు అందుబాటులో ఉన్నాయని, మిగతావి రవాణాలో ఉన్నాయని తెలిపారు. 6 వేల 409 టార్పాలిన్లు, 90 ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్లు, 447 తేమయంత్రాలు, 493 ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, 285 డయల్ కాలిపర్స్, 285 హస్క్ రిమూవర్స్, 48 మాన్యువల్ ప్యాడి క్లీనర్లు, 2 ప్యాడి డ్రైవర్లు మార్కెట్ శాఖ ఆధ్వర్యంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పంట పూర్తి పక్వానికి వచ్చిన తర్వాత కోసినట్లయితే నాణ్యత ప్రమాణాలకు అణువుగా ఉంటుందని, రైతులకు నష్టం ఉండదని తెలిపారు. రైతులు ప్రభుత్వ నిర్దేశిత నాణ్యత ప్రమాణాల మేరకు ధాన్యాన్ని ఆరబోసి, శుభ్రపరచి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, కొనుగోలు కేంద్రాల వద్ద వ్యవసాయ విస్తరణ అధికారులతో టోకెన్లు పొంది సకాలంలో ధాన్యం విక్రయించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో జిపిఓలు, క్లస్టర్ స్థాయిలో ప్రత్యేక అధికారులు, మండల స్థాయిలో తహశీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు, నియోజకవర్గస్థాయిలో మంచిర్యాల నియోజకవర్గానికి రాజస్వ మండల అధికారి, బెల్లంపల్లి నియోజకవర్గానికి సబ్ కలెక్టర్, చెన్నూరు నియోజకవర్గానికి ప్రత్యేక గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ లను నియమించి కొనుగోలులో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సన్న రకం వడ్లకు బోనస్ ఇస్తున్నందున అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో బృందాలను ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలు అవకతవకలు జరిగినట్లయితే సంబంధిత కేంద్రాల నిర్వహకులు, అధికారులు, రవాణా గుత్తేదారులు, సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి రెవెన్యూ రికవరీ చట్టం ద్వారా వారి నుండి నష్టాన్ని వసూలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు ధాన్యం కొనుగోలులో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నం. 1967, 1800 4250 0333 లలో, సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నం.6303928682 లో సంప్రదించవచ్చని తెలిపారు.



## మత్స్యకారులకు ఉపాధి కోసం చేప పిల్లల పంపిణీ

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 04:**

మత్స్యకారుల సంక్షేమంలో భాగంగా వారికి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం గుల్లకోట ప్రాంతంలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు బ్యాక్ వాటర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్, మండల తహశీల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 2025 - 26 సంవత్సరానికి గాను జిల్లాలో 223.93 లక్షల చేప పిల్లలు పెంచేందుకు ప్రతిపాదన సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 380 చెరువులు, రిజర్వాయర్లు ఉన్నాయని, వీటిలో 369 సీజనల్ చెరువులలో 115.65 లక్షల 35- 40 మిల్లీమీటర్ల సైజు గల చేప పిల్లలు, 5 పేరినియల్, 6 రిజర్వాయర్లలో 108.28 లక్షల 80- 100 మిల్లీమీటర్ల సైజు గల చేప పిల్లలను వదలడం కొరకు నిర్ణయించడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గంలో 51.58 లక్షల ఉచిత చేప పిల్లలు పంపిణీ చేయడం జరుగుతుందని, 15 నుండి 20 రోజులలో కార్యక్రమాన్ని పూర్తిచేసే విధంగా రూట్ మ్యాప్ తయారుచేసి ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గుల్లకోట ప్రాంతంలో మంగళవారం 24 లక్షల 42 వేల చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. చేపలపై ఆధారపడిన మత్స్య సొసైటీలు, మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు మొబైల్ చేపల విక్రయ వాహనాలను నడిపించేందుకు ప్రోత్సహించడం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరి, మార్చి 2026 నాటికి చేప పిల్లలు వృద్ధి చెందుతాయని, దాదాపు 1 వేయి మంది చేపలు పట్టేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లాలో వినియోగంతో పాటు ఎగుమతి చేసేందుకు సరిపడా చేపల అభివృద్ధి జరుగుతుందని, ప్రణాళిక ప్రకారం సకాలంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం గుల్లకోటలో లక్ష్మీ ప్రసన్న గ్రామ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం వరి ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని తెలిపారు. జిల్లాలో 345 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్న రకం వడ్లకు గత సంవత్సరం మాదిరిగా మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి 20 టార్పాలిన్ కవర్లను అందించడం జరిగిందని, ఎవరికైనా రానట్లయితే మార్కెటింగ్ అధికారుల సమన్వయంతో టార్పాలిన్ కవర్లను పొందాలని, అకాల వర్షాల నుండి ధాన్యం తడవకుండా కాపాడాలని తెలిపారు. ఒకవేళ ధాన్యం తడిచినట్లైతే వెంటనే తమకు సమాచారం అందించాలని, డ్రయ్యర్స్, క్లీనర్స్ సరిపడా అందుబాటులో ఉన్నాయని, వాటిని వినియోగించి ధాన్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేసేందుకు పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టడం జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ మౌలిక వసతులు కల్పించడంతో పాటు ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, గోనె సంచులు, టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# డిఈఈటి యాప్ డౌన్లోడ్ చేసుకోండి ..బి రాహుల్

**అక్షర కలం /భద్రాచలం**



భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం జిల్లా ప్రజలు మీకు తెలిసిన నిరుద్యోగ యువతీ యువకులను గుర్తించి తెలంగాణ ప్రభుత్వం వారి డిఈఈటి యాప్ ను ప్లే స్టోర్ ద్వారా వారి యొక్క ఫోన్ లో డౌన్ లోడ్ చేసుకొని రిఫరల్ కోడ్ :జె ఎస్ బి సి యం అని టైప్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోమని సలహా అందించి వారు రిజిస్ట్రేషన్ చేసుకునేలా అవగాహన కల్పించాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యాప్ లో దాదాపు తొమ్మిది వందల కంపెనీలు డిఈఈటి యాప్ ద్వారా ఉద్యోగావకాశాలు కల్పించడానికి రిజిస్టర్ చేసుకున్నాయని ఆయన అన్నారు. కావున నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరనీ ఆయన తెలుపుతూ ఇంకా ఏమయినా సమాచారం కోసం ఐ.టి.డి.ఏ,భద్రాచలం లోని రూమ్ నంబర్ పదమూడు భవిత సెల్ నందు సంప్రదించ గలరని ఆయన పేర్కొన్నారు.

# నైపుణ్య మార్పిడితో ఉమ్మడి పురోగతికి అడుగులేద్దాం:

### ఐటీ, ఫార్మా, క్రీడల్లో సహకారానికి 'తెలంగాణ' సంసిద్ధం

### స్టార్టప్స్ కు మార్గ నిర్దేశం... జీనోమ్ వ్యాలీని సందర్శించండి

### క్యూబా రాయబారితో భేటీలో మంత్రి శ్రీధర్ బాబు పిలుపు:



**హైదరాబాద్:నవంబర్ 4, ( అక్షర కలం):**

ద్వైపాక్షిక సహకారం ద్వారా నైపుణ్యాలను పరస్పరం ఇచ్చిపుచ్చుకొని ఉమ్మడి పురోగతి వైపు కలిసి అడుగేద్దామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. 'తెలంగాణ %-% క్యూబా' మధ్య సత్సంబంధాలను పెంపొందించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. క్యూబా రాయబారి జువాన్ కార్లోస్ మార్సన్ అగులేరా, ఫస్ట్ సెక్రటరీ మిక్కీ డియాజ్ పెరెజ్ తో ఆయన మంగళవారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. బయో టెక్నాలజీ, ఫార్మా, హెల్త్ కేర్, ఐటీ, ఏఐ, ఇన్నోవేషన్, అగ్రికల్చర్, సస్టైనబుల్ ఫార్మింగ్, స్పోర్ట్స్ ఎక్స్ లెన్స్, కల్చర్ తదితర అంశాల్లో ద్వైపాక్షిక సహకారం నైపుణ్య మార్పిడికి(% గల అవకాశాలపై చర్చించారు. అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున చేస్తున్న కృషిని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. టీ-హబ్, టీ-వర్క్స్, వీ-హబ్ ద్వారా క్యూబా స్టార్టప్స్ కు మార్గనిర్దేశం చేసేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందన్నారు. ఏఐ ఆధారిత డయాగ్నోస్టిక్స్, ఫార్మా రీసెర్చ్, పబ్లిక్ హెల్త్ డేటా తదితర అంశాల్లో సహకారం అందిస్తామన్నారు. ప్రపంచంలోని టాప్- 7 లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో ఒకటిగా నిలిచిన 'జీనోమ్ వ్యాలీ'ని సందర్శించాలని క్యూబా ప్రతినిధులను ఆహ్వానించారు. బాక్సింగ్, అథ్లెటిక్స్ లో క్యూబా నైపుణ్యాన్ని తెలంగాణకు అందించాలని కోరారు. నూతన ఆవిష్కరణలు, ఇన్నోవేషన్ డ్రివెన్ ప్రోగ్రెసివ్ విధానాలను అవలంభిస్తున్న తెలంగాణ లాంటి రాష్ట్రాలతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని క్యూబా రాయబారి జువాన్ కార్లోస్ మార్సన్ అగులేరా పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఇన్వెస్ట్ మెంట్ అండ్ ప్రమోషన్ సెల్ డైరెక్టర్ మధుసూదన్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ ఫౌండేషన్ పాల్గొన్నారు.

# పోలీసులకు రివార్డ్ అందించిన: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ .

**అక్షర కలం/ నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 04.**

జిల్లాలో నిషేధిత మత్తు పదార్థాల సరఫరా పై గట్టి పర్యవేక్షణలో భాగంగా ఇటీవల




గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి పెద్ద మొత్తంలో గంజాయి స్వాధీనం చేసుకొని నిందితులను జైలుకు పంపిన మక్తల్ సర్కిల్, టాస్క్ ఫోర్స్ పోలీసు అధికారులు సిబ్బందిని మక్తల్ సీఐ రామ్ లాల్, ఎస్సై లు, పురుషోత్తం, ఎస్ ఎం నవీద్, హెచ్ సి గోప్యనాయక్, పిసి లు రాఘవేందర్, రామస్వామి, అశోక్ కుమార్, శ్రీకాంత్, భాను, లను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ గారు అభినందించి రివార్డ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... మత్తు పదార్థాలు జిల్లాలో పూర్తిగా అరికట్టడం మా ప్రధాన లక్ష్యం అని గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయి. పోలీసు అధికారులు కఠిన చర్యలు తీసుకోవడంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలి అని తెలిపారు. పోలీసులు కష్టపడి బాగా పని చేస్తే రివార్డులు అవే వస్తాయి అని ఆలాగే నిబద్ధతతో పనిచేయాలని, ప్రతి పోలీసు సభ్యుడు ప్రజల రక్షణకు కట్టుబడి ఉండి మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు నల్లపు లింగయ్య, మహేష్ లు ఉన్నారు.



# కాంగ్రెస్ హత్యా రాజకీయాలను నిరసించండి

### సిపిఎం మండల కార్యదర్శి "కే నరేంద్ర"

**అక్షర కలం/ కారేపల్లి:**





సిపిఎం ఉమ్మడి రాష్ట్ర మాజీ కమిటీ సభ్యులు, రైతు సంఘం నాయకులు సామినేని రామారావుని పాతర్లపాడులో కాంగ్రెస్ రౌడీ మూకలు హత్య చేయడం నిరసిస్తూ కాంగ్రెస్ హత్య రాజకీయాలకు నిరసించాలని సిపిఎం సింగరేణి మండల కార్యదర్శి కే నరేంద్ర పిలుపునిచ్చారు. సామినేని రామిని రామారావు హత్యను ఖండిస్తూ కాంగ్రెస్ హత్య రాజకీయాలను నిరసిస్తూ సిపిఎం సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రదర్శన, కారేపల్లి సెంటర్లో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కె నరేంద్ర మాట్లాడుతూ పాతర్లపాడు లో మృదుస్వభావి అజాతశత్రువు ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజలను చైతన్య పరుస్తూ గ్రామ అభివృద్ధికి డివిజన్ జిల్లా రాష్ట్రస్థాయిలో రైతు, ప్రజా సమస్యలపై పోరాటానికే 55 సంవత్సరాల సుదీర్ఘ జీవితాన్ని అంకితం చేసిన 75 సంవత్సరాల వృద్ధుడని కూడా చూడకుండా అతికిరాతకంగా కత్తులతో పొడిచి నరికి చంపటం కాంగ్రెస్ వారి అమానవీయతకు నిదర్శనమని కె నరేంద్ర పేర్కొన్నారు. హత్య జరిగి ఐదు రోజులు కావస్తున్న ఇంతవరకు నిందితులను పట్టుకోకపోవడం ఉపముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర నియోజకవర్గం లో కాంగ్రెస్ వారి గుండా గిరికి ప్రతిపక్షాలపై కక్ష సాధింపుకు ముఖ్యంగా సిపిఎం పై అక్క సుకు నిదర్శనమని విమర్శించారు. మధిర నియోజకవర్గంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఇది మూడో హత్య అని విమర్శించారు. నిందితులను వెంటనే అరెస్టు చేయాలని పోలీసు వారిని ఆదేశించినట్లు రామారావు కుటుంబానికి న్యాయం చేస్తామని, ఆదుకుంటామని చెప్పిన భట్టి విక్రమార్క మాటలు వట్టివేనని విమర్శించారు. ఇంత అభివృద్ధి చెందిన కాలంలోనూ ఇలాంటి హత్య రాజకీయాలు జరగడం హేయమని వీటిని రూపుమాపాల్సిన బాధ్యత ప్రభుత్వం ముఖ్యంగా ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పై ఉన్నదని లేనియెడల మదిర నియోజకవర్గంలో శాంతిభద్రతల సమస్యగా మారవచ్చని ఆదిలోనే తుంచాల్సింది పోయి నిందితులను శిక్షించడంలో హత్యకు కారకులైన వారు గ్రామంలోనే తిరుగుతున్న అదుపులోకి తీసుకోకపోవడం కాంగ్రెస్ ద్వంద్వ నీతికి నిదర్శనమని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పోలీసులు నిందితులను శిక్షించకపోతే ఆందోళనలను ఉధృతం చేస్తామని నరేంద్ర హెచ్చరించారు.

**సిపిఎం నిరసనకు బీఆర్ఎస్ సంఘీభావం**

కాంగ్రెస్ హత్య రాజకీయాలకు నిరసనగా సిపిఎం సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రదర్శన నిరసన కార్యక్రమానికి బి.ఆర్.ఎస్. సంఘీభావం తెలిపింది ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు ముత్యాల సత్యనారాయణ, మాజీ జడ్పిటిసి వాంకుడోత్ జగన్ కారేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ మంగీలాల్ తదితరులు పాల్గొని మాట్లాడుతూ సామాన్యుని రామారావుపై సామినేని రామారావు హత్య దుర్మార్గమని రాష్ట్రములో శాంతిభద్రతల మృగ్యానికి నిదర్శనమని దోషులను వెంటనే పట్టుకొని శిక్షించాలని బిఆర్ఎస్ ఈ మధ్య రాజకీయాలను ఖండిస్తుందని మాట్లాడారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కమిటీ సభ్యులు ఉసిరికాయలపల్లి మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్, డివిజన్ కమిటీ సభ్యురాలు కొండబోయిన ఉమావతి, సీనియర్ నాయకులు తలారి దేవప్రకాష్, కరపడి సీతారాములు, తుమ్మోజు రామ్మూర్తి,ముక్క సీతారాములు, కరపటి రాంబాయమ్మ, మండల కమిటీ సభ్యులు సురబాక ధనమ్మ, రేగళ్ల మంగయ్య, పండగ కొండయ్య, జి వెంకన్న, అజ్మీరా శోభన్ బాబు, కల్తీ రామచంద్రయ్య, పాపినేని నాగేశ్వరరావు,తేజావత్ చందర్ తదితర నాయకులు మరియు సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

# భట్టి నియోజకవర్గంలోనే హత్యలు

**సామినేని హంతకులను కాపాడే రీతిలో విచారణ**

**ప్రధాన పదవుల్లో విక్రమార్క ఉన్న ప్రతిసారీ ఇదేతీరు**

**రాజకీయ హత్యగా పేర్కొనటంలో పోలీసుశాఖ నిరాసక్తత**

**ం సార్, మేడం చూసుకుంటారనే**

**ధైర్యంతోనే హత్యలు, అరాచకాలు**

**నిందితులను వదిలి బాధితులను ఇబ్బంది**

**పెట్టే రీతిలో ఎంక్వైరీ**

**న్యాయబద్ధ విచారణ సాగకపోతే పోలీసు**

**కార్యాలయాల ముట్టడి**

**ఐదు రోజులైనా నిందితులను తేల్చటంలో సీపీ తాత్సారం**

**రామారావు హత్య కేసు విచారణ సాగుతున్న తీరుకు**

**నిరసనగా ఖమ్మంలో సీపీఐ(ఎం) ప్రదర్శనలో పార్టీ రాష్ట్ర**

**కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని, నున్నా**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏ నియోజకవర్గంలో లేని హత్యల పరంపర కేవలం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న మధిరలోనే ఎందుకు కొనసాగుతోందని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి, చింతకాని మండలం పాతర్లపాడుకు చెందిన సామినేని రామారావు హత్య జరిగి ఐదురోజులు అవుతున్నా నిందితులను తేల్చటంలో పోలీసుశాఖ, సీపీ నిర్లక్ష్యం వహిస్తున్నాడని ధ్వజమెత్తారు. హంతకులను కాపాడే రీతిలో విచారణ సాగుతోందని ఆరోపించారు. నిందితులను వదిలి బాధితులను ఇబ్బంది పెట్టే రీతిలో ఎంక్వైరీ ఉందన్నారు. రాజ్యాంగ బద్ధంగా, న్యాయబద్ధంగా విచారణ సాగకపోతే పోలీసు కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. రామారావు హత్యకేసు విచారణ సాగుతున్న తీరుకు నిరసనగా సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కమిటీ, ఖమ్మం రూరల్ మండల కమిటీల ఆధ్వర్యంలో నగరంలో మంగళవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. స్థానిక పాతబస్టాండ్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ వైరా రోడ్డుమీదుగా జడ్పీ సెంటర్ వరకు సాగింది. ఈ సందర్భంగా పార్టీ ఖమ్మం డివిజన్ కార్యాదర్శి వై. విక్రమ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో పార్టీ జిల్లా కార్యదర్శి మన్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేశ్తో కలిసి పోతినేని సుదర్శన్ రావు మాట్లాడారు.ఓ మంచి విప్లవకారుడైన రామారావును అక్టోబర్ 31వ తేదీన హత్యచేశారని తెలిపారు. మధిర నియోజకవర్గంలో కొనసాగుతున్న హత్యల పరంపరలో భాగంగా కాంగ్రెస్ గూండాలు కుట్ర పన్ని హత్యచేశారన్నారు. ఈ హత్య జరిగె ఇప్పటికీ ఐదురోజులు అవుతోందని, ఘటన చోటుచేసుకోగానే పోలీసు క్లూస్ టీంలు, డాగ్ స్క్వాడ్లు: వచ్చాయని, సీపీ సునీల్ దత్ వచ్చి కేసును వెంటనే ఛేదిస్తామన్నారు. ఈ కేసు విషయంలో పోలీసుశాఖ వ్యవహరిస్తున్న తీరు అత్యంత దుర్మార్గంగా ఉందని విమర్శించారు.'నిందితులు ఫలానా వాళ్లు... వాళ్లను పట్టుకుని శిక్షించండి' అని రామారావు భార్య స్వరాజ్యం స్వయంగా పిటీషన్ ఇచ్చారని తెలిపారు. రామారావు గారి భార్య నిందితులు ఎవరని పేర్కొన్నారో.... వారందరూ గ్రామంలోనే ఉన్నారని చెప్పారు. కానీ పోలీసు విచారణ రామారావు కుటుంబంపై సాగుతోందా? లేక నేరస్తులను పట్టుకోవాలనే రీతిలో విచారణ చేస్తున్నారా? అని ప్రశ్నించారు. పోలీసుశాఖ వ్యవహరించే తీరు ముద్దాయిలను కాపాడే పద్ధతిలో ఉందన్నారు. భట్టి ఎప్పుడైతే ప్రధాన పదవుల్లోకి వస్తారో... అప్పుడు మధిర నియోజకవర్గంలో కాంగ్రెస్ గూండాలు ప్రజా నాయకులను చంపివేయటమే లక్ష్యంగా పనిచేస్తున్నారని ధ్వజమెత్తారు. పందిళ్లపల్లిలో అలవాల శ్రీనివాస్, గోవిందాపురం (ఎల్)లో ఎర్రబోయిన నాగేశ్వరరావు, ఇప్పుడు పాతర్లపాడులో సామినేని రామారావును అలాగే చంపివేశారన్నారు. పోలీసులు వ్యవహరిస్తున్న తీరుకు ... జరుగుతున్న హత్యలకు.. భట్టి విక్రమార్క పవర్లోకి రావడానికి మధ్య విడదీయరాని బంధం ఉందన్నారు. సీపీ సునీల్ దత్ దీనిని రాజకీయ హత్యగా పరిగణించడానికే సుముఖంగా లేరన్నారు. రాజకీయ హత్యగా పేర్కొనాలని ఎవరంటే.. వారిని ముద్దాయిగా చేస్తామని సీపీ హెచ్చరిస్తున్న తీరు అభ్యంతరకరం



అన్నారు. హత్య జరిగి ఐదురోజులైంది... మీరూ వచ్చారు.. మీ కుక్కలు వచ్చాయి... మీ క్లూస్ టీంలు వచ్చాయి కదా..? ఏమి చేశారు ఇప్పటి వరకు... ఫలానా వాళ్లు ముద్దాయంటే వారిని అరెస్టు చేస్తామంటారా? అని నిలదీశారు. ' అధికార యంత్రాంగం ఉంది కదా... భట్టి విక్రమార్క ఉపముఖ్యమంత్రిగా ఉన్నారు కదా.. ఆయన మధిరకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు కదా... అక్కడి విచారణ పద్ధతిలో ఎంక్వైరీ చేస్తాం... పోలీసు పద్ధతిలో కాకుండా కాంగ్రెస్ రీతిలో నిర్వహిస్తాం.. నేరాన్ని తెలుసుకునే పద్ధతిలో విచారణ చేయమని' సీపీ గారు చెప్పండని ప్రశ్నించారు. పోలీసువారు అలాగే విచారిస్తే ప్రజలే విచారిస్తారు... వారే దోషులను తేల్చుతారు... శిక్షిస్తారు... జాగ్రత్త అని హెచ్చరించారు. ఎందుకు మీరు విచారణను కాలేజీలు, స్కూళ్లు, ప్రిన్సిపాళ్లు, బంధువులు, రామారావు కుటుంబానికి ఎందుకు పరిమితం చేస్తున్నారని ప్రశ్నించారు.

**దొంగలకు సద్దులు మోసే పద్ధతిలో విచారణ**

దొంగలకు సద్దులు మోసే పద్ధతిలో విచారణ సాగుతోందని పోతినేని ధ్వజమెత్తారు. న్యాయమైన, రాజ్యాంగ పద్ధతిలో విచారణ చేస్తే సరేసరి... లేదంటే సీపీఐ(ఎం) సహించదని హెచ్చరించారు. "భట్టి విక్రమార్కను హెచ్చరిస్తున్నాం. మీరు ఉపముఖ్యమంత్రి అయిన తర్వాత మధిర నియోజకవర్గంలోనే హత్యలు ఎందుకు జరుగుతున్నాయో సమాధానం చెప్పాలి?, నేరస్తులు స్పష్టంగా చెబుతున్నారు... మాకు సారున్నారు... మాకు మేడం ఉన్నారు.. ఏమి చేసినా సార్, మేడం చూసుకుంటారు... అట్లాగే చూసుకుంటారా? హత్యలు, రౌడీయిజం, గూండాయిజం, అన్యాయం చేసినవాళ్లను ఇలాగే చూసుకుంటామంటే చెప్పండి... అప్పుడు ఎలా చూసుకోవాలో మేము కూడా చూసుకుంటాం... రాజ్యాంగబద్ధమైన పద్ధతుల్లో ఉండాలి తప్ప, చూసుకోవాలనే పద్ధతుల్లో మేము లేము చూసుకోవాల్సి వస్తే మాకూ చేతనవుతుంది. ఎట్లా చూసుకోవాలో.. చూసుకోవడానికి సిద్ధపడే పద్ధతిలో మేము లేం. కానీ అదే తప్పనిసరైతే తప్పక చూసుకుంటాం..." అని పోతినేని హెచ్చరించారు. పోలీసు యంత్రాంగం వెంటనే అప్రమత్తమై చర్యలు తీసుకోకపోతే ఇది ఇక్కడికే పరిమితం కాదన్నారు. మొత్తం పోలీసు కార్యాలయాలను ముట్టడిస్తామని సూచించారు. దోషులను తేలేదాకా... సరిగ్గా దోషులను నిర్ధారించి శిక్ష వేసే వరకూ ఆందోళనలు కొనసాగుతాయని, రామారావుకు విప్లవ జోహార్లు తెలుపుతూ ముగించారు.

**అధికార పార్టీ హంతకులను తప్పించే యత్నం: నున్నా నాగేశ్వరరావు**

అధికార పార్టీకి చెందిన హంతకులను కేసు నుంచి తప్పించే ప్రయత్నం జరుగుతోందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. ఈ హత్యకు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. హత్యలను ఆపు చేయించకపోతే మూల్యం తప్పదన్నారు. విచారణ ప్రారంభం కాకముందే రాజకీయ హత్య కాదు అని సీపీ ఎలా అంటారని ప్రశ్నించారు. హత్య, మాఫియా రాజకీయాలను ఖండించాలని పిలుపునిచ్చారు. హంతకులను పట్టుకునే దాకా సీపీఐ (ఎం) నిద్రపోదు అన్నారు. ఉద్యమాలతోనే సమాధానం చెబుతామన్నారు. హత్యా నిందితులు మీ పక్కనే ఎందుకు తిరుగుతున్నారని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేశ్ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి పద్మ, వన్టౌన్, టూటౌన్, త్రీటౌన్, ఖానాపురం హవేలీ, రఘునాథపాలెం, ఖమ్మం రూరల్ మండలాల కార్యదర్శులు నాగుల్ మీరా, బోడపట్ల సుదర్శన్, భూక్యా శ్రీనివాసరావు, దొంగల తిరుపతిరావు, ఎస్. నవీన్రెడ్డి, ఊరడి సుదర్శన్రెడ్డి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మీరాసాహెబ్, సంద్ర ప్రసాద్, మెరుగు సత్యనారాయణ, మెరుగు రమణ, బండారు రమేశ్, ఎంఏ జబ్బార్, తుమ్మా విష్ణు పాల్గొన్నారు.



# రిటైర్డ్ ఉద్యోగుల చలో హైదరాబాద్ విజయవంతం చేయాలి...



అక్షర కలం నాగార్జునసాగర్

రాష్ట్రవ్యాప్తంగా పెన్షనర్ల సమస్యల పరిష్కార సాధనకై ఈనెల ఏడవ తేదీన తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం నాడు సంఘం బాధ్యులు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగులు మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నా చౌక్ లో సమస్యల సాధన కోసం ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పి. నారాయణ రెడ్డి, నరసింహారెడ్డి, కేశవరెడ్డి, ఇంద్రారెడ్డి, ఎం. సీత కళ్యాణి, ఈశ్వరయ్య, సాంబశివరావు, కే. బాలాజీ, సి హెచ్. రవి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 6న పత్తి కొనుగోలు స్లాట్ బుకింగ్ చేసుకోవద్దు....



అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

గురువారం నాడు మార్కెట్ యార్డుకు పత్తి తీసుకొని రావద్దు

ఖమ్మం జిల్లాలో 242 మంది రైతుల నుంచి 478 మెట్రిక్ టన్నుల పత్తి కొనుగోలు



## పత్తి కొనుగోలుపై మార్కెట్ కమిటీ చైర్మన్లు, జిన్నింగ్ మిల్ యాజమాన్యం, సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

నవంబర్ 6న పత్తి కొనుగోలు స్లాట్ బుకింగ్ చేసుకోవద్దని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. కలెక్టరేట్ లో మంగళవారం పత్తి కొనుగోలు పై మార్కెట్ కమిటీ చైర్మన్లు, జిన్నింగ్ మిల్ యాజమాన్యం, సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 242 మంది రైతుల నుంచి 478 మెట్రిక్ టన్నుల పత్తి ఇప్పటి వరకు కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. నాణ్యమైన పత్తి మద్దతు ధరపై కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపు మేరకు గురువారం నవంబర్ 6వ తేదీన బంద్ పాటిస్తున్న నేపథ్యంలో రైతులు యాప్ లో నవంబర్ 6వ తేదీన పత్తి అమ్మకం కోసం సిసిఐ కేంద్రాలలో స్లాట్ బుకింగ్ చేసుకోవద్దని, అదే విధంగా ఖమ్మం, ఏన్కూరు మార్కెట్ యార్డులకు పత్తి తీసుకొని రావద్దని రైతులను కోరారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహారావు, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బి. గంగారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ లు, కాటన్ అసోసియేషన్ ప్రతినిధులు, సీసీఐ ప్రతినిధులు, వ్యవసాయ శాఖ ఏడిఏ వాసవి రాణి, ఆరెంపుల జి.ఆర్.ఆర్. కాటన్ ఇండస్ట్రీస్ గోదవర్తి శ్రీనివాస్, తిరుమలాయ పాలెం శ్రీ భాగ్యలక్ష్మి కాటన్ మిల్ కృష్ణమూర్తి, తల్లాడ స్టేబుల్ రిచ్ కాటన్ ఇండస్ట్రీస్ దర్గయ్య, మధిర మంజిత్ కాటన్ ప్రైవేట్ లిమిటెడ్ రాందేవ్ శర్మ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# రేషన్ షాపులో సన్న బియ్యం తో పాటు, బ్యాగులు పంపిణీ .



అక్షర కలం/ నారాయణపేట జిల్లా ప్రతినిధి,నవంబర్, 04.

నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలోని రేషన్ డీలర్ షాపుల్లో ప్రజలకు సన్న బియ్యం ప్రజా ప్రభుత్వం పేరుతో సన్న బియ్యం తీసుకెళ్లే ప్రజలకు ఈరోజు గ్రామంలో నీ రేషన్ డీలర్ షాపుల్లో బ్యాగుల పంపిణీ చేశారు కోటకొండ మాజీ సర్పంచ్ జయలక్ష్మి, మాజీ ఎంపీటీసీ కే శ్రీనివాస్, మాజీ సర్పంచ్ వెంకట్ రాములు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్ల రాజు ప్రభంజన్ , సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు రేషన్ డీలర్ షాపుల్లో ఇంటికి ఒక రేషన్ కార్డు చొప్పున , ప్రతి లబ్ధిదారునికి బ్యాగులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు, ప్రజలు కూడా ప్రభుత్వం ఇస్తున్న సన్న బియ్యాన్ని ఇంటికి తీసుకెళ్లాలని పక్కదారి పట్టించే విధంగా ఉండొద్దని ప్రజలకు వారు సూచించారు, క్రమంలో రేషన్ డీలర్ సుధాకర్, సిపిఎం పార్టీ నాయకులు దస్తప్ప,మాజీ వార్డు మెంబర్ చెవుల మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

# కరుడు గట్టిన అంతరాష్ట్ర దొంగను పట్టించిన సీసీటీవీ కెమెరా : శ్రీ కె శివరాం రెడ్డి, డీఎస్పీ నల్గొండ

అక్షరకలం నల్లగొండ

వన్ టౌన్ పరిధిలో వారం క్రితం జరిగిన మూడు వేరు వేరు కేసులలో సిసిఎస్ టీమ్ మరియు వన్ టౌన్ సిబ్బంది కలిసి అంతరాష్ట్ర దొంగ పట్టుబడి, అరెస్టు మరియు రిమాండ్‌సుమారు రూ. 12లక్షల విలువ గల 6 తులాల బంగారం, 35 తులాల వెండి, ఒక బైక్ స్వాధీనం

నేర రహిత సమాజ ఏర్పాటు లో సీసీటీవీ కెమెరా కీలకం అని మరోసారి నిరూపణ

నల్గొండ జిల్లాను నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యం తో జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్, ఐపిఎస్ గారు “నేను సైతం మరియు కమ్యూనిటీ సీసీటీవీ” కార్యక్రమాల ద్వారా ప్రతి గ్రామంలో, వార్డ్ లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యంగా దొంగతనాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాలని కోరడం జరిగింది.తేదీ 25.10.2025 రోజు శాంతి నగర్ లో నివాసం ఉండే జెర్రిపోతుల రవి, వయసు 35, వృత్తి. పంచాయతీ సెక్రటరీ, రాత్రి. 7 గంటలకు ఇంటికి తాళం వేసి, ఊరికి వెళ్లి తిరిగి ఉదయం వచ్చేసరికి తాళం పగలగొట్టి, బీరువా ఓపెన్ చేసి దానిలో ఉన్న బంగారు,వెండి ఆభరణాలు కొంత నగదు దోచుకెళ్లారని పిర్యాదు ఇవ్వడం తో వన్ టౌన్ పీఎస్ ఇన్స్పెక్టర్ రాజ శేఖర్ రెడ్డి కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టడం జరిగింది. ఈ క్రమంలో పిర్యాదిదారుడి ఇంటి పక్కన స్థానికుడు ఏర్పాటు చేసుకున్న సీసీటీవీ కెమెరాను పరిశీలించగా, గతంలో పలు దొంగతనాలు చేసిన కరుడు గట్టిన అంతరాష్ట్ర దొంగ మరియు పాత నేరస్తుడు అయిన రుద్రాక్షి శ్రీను అని తెలిసింది. వెంటనే జిల్లా ఎస్పీ గారు, డీఎస్పీ కె శివరాం రెడ్డి గారికి ఆదేశాలు ఇస్తూ, %ఎెం% బృందాన్ని, వన్ టౌన్ సిబ్బందిని సమాయత్తం చేయడం జరిగింది. ఈ రోజు ఉదయం మునుగోడు రోడ్ లో వెహికల్ చెకింగ్ చేస్తుండగా, అనుమానాస్పదంగా బైక్ పై పారిపోతున్న ఒక వ్యక్తిని టీమ్ మరియు వన్ టౌన్ పోలీసులు పట్టుబడి చేసి విచారించగా

నేరస్తుడి వివరాలు రుద్రాక్షి శ్రీను. బిక్షం , వయస్సు.30సం, ఓ సి సి .వంట మాస్టర్, కులం. ఎస్టి ఎరుకుల, ఆర్ /ఓ . జి యడవెల్లి, కనగల్, ప్రస్తుతం గోల్ంక, అంబర్‌పేట్, హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. లి క్రైమ్ నెంబర్ .309/25 యూ /ఎస్ 331(2), 305(ఎ ) బి ఎన్ ఎస్ ఆఫ్ నల్గొండ వన్ టౌన్ పీఎస్ లితాను గతంలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ లోని పలు పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారు 40 వరకు దొంగతనాలు చేసి ఇటీవల తిరుపతి జైలుకు వెళ్లి, తన ప్రవృత్తి మార్చుకోకుండా తిరిగి పదిహేను రోజుల క్రితం బయటకు వచ్చాడని, తేదీ 25.10.2025 రోజు నల్గొండ పట్టణంలోని శాంతి నగర్ లోని ఒక ఇంటి లో దొంగతనం, పక్కనే ఇంటి ముందు పార్క్ చేసిన ఒక బైక్ దొంగతనం మరియు దేవరకొండ రోడ్ లోనీ కనక దుర్గా కాలనీలో మరొక ఇంట్లో దొంగతనం చేసిన నేరాలు (3) ఒప్పుకొని, దొంగిలించిన సొత్తు, బైక్ ను చూపించగా వాటిని స్వాధీనం చేసుకుని నేరస్తుడు అయిన రుద్రాక్షి శ్రీను ను జ్యుడీషియల్ కస్టడీ నిమిత్తం రిమాండ్ కి తరలించనైనది.




# లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయింపు..

అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

రఘునాథపాలెం మండలం చిమ్మపూడి అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్యూటర్ ర్యాండ మైజేషన్ ద్వారా అలాట్ చేసిన అదనపు కలెక్టర్





అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఆన్ లైన్ ర్యాండమైజేషన్ ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పారదర్శకంగా లబ్ధిదారులకు కేటాయింపు చేశామని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా అలాట్ చేసి మాట్లాడుతూ, నేడు జరిగిన అలాట్ మెంట్ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో నిర్మించిన 48 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు గతంలోనే లబ్దిదారుల ఎంపిక పూర్తి చేశామని, ప్రస్తుతం ఎంపిక చేసిన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు జరుగుతుందని, ఏ లబ్దిదారుడికి ఏ నెంబర్ ఇండ్లు కేటాయించాలనే అంశం పూర్తి పారదర్శకంగా ఎటువంటి పైరవీలు లేకుండా ఆన్ లైన్ ద్వారా కేటాయించామని అన్నారు. ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఆర్ఐ వహీద్, ఈడిఎం దుర్గా ప్రసాద్, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వనజీవి రామయ్య.. సినిమా షూటింగ్ ప్రారంభోత్సవానికి ఎంపీ రఘురాం రెడ్డికి ఆహ్వానం

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి రామయ్య జీవిత చరిత్ర ఆధారంగా ప్రముఖ నటుడు బ్రహ్మాజీ ప్రధాన పాత్రలో తెరకెక్కనున్న సినిమా షూటింగ్ ప్రారంభోత్సవానికి రావలసిందిగా కోరుతూ..ఆ చిత్రం బాధ్యులు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డిని ఆహ్వానించారు. చిత్ర దర్శకులు వేముగంటి, ఖమ్మం నగరానికి చెందిన ఈ మూవీ మ్యూజిక్ డైరెక్టర్ బల్లేపల్లి మోహన్ మంగళవారం హైదరాబాద్ లోని ఎంపీ నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈనెల 21వ తేదీన బల్లేపల్లి లోని నేచర్ వ్యాలీలో జరిగే షూటింగ్ ఆరంభ వేడుకకు తప్పక హాజరు కావాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. లక్షలాది మొక్కలు నాటి, వాటి సంరక్షణకు జీవితాన్ని అంకితమిచ్చిన గొప్ప వ్యక్తి వనజీవి రామయ్య జీవిత చరిత్ర ఆధారంగా సినిమా అంటే.. భావితరాలకు స్ఫూర్తి నింపేలా ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# భద్రాద్రి బ్లడ్ సెంటర్ ను ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



అక్షర కలం /భద్రాచలం

భద్రాచలం అంబేద్కర్ సెంటర్లో, ఓంకార్ ప్లాజా మూడోవ ఫ్లోర్ నందు భద్రాద్రి బ్లడ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఎమ్మెల్యే చేతుల మీదగా రిబ్బన్ కటింగ్ చేసి భద్రాద్రి బ్లడ్ సెంటర్ ను ప్రారంభించారు వెంకట్రావు మాట్లాడుతూ నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతం కావడంతో చికిత్స నిమిత్తం వచ్చే ప్రజలకు రక్తం అందుబాటులో ఉండడం కొరకు ఏర్పాటు చేసిన భద్రాద్రి బ్లడ్ సెంటర్ నిర్వాహక్కులను అభినందించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, పట్టణ ప్రముఖులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కాలేజీ విద్యార్థులు ఇంటి బాట

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్

అక్షర కలం /భద్రాచలం

భద్రాచల పట్టణంలో ప్రైవేట్ విద్యాసంస్థలు, రాష్ట్రవ్యాప్త బందులో భాగంగా భద్రాచలంలో కూడా బందు చేయడం జరిగినది. ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్స్ బకాయిలను విడుదల చేయాలని లేనియెడల మంత్రుల ఇళ్లను ఎమ్మెల్యేల ఇల్లనుముట్టడిస్తామనిఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రవీందర్ హెచ్చరించారు. ప్రైవేట్ విద్యా సంస్థలు బంద్ చేయటం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థులకు న్యాయం జరిగేంతవరకు పోరాడుతామని ఆయన అన్నారు. గత ప్రభుత్వం లాగానే ఈ ప్రభుత్వం కూడా విద్య వ్యతిరేక దిశగా తీసుకెళ్తుందని అన్నారు. ప్రైవేటు యాజమాన్యాలకు ఇచ్చినటువంటి టోకెన్ల నిధులు కూడా ఇవ్వలేదని కాలేజీ యాజమాన్యాలు అందోలనకు దిగాయని, దీని వల్ల విద్యార్థులు చాలా నష్టపోతారని. ఆవేదన వ్యక్తం చేశారు. ఉపముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోక పోవడం మరో మార్గం లేక సమ్మలోకి ప్రైవేట్ యాజమాన్యాలు ఫీజు బకాయిలు అడిగితే ప్రభుత్వ విజిలెన్స్ విచారణకు ఆదేశించడం బాధాకరమని పేదల అండగా ఉండాల్సిన ప్రభుత్వం విజిలెన్స్ పేరుతో బెదిరించడం సరికాదు ఏదేమైనా కాలేజీ ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను దుర్వినియోగం చేసామని ప్రభుత్వం భావిస్తే దానికి కారణం కాలేజీ యజమాన్యాలు కాదు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు జారీ చేసిన తహసిల్దార్లే కారణం ప్రభుత్వం వారిని కూడా బాధ్యులను చేయాలని కొప్పుల రవీందర్ డిమాండ్ చేశారు. సిబ్బందికి జీతాలు కూడా ఇచ్చుకోలేని దుస్థితిలో




విద్యా సంస్థల యాజమాన్యాలు ఉన్నాయని అలాంటి పరిస్థితుల్లో న్యాయమైన విద్య ఎలా సాధ్యమని ప్రశ్నించారు కొత్త ప్రభుత్వం ఏర్పడడానికి రెండేళ్ల పాటు ఎలాంటి ఒత్తిడి లేకుండా ఓపిక పట్టమని చెప్పారు కాలేజీ యజమానులకు ఇది జీవన్మరణ సమస్య అని అన్నిటికి సిద్ధమయ్యే సమ్మెకు దిగామని పేర్కొన్నారు. స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి అని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారు హామీ ఇచ్చినట్టుగా తక్షణమే పన్నెండు వేల కోట్లు నిధులను విడుదల చేయాలి. విద్యార్థులు ఎస్ఎఫ్ఐ తో కలిసి పోరాటాలకు సిద్ధపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ యాజమాన్యం, అధ్యాపక బృందం, విద్యార్థులు సాయి, సురేష్, దీపక్, వెంకట్, లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

# జోరు వానలో "పోరు"

## బకాయిలు చెల్లించకుంటే ఉద్యమం తీవ్రతరం

### టిపిడిపిఎంఏ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి






**అక్షరంకలం: నల్లగొండ జిల్లా ప్రతినిధి, నవంబర్, 4**

రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న నాలుగు సంవత్సరాల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని టిపిడిపిఎంఏ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం మహాత్మా గాంధీ యూనివర్సిటీ వద్ద తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ నాయ కులు ప్రభుత్వంపై నిరసన కార్యక్రమని నిర్వహించారు. నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయకపోవడంపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడం వలన రాష్ట్రంలోని ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాలల నిర్వహణ కష్టసాధ్యమైందని, సిబ్బందికి జీతాలు చెల్లించడంలో కూడా సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. తక్షణమే బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో టీపీడీపీ ఎమ్‌ఏ నాయకులు అధ్యక్షులు నాగేందర్ రెడ్డి, హనుమంతు యాదవ్, సుభాష్ రెడ్డి, టెద్ల ధనుంజయ, ఎం. వెంకట్ రెడ్డి, ఇతర మేనేజ్‌మెంట్ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలను అంధకారంలో నెట్టివేస్తున్న ప్రభుత్వం

### ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని మంత్రి కార్యాలయం ముందు ధర్నా

### బకాయిలు విడుదల చేయకుంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను, మంత్రులను అడ్డు కుంటాం

### ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మం పాటి శంకర్

**అక్షరకలం: నల్లగొండ జిల్లా ప్రతినిధి, నవంబర్, 4**

విద్యార్థులకు ఇవ్వాల్సిన బత్తాయి పద్ద ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, లేదంటేకాంగ్రెస్ ఎమ్మెల్యేలను, మంత్రులను అడ్డు కుంటామని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మం పాటి శంకర్, జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఇవ్వవలసిన స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలపై రాష్ట్ర క్యాబినెట్ లో చర్చించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు రావలసిన రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం కఠినాత్మకంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. విద్యార్థుల పై కపట ప్రేమ చూపిస్తా కేవలం హంగులు ఆర్భాటాలకే రాష్ట్ర ప్రభుత్వం పరిమితమవుతూ విద్యార్థులను పట్టించుకోకుండా వదిలేసిందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా 8 వేల కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దింపేవరకు




పోరాటాలతో ముందుకు కొనసాగుతామని అన్నారు. రాష్ట్రంలో ఒకవైపు ప్రవేట్ కళాశాలలు రియంబర్స్మెంట్ కోసం బంద్ నిర్వహిస్తుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కళాశాలలను బ్లాక్ మెయిల్ చేయిస్తూ విజిలెన్స్ దాడులు నిర్వహిస్తూ ప్రైవేట్ కళాశాలలను వేధిస్తున్న పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా ఉందని మండిపడ్డారు. కనీసం విడుదల చేయవలసిన స్కాలర్షిప్, ఫీజు రేయింబర్స్మెంట్ ని విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలను చిక్కుల్లో పెట్టే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వ చేస్తుందని ఆరోపించారు. ఉన్నత చదువులకు వెళ్లే విద్యార్థులకు కళాశాలలో సర్టిఫికెట్లు ఇవ్వలేని పరిస్థితి ఉందని, విద్యా వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా అణిచివేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సోయి తెచ్చుకొని విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను విడుదల చేసి విద్యార్థులను, ప్రవేట్ యజమాన్యాలను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉందని అన్నారు. విడుదల చేయని యెడల స్థానిక మంత్రులను, ఎమ్మెల్యేలను ఎక్కడికి అక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఆఫీస్ బేరర్స్ కుర్ర సైదా నాయక్ , కోరే రమేష్, బుడిగ వేంకటేష్, ముస్కు రవిందర్, మారుపాక కిరణ్, మూడవత్ జగన్ నాయక్, సైఫ్, నవదీప్, న్యూమన్, రియాజ్, సాయి, వెంకట్, అఖిల్, మహేష్ బాబు, కార్తీక్, సంపత్, వర్షిత్, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో బెల్ట్ షాపుల జోరు

### గల్లికి రెండు మూడు బెల్ట్ షాపులు..

### జాతీయ రహదారిపై డాబాలు

### పట్టించుకోని ఎక్సైంజ్ అధికారులకు...

**అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్,04.**

ధన్వాడ : ధన్వాడ మండలంలో విచ్చలవిడిగా డాబాలు బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. గ్రామంలో గల్లీకి ఒకటి, రెండు బెల్ట్ షాపులు చెప్పున ఉన్నాయి. గ్రామంలో మద్యం విక్రయాలు అధికంగా జరగడంతో మందుబాబులకు అడ్డాగా మారాయి. ఉదయం నుండి రాత్రి వరకు మద్యం అమ్మకాలు జోరుగా సాగడంతో దాబాల్లో బెల్ట్ షాపుల్లో మద్యం ఏరులై పారుతుంది. బెల్ట్ షాప్‌లు లేవని అధికారులు చెబుతున్నా అది లెక్కల వరకే పరిమితం అవుతున్నాయి. బెల్ట్ షాపుల నిర్వాహకులకు హద్దు లేకుండాపోతుంది. ఫలితంగా వారి వ్యాపారం మూడు క్వార్టర్లు.. ఆరు బీర్లుగా కొనసాగుతోంది. ఎనీ టైమ్ మద్యంగ్రామాల్లో అనాధికారకంగా ఏర్పాటు చేసుకున్న బెల్ట్ షాపులు అర్ధరాత్రి వరకు అందుబాటులో ఉంటున్నాయి. గ్రామాల్లో కూలీ పనులు చేసుకునే నిరుపేదలు బెల్ట్ షాపులకు అలవాటుపడి కనీసం కూలి పనులకు పోకుండా నిత్యం మద్యం మత్తులో ఉంటున్నారు. మండలంలో ఉన్న రెండు మద్యం షాపుల నుండి మద్యం కొనుగోలు చేసి ఇళ్లలోకి తీసుకొని వెళ్ళి ఒక మద్యం బాటల్ పై ఎమ్మార్పీ కంటే రూ.50 అదనంగా వసూళ్లు చేస్తున్నారు. సంబంధిత అధికారులు వసూళ్ల మత్తులో ఉండటంతో పట్టించుకోవడంలేదని పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. గల్లీకి ఒక బెల్ట్ షాప్ ఉండడంతో మహిళలు భయాందోళనకు గురవుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి జాతీయ రహదారిపై డాబాలు గల్లీలో బెల్ట్ షాపులు తీసి వేయాలని మహిళలు కోరుతున్నారు.




## ఇస్లాంపూర్ పశు ఆరోగ్య ఉపకేంద్ర భవనాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన డాక్టర్ లింగమూర్తి....

### - లింగమూర్తి అభినందించిన జిల్లా అధికారులు లయన్స్ లీడర్స్...

**మెదక్, నవంబర్ 04 (అక్షర కలం):-**

మెదక్ జిల్లా తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామంలోనీ పశు ఆరోగ్య ఉపకేంద్ర భవనానికి రంగులు వేసి, బోర్డ్, చార్టర్ బోర్డ్ వ్రాపియడం తోపాటు 4 ఆఫీస్ కుర్చీలను ఆ శాఖ అసిస్టెంట్ పశువైద్యాధికారి లయన్ డాక్టర్ లింగమూర్తి తన జన్మదిన సందర్భంగా 20వేల రూపాయలు జీతం డబ్బులు హెచ్చించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. పాత పాడు బడిన భవనం ను కొత్త హంగులతో నూతన ఒరవడి తో తీర్చిదిద్దిన డాక్టర్ లింగమూర్తి నీ జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య, ఏడి తిరుపతి, డాక్టర్ లక్ష్మీశ్రీ తోపాటు లయన్స్ క్లబ్ ఇంటర్ నేషనల్ 320డి సిద్దిపేట రీజియన్ చైర్మన్ లయన్ సంజయ్ గుప్త లు మంగళవారం పశు ఆరోగ్య ఉపకేంద్ర భవనాన్ని పరిశీలించి లింగమూర్తి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య, ఏడి తిరుపతి, డాక్టర్ లక్ష్మీశ్రీ, డాక్టర్ లింగమూర్తి, రీజియన్ చైర్మన్ లయన్ సంజయ్ గుప్త, రీజినల్ కో ఆర్డినేటర్ లయన్ శ్రీనివాస్ గుప్త, ప్రోగ్రామ్ చైర్మన్ లయన్ తాడురీ కృష్ణారెడ్డి, లీడర్ షిప్ చైర్మన్ లయన్ బుడ్డ భాగ్యరాజ్, లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, జోన్ చైర్మన్ లయన్ ఆకుల సుఖేందర్, చేగుంట క్లబ్ శంభుని శ్రీనివాస్, నాగరాజు, బ్రహ్మచారి, సంజీవ్, రామచంద్రం, నాగరాజు, రవి, పశువైద్య సిబ్బంది చిరంజీవి పాల్గొన్నారు.

## తెలంగాణ శాసన సభ ప్రాంగణములో , తెలంగాణ శాసన మండలి భవనం పునర్నిర్మాణ పనులను తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నేడు పర్యవేక్షించారు.

అక్షరకలం హైదరాబాద్

ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అతి త్వరలోనే శాసన మండలి భవన ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగనుంది. ,తెలంగాణ లేజిస్లేచర్ సెక్రెటరీ డా. నరసింహా చార్యులు, ఆర్%డ%బి , అగాఖాన్ సంస్థ, మరియు తదితర అధికారులతో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జరుగుతున్న పనులపై నేడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ" రాబోయే సమావేశాలు అసెంబ్లీ పక్కనే ఉన్న ఈ భవనంలోనే నిర్వహించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉందన్నారు. శాసన మండలి నూతన సమావేశ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని అతి త్వరలోనే నిర్వహించాలని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి సూచించారని , తాజాగా ఇప్పటి వరకు పూర్తి అయిన పనుల గురించి సీఎం ఆరా తీశారని , ఖచ్చితంగా శాసన మండలి సమావేశాలు పాత భవనంలోనే నిర్వహించాలని వారు ఆదేశించారని తెలిపారు. పనులలో ఎలాంటి జాప్యం చేయకుండా , వేగం పెంచాలని , త్వరగా భవనాన్ని పూర్తి చేసి శాసన మండలి అధికారులకు అప్పగించాలని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు .



## నాయి బ్రాహ్మణులకు ప్రత్యేక గుర్తింపు గౌరవం ఉండాలి

### - నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక నగర అధ్యక్షులు యలమందల జగదీష్

### - నాయి బ్రాహ్మణుల ప్రతి షాపుకి రేట్ల పట్టిక, ఐడి కార్డులు పంపిణీ

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం: తరతరాలుగా సమాజ సేవే లక్ష్యంగా కులవృత్తిని నమ్ముకుని పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులకు ప్రత్యేక గుర్తింపు గౌరవం ఉండాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక నగర అధ్యక్షులు యలమందల జగదీష్ అన్నారు. ఖమ్మం నగరంతో పాటు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయి బ్రాహ్మణులకు తన సొంత ఖర్చులతో ఏర్పాటుచేసిన ఐడి కార్డులతో పాటు రేట్ల పట్టికను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ మాట్లాడుతూ.. నాయి బ్రాహ్మణులు తమ కులవృత్తిని కాపాడుకుంటూ సమాజంలో గౌరవంగా ఉండేందుకు ఐకమత్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనాదిగా వస్తున్న కులవృత్తిని సమాజ సేవలో భాగంగా జీవనోపాధి కొరకు మాత్రమే నాయి బ్రాహ్మణులు పనిచేస్తున్నారని స్పష్టం చేశారు. కానీ ఆర్థిక సంపాదనే ధ్యేయంగా కొన్ని కార్పొరేట్ శక్తులు నాయి బ్రాహ్మణుల చేతుల్లో ఉన్నటువంటి కులవృత్తులను కొల్లగొట్టి, వ్యాపారం ఎవరైనా ఎక్కడైనా చేయవచ్చు అనే కుటిల బుద్ధితో వ్యాపారాలు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాయని వాటన్నింటినీ ఎదుర్కోవటానికి నాయి బ్రాహ్మణులు సిద్ధంగా ఉండాలని గుర్తు చేశారు. కార్పొరేట్ శక్తులు చేసేది వ్యాపార దృక్పథమే కానీ సమాజానికి మేలు చేసేదిగా ఉండదని,



ప్రజలు కూడా గమనించాలని పేర్కొన్నారు. నాయి బ్రాహ్మణులు ప్రతి కార్యాన్ని కూడా స్వయాన ఇంటికి వెళ్లి సేవలు అందిస్తారని అందుకే నాయి బ్రాహ్మణులకు సమాజంలో గుర్తింపు, గౌరవం ఉంటుందని తెలియజేశారు. అనంతరం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ లో ఉన్న నాయి బ్రాహ్మణ సోదరులందరికీ షాపు షాపుకి రేట్ల పట్టిక, షాపులలో పనిచేసే వారికి యలమందల జగదీష్ తన సొంత ఖర్చులతో ఏర్పాటుచేసిన సంఘ ఐడీ కార్డ్స్ ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు యలమందల జగదీష్ ను సంఘ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నంద్యాల నరసింహారావు, నగర ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు, సంఘ సభ్యులు, నగర ఉపాధ్యక్షులు శ్రీరాముల విజయ్, నగర సహాయ కార్యదర్శి సురభి సందీప్, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి, వరంగల్ క్రాస్ రోడ్డు అధ్యక్షులు మాదాపూర్ సైదులు, ప్రధాన కార్యదర్శి శ్రీరాముల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని అన్ని జిన్నింగ్ మిల్లుల ద్వారా పత్తి కొనుగోళ్లు చేయాలి

### జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను.


**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి,నవంబర్, 04**

నారాయణ పేట జిల్లాలోని అన్ని జిన్నింగ్ మిల్లులలో సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారా పత్తి కొనుగోలు చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను సూచించారు. తెలంగాణ కాటన్ జిన్నింగ్ మిల్లుల సంఘం ఈ నెల 6 మార్కెట్ యార్డులలో మిల్లులు మరియు ప్రైవేట్ కొనుగోళ్లను మూసివేయాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో నారాయణ పేట జిల్లా లోని జిన్నింగ్ మిల్లుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం 7 జిన్నింగ్ మిల్లులు ఉన్నాయని, వాటిలో ఇప్పటివరకు 5 మిల్లులలో సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారా పత్తి కొనుగోళ్లు జరుగుతున్నాయని, పత్తి రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మిగతా 2 మిల్లులలో కూడా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి పత్తిని కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ సీసీఐ సంస్థ ప్రతినిధులను కోరారు. దీనిపై స్పందించిన సీసీఐ జిల్లా ప్రతినిధులు తమ ఉన్నతాధికారుల కు సమాచారం ఇస్తామని, తప్పనిసరిగా మిగతా రెండు మిల్లులలో కూడా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. జిల్లా వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తి వస్తుందని, కపాస్ కిసాన్ యాప్ లో కూడా మొన్నటి వరకు 12 క్వింటాళ్ల లెక్కనే చూపించిందని, కానీ తాజాగా 12 క్వింటాళ్ల కు బదులు కేవలం 7 క్వింటాళ్ల లెక్క చూపుతోందని ఇది అటు రైతులకు, ఇటు పత్తి రైతులకు సమస్య గా మారిందని మిల్లర్లు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కొనుగోళ్లలో స్లాట్ బుకింగ్ పద్ధతిని కూడా ఎత్తివేయాలని మిల్లర్లు కోరారు. స్పందించిన రెవెన్యూ కలెక్టర్ అది కేంద్రం పరిధిలోని వ్యవహారమని ఏమీ చేయలేమని, కానీ ఈ సీజన్ లో కపాస్ కిసాన్ మొబైల్ యాప్, స్లాట్ గురించి జిల్లా రైతులకు అవగాహన కల్పిస్తే, వచ్చే సీజన్ లో రైతులకు స్లాట్ బుకింగ్ ఇంకా సులువు అవుతుందన్నారు. రైతులు మంచి నాణ్యత గల పత్తిని ఆరబెట్టుకొని 8% నుండి 12 తేమ శాతం ఉండేలా సి. సి. ఐ కొనుగోలు కేంద్రాలకు తీసుకొని వచ్చి మద్ధతు ధర పొందాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, సిపిఓ యోగానంద్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారిని బాలామణి, అగ్నిమాపక శాఖ అధికారి సురేష్ రెడ్డి, ఎస్.ఐ. గాయత్రి, సీసీఐ ప్రతినిధులు అనూప్ మిశ్రా, శ్రీనివాస్ రావు, మార్కెట్ కార్యదర్శి భారతి, సూపర్ వైజర్ లక్ష్మణ్, మిల్లర్లు శ్రీనివాస్, పవన్ లాహోటీ, తమన్న, రాహుల్ జై, ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ లో ఊపందుకున్న ఇంటింటి ప్రచారం....





**కొల్చారం, నవంబర్ 04( అక్షర కలం):-**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా ఇంటింటి ప్రచారం ఊపందుకుంది . జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఇంటింటి ప్రచారంలో భాగంగా ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు , ఎంపీ సురేష్ షేట్కర్, తో ఎక్స్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ మొహి నుద్దీన్ కలిసి మంగళవారం ఉదయం జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ సురేష్ సెట్కర్ ఎక్స్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ మొహియుద్దీన్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పథకాలను ఓర్వలేక కల్లబొల్లి మాటలు చెప్పుకుంటూ ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్, పార్టీకి చెప్పు పెట్టు లాగా నవీన్ యాదవ్ ను జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించడం ఖాయమని ఆయన అన్నారు. ప్రచారంలో భాగంగా వివిధ హోదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గుబులు రేపుతున్న వింత వాతావరణం...

### అప్పుడే వాన... వెనువెంటనే ఎండ... అయోమయంలో అన్నదాతలు...



**కొల్చారం, నవంబర్ 04( అక్షర కలం):-**



అల్పపీడనం ప్రభావం, వింత వాతావరణం రైతుల గుండెల్లో గుబులు రేపుతోంది. పంట చేతికి అందుతున్న తరుణంలో కురుస్తున్న అకాల వర్షాలు అన్నదాతలను కలవర పెడుతున్నాయి. బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం ప్రకటించిన నేపథ్యంలో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొల్చారం మండలంలో వరి పంటల కోతలు పూర్తి కాక పోవడంతో కేంద్రాల్లో విక్రయించుకునేందుకు పొలాల్లో, రోడ్లపై ఆరబెట్టుకొని ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో అప్పుడే వర్షం కురుస్తుండడం, వెనువెంటనే ఎండ కాయడంతో అన్నదాతలు అయోమయంలో పడి ఆందోళన చెందుతు న్నారు. అంతేకాకుండా ఒకచోట వర్షం కురిస్తే, మరోచోట ఎండగా ఉండడంతో రైతన్నలకు దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. వర్షం కురియగానే కుప్పలు చేసి చేసి పెట్టగా, మరుక్షణం ఎండాకాయడంతో ఏం చేయాలో రైతులు తికమక పడుతున్నారు. చేతికొచ్చిన పంట నోటికందే సమయంలో వరుణుడు తమపై ప్రతాపం చూపుతున్నాడని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నవీన్ యాదవ్ కి మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న తెలంగాణ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్:

**హైదరాబాద్: అక్షరకలం నవంబర్ 4,**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా యూసుఫ్‌గూడ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గారికి మద్దతుగా, హస్తం గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ప్రచారంలో పాల్గొన్నారు. డోర్ టూ డోర్ ప్రచారం చేస్తూ ప్రజా సంక్షేమ పాలన అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీని, అభ్యర్థి నవీన్ ను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఆమెతో పాటు మంత్రి



పొన్నం ప్రభాకర్ , స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి ,ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి ~ార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ , ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పశువులు ఆరోగ్యంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోండి....






### - గుండ్రెడ్డిపల్లి లో విజయవంతంగా ఉచిత పశు వైద్య శిబిరం....

**మెదక్, నవంబర్ 04( అక్షర కలం):-**

పశువులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే వాటి పట్ల ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం అని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య తెలిపారు. మంగళవారం ఇంటర్ నేషనల్ లయన్స్ క్లబ్స్ 320 డి డిస్ట్రిక్ట్ సెక్రెటరీ ఫర్ వెటర్నరీ క్యాంప్స్ లయన్ డాక్టర్ లింగమూర్తి జన్మదినం సందర్భంగా గుండ్రెడ్డిపల్లి లో ప్రోగ్రామ్ చైర్మన్ లయన్ తాడురీ కృష్ణారెడ్డి ఏర్పాటు చేసిన ఉచిత మేఘా పశు వైద్య శిబిరం ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పశువులకు శుభ్రమైన నీరు అందించడం, పచ్చి మేత ఇవ్వడం, వేడి వాతావరణంలో నీడ కల్పించడం, వ్యాధులను నివారించడానికి టీకాలు వేయించడం, మరియు వ్యాధులు సోకితే వెంటనే ఇతర ఆరోగ్యకరమైన పశువుల నుండి వేరుచేయడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. పశు సంరక్షణ అనేది ప్రతి రైతు బాధ్యత అని పశువుల గురించి రైతు కుటుంబాలు పూర్తి అవగాహనతో ఉండి పశువుల ఆరోగ్యాన్ని కాపాడాలని అన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ సిద్దిపేట రీజియన్ చైర్మన్ లయన్ సంజయ్ గుప్త మాట్లాడుతూ నేటి బర్త్ డే బాయ్ డిస్ట్రిక్ట్ సెక్రెటరీ లయన్ డాక్టర్ లింగమూర్తి తన జన్మదిన సందర్భంగా ప్రతి సంవత్సరం నవంబర్ 5వ తేదీన తన ఒక నెల జీతం డబ్బులు హెచ్చించి పశువులకు బల సంవర్ధక మందులు రైతులకు అందించి వాటిని ఎలా ఎప్పుడూ ఉపయోగించాలో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం తూప్రాన్ సీనియర్ పశు వైద్య అధికారి డాక్టర్ లక్ష్మీశ్రీ మాట్లాడుతూ పశువులను పెంచడం తోపాటు వాటి సంరక్షణ అనేది చాలా ముఖ్యమైన పాత్ర అని అన్నారు. వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే పశువైద్యుడిని సంప్రదించాలనీ సూచించారు. అనంతరం తూప్రాన్ లయన్స్ క్లబ్ లీడర్ షిప్ చైర్మన్ లయన్ బుడ్డ భాగ్యరాజు మాట్లాడుతూ పశువులకు ఎల్లప్పుడూ శుభ్రమైన, స్వచ్ఛమైన నీరు అందుబాటులో ఉంచాలన్నారు. నీటి తొట్టెలను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలన్నారు. పశువులకు పచ్చి మేతతో పాటు ఎండు మేత కలిపి అందించాలన్నారు. ప్రతిరోజూ పశువులకు అవసరమైన మొత్తంలో దాణా ఇవ్వాలన్నారు. పశువులకు అవసరమైన వ్యాక్సిన్లు, టీకాలు సకాలంలో వేయించాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ తిరుపతి, ప్రోగ్రామ్ చైర్మన్ లయన్ తాడురి కృష్ణారెడ్డి, రీజియన్ చైర్మన్ లయన్ సంజయ్ గుప్త, రీజినల్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ గుప్త, జోన్ చైర్మన్ లయన్ ఆకుల సుఖేందర్, లీడర్ షిప్ చైర్మన్ లయన్ బుడ్డ భాగ్యరాజు, సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, చేగుంట లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ శంభుని శ్రీనివాస్, సెక్రెటరీ నాగరాజు, లయన్ బ్రహ్మాచారి, లయన్ సంజీవ్, లయన్ రామచంద్రం, లయన్ నాగరాజు, లయన్ రవి, పశు వైద్య సిబ్బంది రాజిరెడ్డి, రవి, చిరంజీవి, రామస్వామి, అశోక్, రమేష్, కృష్ణ, రామకృష్ణ, నిషారొద్దిన్, శ్రీనివాస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యతో పాటు సృజనాత్మకత అవసరం

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### అవగాహన కార్యక్రమం ప్రారంభం

### 50 శాతం ఫీజు కట్టలేని నిరుపేద విద్యార్థులకు ఫీజు చెల్లిస్తామని వెల్లడి

### ఇంటర్, టెన్త్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కోరుకున్న చోటుకు విమాన ప్రయాణం

**అక్షరకలం: నల్లగొండ జిల్లా ప్రతినిధి, నవంబర్,4**



విద్యార్థులకు అకాడమిక్ విద్యుత్ తో పాటు, ఒకేషనల్ కోర్సులు, సృజనాత్మకత అవసరమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాలలు 9,10 తరగతి చదువుతున్న విద్యార్థులకు ఒకేషనల్ కోర్సులలో శిక్షణ ఇవ్వడంలో భాగంగా ముందుగా వాటిపై అవగాహన కల్పించి అనంతరం సెట్విన్ ఆధ్వర్యంలో స్వల్పకాలిక వృత్తులపై శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని రాంనగర్ లో ఉన్న అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో ఒకేషనల్ ట్రైనింగ్ పై విద్యార్థినిలకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మారుతున్న సాంకేతికతను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులను చదువుతోపాటు, ఒకేషనల్ కోర్సులలో అభివృద్ధి పరచాల్సిన అవసరం ఉందని, అంతేకాక వారికి క్రియేటివిటీ కలిగించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇంజనీరింగ్, మెడిసిన్ లలో సైతం కొత్త టెక్నాలజీ అభివృద్ధి కావడం వల్ల అనేక మార్పులు చేసుకుంటున్నాయని, భవిష్యత్తులో పోటీ పరీక్షలు ఎదుర్కొనేందుకు ఇవి విద్యార్థులకు బాగా ఉపయోగపడతాయని, అందువల్ల వీటిని దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ , కేజీబీవీ కళాశాలలు, పాఠశాలల్లో చదివే ఇంటర్, 9, 10 తరగతుల విద్యార్థులకు బ్యాచులవారిగా సెట్విన్ ద్వారా ఒకేషనల్ శిక్షణ పై వారి విద్యాసంస్థల్లోనే శిక్షణ ఇస్తామని తెలిపారు. సెట్విన్ ద్వారా ఇచ్చే కోర్సులలో వెబ్ ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటిఫికేషన్, ఎడ్యుకేషనల్, టెక్నికల్ కోర్సులు ఎన్నో ఉన్నాయని తమ అభ్యర్థన మేరకు సెట్విన్ మొత్తం ఫీజులో సగం ఫీజు రాయితీగా ఇవ్వనుందని, తక్కిన 50 శాతం ఫీజును కూడా కట్టలేని నిరుపేద విద్యార్థులకు జిల్లా యంత్రాంగా తరపున ఫీజు చెల్లిస్తామని తెలిపారు. సెట్విన్ ద్వారా వారంలో నాలుగు రోజులు ఓకేషనల్ కోర్సులపై శిక్షణ నిర్వహిస్తామని, కేవలం రెండు నెలల నుండి ఆరు నెలల వరకు మాత్రమే శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని, పాఠశాల పూర్తయిన తర్వాత ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అందువల్ల ప్రతి విద్యార్థి ఏదో ఒక వృత్తి విద్యలో శిక్షణ పొందాలని కోరారు. విద్యార్థులు వారికి ఇష్టం ఉన్న కోర్సులను ఎంపిక చేసుకుని శిక్షణ పొందవచ్చని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సెట్విన్ ద్వారా నిర్వహించే కోర్సులు, క్యారియర్ గైడెన్స్ పై అవగాహన కల్పించారు. విద్యార్థులు జీవితంలో మంచి స్థానాన్ని పొందేందుకు పెద్ద లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్య సాధన కు కృషి చేయాలని, బాగా చదువుకోవాలని చెప్పారు. ఇటీవల కాలంలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, ఇటీవల దేశ మహిళా క్రికెట్ జట్టు వరల్డ్ కప్ సాధించడాన్ని ఆమె గుర్తు చేయడమే కాకుండా, నిఖత్ జరీనా లాగ విద్యార్థినిలు అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఏది సాధించాలన్న మానసికంగా దృఢంగా ఉండాల్సిన అవసరం ఉందని, చిన్నచిన్న వృత్తులు, ఉద్యోగం ద్వారానే భవిష్యత్తులో సమాజంలో ఉన్నత పదవులు, ఉన్నత స్థానాలు సాధించవచ్చు అని తెలిపారు. ఈ సంవత్సరం వార్షిక పరీక్షలలో మొదటి రెండు స్థానాలలో నిలిచే ఇంటర్మీడియట్ తొమ్మిది పది తరగతుల విద్యార్థులకు దేశంలో వారు కోరుకున్న చోటుకు విమాన ప్రయాణంతోపాటు రెండు రోజులు ఉచిత భోజనం వసతి సౌకర్యం కల్పిస్తామని అలాగే బాగా చదువు చెప్పిన టీచర్లకు కూడా ఈ సౌకర్యం కల్పిస్తామని అందువల్ల బాగా చదవాలని కలెక్టర్ కోరారు. ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి విజయేందర్ రెడ్డి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్, డీఈఓ బిక్షపతి, తదితరులు మాట్లాడారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రు నాయక్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, సెట్విన్ ప్రతినిధి రేణుక, ప్రిన్సిపల్ కుబ్రా, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955